సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 17 | సంచిక: 57

SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'ఎన్ని కరువులనైనా ఎదుర్కోగలగాలి దీని కోసం ఆర్థికంగా ఎదగాలి'



'ప్లే ఆఫ్స్'కు ఆర్‌సీబీ

ఐపీఎల్ టోర్నీలో చెన్నై సూపర్‌కింగ్స్‌పై 27 పరుగుల తేడాతో గెలిచి 'ప్లే ఆఫ్స్'కు అర్హత సాధించిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు.

- వివరాలు 14లో



బిభవ్ కుమార్ అరెస్ట్

ఆప్ ఎంపీ స్వాతి మలివాల్‌పై దాడి ఆరోపణలపై ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శిని పోలీసులు అరెస్ట్ చేశారు.

- వివరాలు 6లో

ఇంజనీరింగ్‌లో 74 శాతం | అగ్రి, ఫార్మాలో 89 శాతం

తెలంగాణ ఈఏపీ సెట్ ఫలితాలు విడుదల

- టాప్ టెన్ ర్యాంకులు సమానంగా పంచుకున్న తెలంగాణ, ఏపీ విద్యార్థులు
- రెండు విభాగాల్లో ఫస్ట్ ర్యాంకులు మాత్రం ఏపీకే
- గత రెండేళ్లతో పోలిస్తే తగ్గిన అర్హులు
- వారం రోజుల్లో కౌన్సెలింగ్ షెడ్యూల్

ఇంజనీరింగ్ టాపర్స్



జ్యోతిరాదిత్య మార్కులు-155 | గొల్ల లేఖ హర్ష 152 | రిషి శంకర్ శుక్లా 150 | భోగాలపల్లి సందేశ్ 149 | సాయి యశ్వంత్‌రెడ్డి 145

అగ్రి, ఫార్మా టాపర్స్



ఆలూరు ప్రణీత మార్కులు-146 | ఎస్. రాధాకృష్ణ 145.423 | గడ్డం శ్రీవర్షిణి 145.255 | ఎస్.సాకేత్ రాఘవ్ 145.101 | రేపల్లె సాయి వివేక్ 144.62

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీఎస్ఈఏపీ సెట్-2024) ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఇంజనీరింగ్ విభాగంలో 78.98 శాతం, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 89.66 శాతం అర్హత సాధించారు. ర్యాంకుల్లో రెండు తెలుగు రాష్ట్రాలూ పోటీ పడ్డాయి. రెండు విభాగాల్లోనూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు తొలి 10 ర్యాంకులు సమానంగా వచ్చాయి. ఇంజనీరింగ్ విభాగంలో ఏపీలోని శ్రీకాకుళం జిల్లా పాలకొండకు చెందిన సతివాడ జ్యోతిరాదిత్య, అగ్రి, ఫార్మసీ విభాగంలో ఏపీకే చెందిన అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన ఆలూరు ప్రణీత ఫస్ట్ ర్యాంకులు తెచ్చుకొని టాపర్లుగా నిలిచారు. ఈ మేరకు ఈఏపీ సెట్ ఫలితాలను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి, వైస్ చైర్మన్లు వెంకటరమణ, మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, జేఎన్‌టీయూహెచ్ వీసీ కట్టా నర్సింహారెడ్డి, సెట్ కన్వీనర్ డీన్‌కుమార్, కో-కన్వీనర్ విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

74.98 శాతానికి తగ్గిన అర్హులు

టీఎస్ఈఏపీ సెట్ ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు జరిగింది. ఇంజనీరింగ్ విభాగానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 2,54,750 మంది

మిగతా 5వ పేజీలో ▶

కేబినెట్ భేటీ వాయిదా

ఈసీ నుంచి అనుమతి రానందుకే..

- వివరాలు 12లో

కాళేశ్వరం బ్యారేజీలకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు!

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం!... ఎన్డీఎస్ఏ కమిటీ సూచించిన చర్యలన్నీ తీసుకోవాలి
- నిర్మాణ సంస్థలు ముందుకు రాకపోతే కఠిన చర్యలు
- అదే సమయంలో బ్యారేజీలకు తదుపరి పరీక్షలు జరపాలి
- వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్ ఇచ్చిన ఇంజనీర్లపై చర్యలు దిశగా అడుగులు



- వివరాలు 5లో

నేడు, రేపు తేలికపాటి వానలు

- రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఆది, సోమవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

- వివరాలు 16లో

యథేచ్ఛగా 'ప్రీలాంచ్' దందా!

- తక్కువ ధరకే ఫ్లాట్ల పేరిట కోట్లు వసూలు చేస్తున్న బిల్డర్లు
- ఏళ్ల తరబడి ఎదురుచూసినా పూర్తికాని నిర్మాణాలు
- రియల్టర్లు, కోర్టులు, పురపాలికల చుట్టూ బాధితుల ప్రదక్షిణలు
- 'రెరా' ఉన్నా ఫలితం సున్నా

- వివరాలు 3లో

అపార్ట్‌మెంట్ కట్టలేదు.. స్థలం అమ్మేశారు!

- కొంపల్లిలో భారతి లేక్‌వ్యూ అపార్ట్‌మెంట్ పేరుతో చీటింగ్
- రూ.60 కోట్లు వసూలు చేసి ఆపై రూ.100 కోట్ల భూమి ఇతరులకు విక్రయం.. ముగ్గురి అరెస్టు

- వివరాలు 3లో


- THE PRIDE OF TELANGANA -
ALPHORES
IIT | NEET | EAPCET
ACADEMY
SUCCESS CREATES CONFIDENCE & CONFIDENCE CREATES SATISFACTION
Dr.V. NARENDER REDDY
Chairman
MAKES THE FANTASTIC RESULTS WITH THE BEST RANKS IN TS EAPCET-24
114 RANK A & P V. HASINI
157 RANK A & P N. HEMANTH
166 RANK Engg. G. SRIHAAS
296 RANK Engg. K. SUPRIYA
472 RANK N. GYANADA
480 RANK D. POOJITHA
568 RANK V. SRIMUKHI
575 RANK M. VARSHITH
610 RANK G. SAI MANJUNATH REDDY
863 RANK P. JYOTHIRMAI REDDY
876 RANK R. SRI VENNELA
942 RANK K. TEJASWINI
943 RANK A. SHIVA VARUN
950 RANK CH. ANUHYA
986 RANK P. SRINATH
992 RANK MALIHA FATHIMA
1024 RANK CH. CHANDANA
1081 RANK Y. ANUSHRUTHA
1131 RANK G. SAHASTRA
1168 RANK M. SRIRAM
1230 RANK RAMSHAKOREEN
1243 RANK S. SATYA AMULYA
1257 RANK P. AKSHARA REDDY
1270 RANK K. SRINIDHI
1287 RANK A. ARCHANA
1410 RANK P. ISHA SHARVANI
1430 RANK K. MISRA
1452 RANK A. SRI VARDHINI
1494 RANK MARIYA SABA
1525 RANK V. VINEELA
1528 RANK G. VARSHITHA
1633 RANK T. NIKITHA
1764 RANK P. RAHUL
1768 RANK B. KRISHNA SREE
1785 RANK K. AKHIL SAI KRISHNA
1798 RANK P. AKSHITHA
1829 RANK NISA SARWATH
1838 RANK S. PRAGNA
1916 RANK SATHVIKA
1955 RANK ANURAGA
2036 RANK G. RATHAN RAO
2146 RANK CH. NIKHIL
2158 RANK SAHEERA
2169 RANK R. AKSHITHA SRI
2189 RANK AKHILA
2225 RANK M. PRAHARSH
2280 RANK SANATH SHIRUPA
2300 RANK B. ASHRITHA
2393 RANK G. PUNNAM CHANDRA
2443 RANK SPURTHI
2474 RANK A. NAYANA MYTHRI
2502 RANK B. AMITHA
2503 RANK SAI PRATHIGNA
2510 RANK HARI SUSHANTH
2569 RANK T. NIKHITHAA SREEYA
2667 RANK P. ANUDEESH
2673 RANK Y. SANJAY
2745 RANK M. SRIJA
2755 RANK M. AKSHITHA
SCHOLARSHIP TEST FOR LONG TERM IIT & NEET-2025 ON 1st JUNE, 2024 IN ALL OUR COLLEGE BRANCHES
2759 RANK V. HIMAJA
2822 RANK B. VARSHITH
2877 RANK G. SRIVIDYA
2964 RANK K. VISHAL REDDY
LONG TERM IIT & NEET CLASSES COMMENCE FROM 13th JUNE, 2024
& MANY MORE...
CONGRATULATIONS TO SUPERB RANKERS | THANKS TO PARENTS & TEAM ALPHORES
HYDERABAD: 9032666825 | KARIMNAGAR: 9133588857 | JAGTIAL: 9160207447 | HANAMKONDA: 9160427444 | MANCHERIAL: 9160264443 | NIRMAL: 9652444414
OUR NEW INITIATIVES
ARMOOR Jr. COLLEGE 9160463444
NIZAMABAD Jr. COLLEGES 9160191444
MANCHERIAL AC Jr. COLLEGE 91602 64443
NIRMAL Jr. COLLEGE PRIYADARSHINI NAGAR 9652444414
HANAMKONDA Jr. COLLEGE BHEEMARAM 91604 27444
WARANGAL IIT & NEET ACADEMY POCHAMMA MAIDAN 91604 26444
KARIMNAGAR ELITE: GIRLS CAMPUS @ SITARAMPUR EXCEL: BOYS CAMPUS @KOTHAPALLY 9246834448

క్లుప్తంగా...

ఇకపై టీజీ డిస్కంలు

సాక్షి, హైదరాబాద్: ఉత్తర/దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ఆంగ్లంలో తమ సంక్షిప్త నామాలను టీఎస్ఎస్పీడీసీఎల్/టీఎస్ఎస్పీడీసీఎల్ నుంచి టీజీఎస్పీడీసీఎల్/టీజీఎస్పీడీసీఎల్‌గా మార్చుకున్నాయి. ఈ మేరకు రెండు సంస్థల సీఎండీలు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆంగ్ల అక్షరాల్లో సంక్షిప్తంగా 'టీఎస్'గా పిలవాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా, టీజీగా మారుస్తూ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం తెలిసిందే.

వీసీలుగా బీసీలను నియమించండి: జాజుల



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భర్తీ చేయనున్న యూనివర్సిటీ ఉప కులపతి పోస్టుల్లో బీసీలకు ప్రాధాన్యమివ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సీఎంకు లేఖ రాశారు. రాష్ట్రంలోని ప్రధాన యూనివర్సిటీల్లో ఈ నెలాఖరుకు ఖాళీ అవుతున్న ఉప కులపతి పోస్టుల్లో కనీసం ఐదింటిని బీసీలకు కేటాయించాలని, నియామకాల్లో సామాజిక న్యాయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉప కులపతుల పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా సెర్చ్ కమిటీ బీసీ పేర్లు సూచించనప్పటికీ అర్హతలున్న వారిని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

పెన్షనర్లకు నగదు రహిత వైద్యం అందించాలి

సాక్షి, హైదరాబాద్: పింఛనుదారులకు నగదు రహిత వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని పెన్షనర్ల జేఏసీ కోరింది. ఈ మేరకు శనివారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను పెన్షనర్ల జేఏసీ చైర్మన్ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సుభాకర్‌రావు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఉద్యోగులు, పెన్షనర్ల హెల్త్‌కేర్ ట్రస్టును పటిష్టం చేయాలని, పొరుగు రాష్ట్రాలు తీసుకున్న చర్యలు మన రాష్ట్రంలోనూ తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

వేతన సవరణలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలి

- పీఆర్సీ కమిటీకి సహకార గెజిటెడ్ అధికారుల వినతి



సాక్షి, హైదరాబాద్: వేతన సవరణలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాల్సిన అవసరముందని తెలంగాణ సహకార శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అన్నమనేని జగన్మోహన్‌రావు, రావిరాల శ్రీనివాసమూర్తి పీఆర్సీ కమిటీని కోరారు. తెలంగాణ సహకార శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధుల బృందం శనివారం పీఆర్సీ కమిటీ చైర్మన్ ఎన్.శివశంకర్‌ను కలిసింది. ఈ సందర్భంగా ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించిన ప్రతిపాదనల సూచనలను లిఖిత పూర్వకంగా సమర్పించింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు జగన్మోహన్‌రావు మాట్లాడుతూ సహకార శాఖలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ మొదలు అడిషనల్ రిజిస్ట్రార్ వరకు ఉన్న అన్ని కేడర్‌లలో అధికారులు, ఉద్యోగులంతా రైతాంగంతో సమన్వయమై పనిచేస్తున్నారని తెలిపారు. రుణాల పంపిణీ, ఎరువుల పంపిణీ కార్యక్రమాలతో పాటు క్వాసీ జుడీషియల్ అధికారాలుంటాయని వివరించారు. గతంలో వేతన సవరణలో సహకార ఉద్యోగులకు అన్యాయం జరిగిందని, ఈ దఫా అలా జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పీఆర్సీ కమిటీని కోరారు.

జూన్ 15న సెక్రటేరియట్ ముట్టడి: బీసీ జనసభ

సాక్షి, హైదరాబాద్: స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించకుండా ఎన్నికలు నిర్వహిస్తే జూన్ 15న సెక్రటేరియట్ ముట్టడిస్తామని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ హెచ్చరించారు. పలు ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులతో కలసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే కులగణన పూర్తి చేసి బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి మాట మార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జూన్‌లో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తామంటూ చెప్పడం వెనుక రాజకీయంగా బీసీలను అణిచివేసే కుట్ర దాగి ఉంద న్నారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీసీలు పోటీ చేయడానికి అవకాశం ఇవ్వని ఆధిపత్య కుల పార్టీలు స్థానిక సంస్థల్లోనూ బీసీల ప్రాతినిధ్యాన్ని అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కులగణన చేపట్టి, బీసీ రిజర్వేషన్లు పెంచి అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలని రాజారాం డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్‌తో ఈనెల 22న జిల్లా కేంద్రాల్లో నిరసనలు, సదస్సుల నిర్వహణ, 25న తహసీల్దార్లు, ఆర్డీఓలు, కలెక్టర్లకు విజ్ఞాపనలు, జూన్ 6న ఛలో ఇందిరాపార్క్ పేరిట బీసీల మహా ధర్నా చేస్తామని వెల్లడించారు.

యథేచ్ఛగా 'ప్రీలాంచ్' దందా!

తాజాగా కొంపల్లిలో చేతులెత్తేసిన ఓ సంస్థ

- తక్కువ ధరకే ఫ్లాట్ల పేరిట కోట్లు వసూలు చేస్తున్న బిల్డర్లు
- ఆకర్షణీయమైన హామీలతో కొనుగోలుదారులకు ఎర
- ఏళ్ల తరబడి ఎదురుచూసినా పూర్తికాని నిర్మాణాలు
- రియల్టర్లు, కోర్టులు, పురపాలక సంఘాల చుట్టూ బాధితుల ప్రదక్షిణలు
- 'రెరా' ఉన్నా ఫలితం సున్నా.. ప్రభుత్వమే న్యాయం చేయాలంటూ వినతులు



సాక్షి, హైదరాబాద్: సామాన్యుల సొంతింటి ఆశలను కొందరు బిల్డర్లు అడియాసలు చేస్తున్నారు. ప్రీ లాంచ్ దందా నిర్వహిస్తూ, ఆకర్షణీయమైన హామీలు ఎరవేస్తూ కోట్లు కొట్టేస్తున్నారు. కొనుగోలుదారులను నట్టేట ముంచేస్తున్నారు. ఇలాంటి అవకతవకలకు పాల్పడిన సాహితీ, భువనతేజ, ఓబిలీ హౌసింగ్ వంటి సంస్థల యజమానులను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అయినా ఈ తరహా మోసాలకు అడ్డుకట్ట పడడం లేదు. హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో తక్కువ ధరకు భూములు కొనుగోలు చేసి, కొనుగోలుదారుల సొమ్ముతోనే అపార్ట్‌మెంట్ల నిర్మాణం పూర్తి చేసేలా ఎత్తుగడలు వేస్తూ చివరికు బిచాణా ఎత్తేస్తున్నారు. తాజాగా కొంపల్లిలో భారతి లేక్‌వ్యూ పేరిట అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి ప్రీలాంచ్ ఆఫర్ పెట్టి రూ.60 కోట్లు వసూలు చేసిన ముగ్గురు రియల్టర్లను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వరకు వెళ్లడంతో ఈ ఘటన వెలుగులోకి రాగా, ప్రీలాంచ్ ఆఫర్ల వలలో చిక్కుకుని అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్ల కోసం ఎదురుచూస్తున్న కొనుగోలుదారులు హైదరాబాద్‌లో కోకొల్లలుగా ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఈ తరహా రియల్టర్ల విషయంలో ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడంతో ఈ దందా ఇష్టారాజ్యంగా సాగుతోంది. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, ఇతర పట్టణాభివృద్ధి సంస్థల అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ తమకేం సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. రియల్ వెంచర్ల విషయంలో తగిన చర్యలు చేపట్టాల్సిన రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) సైతం చేష్టలుడిగి చూస్తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

తక్కువ ధరకే చదరపు అడుగు పేరిట..

హైదరాబాద్ శివార్లలోని ఔటర్ రింగ్ రోడ్డు అవతల కూడా భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మరోవైపు గృహ నిర్మాణ వ్యయాలు కూడా బాగా పెరిగాయి. ఈ పరిస్థితుల్లో చాలామందికి సొంతంగా 100 లేదా 200 గజాల స్థలం కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకునే పరిస్థితి లేదు. దీంతో సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడుతున్న ఉద్యోగులు, ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి హైదరాబాద్‌కు వలస వస్తున్న వారు అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్ల కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు. అయితే కోకాపేట, గచ్చిబౌలి, మియాపూర్, పటాన్‌చెరు తదితర డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో బడా సంస్థలు నిర్మించే బహుళ అంతస్తుల భవనాలు, అపార్ట్‌మెంట్లలో చదరపు అడుగు విస్తీర్ణం ధర రూ.6 వేల నుంచి రూ.10 వేల వరకు ఉంది. ఈ పరిస్థితుల్లో రియల్టర్లు, భూదందాలు చేసేవాళ్లు కరీంనగర్, వరంగల్, విజయవాడ, మెదక్ హైవేల వైపు దృష్టి సారించి నాలుగైదేళ్ల క్రితమే ఈ ప్రీలాంచ్ దందాకు తెరతీశారు. అంటే ప్రజల ఆశనే పెట్టుబడిగా పెట్టి ఫ్లాట్లు నిర్మించి ఇవ్వడం అన్నమాట. అపార్ట్‌మెంటులో ఫ్లాట్ చదరపు అడుగు ధర రూ.3వేల నుంచి రూ.5వేల లోపు నిర్ణయించి, నిర్మాణానికి ముందే చెల్లించే పక్షంలో ఇలా తక్కువ ధరకు ఇస్తామని చెబుతూ లక్షల్లో వసూలు చేస్తున్నారు. ఈ తరహా వెంచర్లు హైదరాబాద్ పరిసరాల్లో వందలాదిగా ఉన్నట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల నిర్మాణాలు పూర్తవుతున్నప్పటికీ మోసపోయిన వాళ్లే అధికంగా ఉంటుండటం గమనార్హం. డబ్బులు చెల్లించినప్పటికీ సరైన సమయంలో ఫ్లాట్లు నిర్మించి ఇవ్వకపోవడంతో బిల్డర్ల చుట్టూ కోర్టులు, పురపాలక సంస్థలు, 'రెరా' కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోంది.

నోటీసులకే పరిమితమవుతున్న 'రెరా'

రియల్ ఎస్టేట్ రంగంలో మోసాలకు అడ్డుకట్ట వేయడం, వినియోగదారుడి ప్రయోజనాలను పరిరక్షించడం కోసం కేంద్ర ప్రభుత్వం 2017లో 'రెరా'ను అమల్లోకి తెచ్చింది. అయితే ఇది ఏడాది క్రితం వరకు నామ మాత్రంగానే ఉండిపోయింది. పదవీ విరమణ చేసిన ఐఏఎస్ అధికారి సత్యనారాయణ గత సంవత్సరం జూన్‌లో 'రెరా' చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న తరువాత కొంత కార్యాచరణ మొదలైందని చెప్పవచ్చు. రెరా రిజిస్ట్రేషన్ లేకుండా 8 ఫ్లాట్లకు మించిన అపార్ట్‌మెంట్ల నిర్మాణం జరిపినా, ప్రకటనలు విడుదల చేసినా చర్యలు ఉంటాయని ప్రకటించి, తదనుగుణంగా నోటీసులు జారీ చేస్తున్నారు. జరిమానాలు విధిస్తున్నారు. అయితే ప్రీలాంచ్ ఆఫర్ల విషయంలో 'రెరా'కు సైతం పూర్తిస్థాయి అధికారాలు లేకపోవడంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టలేకపోతోంది. ప్రీలాంచ్ ఆఫర్ల గురించి ఎవరైనా ఫిర్యాదు చేసినా, ప్రకటనలు విడుదల చేసినా నోటీసులు జారీ చేసి, చర్యలకు స్థానిక పురపాలక, పంచాయతీ సంస్థలకు రిఫర్ చేయడం మినహా ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. ఈ కారణంగానే ప్రీలాంచ్ మోసాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయని, ముఖ్యమంత్రి స్థాయిలో ఈ ప్రీలాంచ్ దందాల విషయంలో స్పష్టమైన వైఖరి తీసుకోవాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. బాధితులు కూడా ప్రభుత్వం వీటిపై సరైన చర్యలు తీసుకుని తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు.

అపార్ట్‌మెంట్ కట్టలేదు.. స్థలం అమ్మేశారు!

- కొంపల్లిలో భారతి లేక్‌వ్యూ అపార్ట్‌మెంట్ పేరుతో చీటింగ్
- రూ.60 కోట్లు వసూలు చేసిన సంస్థ యజమానులు
- ఆపై రూ.100 కోట్ల విలువైన భూమి ఇతరులకు విక్రయం
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు
- భారతి బిల్డర్స్‌కు చెందిన ముగ్గురి అరెస్టు

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్‌లో మరో ప్రీ లాంచ్ దందా వెలుగులోకి వచ్చింది. కొంపల్లిలో భారీ అపార్ట్‌మెంట్ ప్రాజెక్టును నిర్మిస్తున్నామని ప్రచారం చేసి, కస్టమర్ల నుంచి పెద్ద మొత్తంలో డిపాజిట్లు సేకరించి చేతులెత్తేసిన భారతి బిల్డర్స్‌కు చెందిన ముగ్గురు యజమానులను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యూ) పోలీసులు అరెస్టు చేసి, కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. వివరాలను డీసీపీ కె.ప్రసాద్ వెల్లడించారు. నగరానికి చెందిన దూపాటి నాగరాజు, మల్పూరి శివరామకృష్ణలు 2021 లో మాదాపూర్‌లో భారతి బిల్డర్స్ పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించారు. ఈ క్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కొంపల్లిలో 6.23 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. భారతి లేక్‌వ్యూ పేరుతో అపార్ట్‌మెంట్లను నిర్మిస్తామని ప్రకటించారు. కస్టమర్లను ఆకర్షించేందుకు ప్రీ లాంచ్ ఆఫర్‌కు తెరలేపారు. చదరపు అడుగు రూ.3,200కే విక్రయిస్తున్నామని ప్రచారం చేశారు. ఈ మేరకు కొంపల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రత్యేకంగా సమావేశాలు సైతం నిర్వహించారు.

రూ.60 కోట్లు వసూలు..: తమ ప్రణాళికను అమలు చేసేందుకు తొడ్డాకుల నర్సింహారావు అలియాస్ పొన్నారిని కంపెనీ సీఈఓగా నియమించారు. భారీ కమీషన్ ఇస్తామని ఆశ చూపించారు. ఈ నేపథ్యంలో దాదాపు 350 మంది కస్టమర్ల నుంచి రూ.60 కోట్లు వసూలు చేశారు. కానీ నిర్మాణాన్ని ప్రారంభించలేదు. మరోవైపు రూ.100 కోట్ల విలువైన 6.23 ఎకరాల స్థలాన్ని సంస్థ యజమానులు రెట్టింపు ధరకు ఇతర వ్యక్తులకు విక్రయించేశారు. అటు అపార్ట్‌మెంట్ నిర్మాణం ప్రారంభం కాక, వాటా స్థలమైనా దక్కే అవకాశం లేక కస్టమర్లు రోడ్డున పడ్డారు. బాధితుల్లో ఒకరైన బీవీఎస్ ప్రసాద్ సైబరాబాద్ ఈఓడబ్ల్యూ ఠాణాలో ఫిర్యాదు చేశారు. తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్–1999 కింద కేసు నమోదు చేసిన పోలీసులు ముగ్గురు నిందితులు నాగరాజు, శివరామకృష్ణ, నర్సింహారావులను అరెస్టు చేశారు.

కేయూ వీసీపై విజిలెన్స్ విచారణ

- ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ వీసీ ఆచార్య తాటికొండ రమేశ్‌పై విచారణకు ప్రభుత్వం శనివారం ఆదేశాలు జారీ చేసింది. వీసీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన విషయం విదితమే. వీసీ వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటున్నారని కేయూ అసోసియేషన్ ఆఫ్ టీచర్స్(అకుట్) బాధ్యులు ఈ ఏడాది జనవరి 14, 24 తేదీల్లో సీఎం రేవంత్‌రెడ్డికి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ విజిలెన్స్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. టర్మినేట్ అయిన పలువురు ఫ్యాకల్టీలను చట్టవిరుద్ధంగా కొనసాగిస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు చేస్తున్నారని, అక్రమ పద్ధతుల్లో అకడ మిక్ నియామకాలు చేపట్టారని, తప్పుడు ప్రాజెక్టులకు కూడా అనుమతులు ఇచ్చారనే ఆరోపణలపై విచారణ చేపట్టి తదుపరి చర్యలకు నివేదిక సమర్పించాలని ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఆదేశించారు. ఈ సందర్భంగా 'అకుట్'జనరల్ సెక్రటరీ మామిడాల ఇస్తారి మాట్లాడుతూ గత మూడేళ్లలో వీసీ రమేశ్.. అనేక అక్రమాలకు పాల్పడ్డారని, ఈ విషయమై అనేకమార్లు పాలక మండలికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అన్నారు. చివరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. యూజీసీ నిబంధనలను తుంగలో తొక్కి అక్రమంగా ఫ్యాకల్టీ నియామకాలు చేపట్టారని అన్నారు. వీసీ రమేశ్, అప్పటి రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావులు సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందటం నిబంధనలకు విరుద్ధమని ఆరోపించారు. ఇదిలా ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం తనపై ఏర్పాటు చేసిన విజిలెన్స్ విచారణను స్వాగతిస్తున్నానని వీసీ తాటికొండ రమేశ్ శనివారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.

కల్యాణలక్ష్మికి రూ.725 కోట్లు

సాక్షి, హైదరాబాద్: కల్యాణలక్ష్మి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.725 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శనివారం పరిపాలన అనుమతులు జారీ చేశారు. నెలవారీ పరిమితులకు లోబడి ఈ నిధులను విడుదల చేస్తున్నట్లు ఆయన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈమేరకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్‌ను ఆయన ఆదేశించారు. న్యాయవాదుల రాయితీ పథకానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షలు విడుదల చేసింది. ఈమేరకు బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మరో ఉత్తర్వు జారీ చేశారు.

నకిలీ పల్మోసిల్ ఇంజెక్షన్ల విక్రయం

అప్రమత్తంగా ఉండాలని డీసీఏ హెచ్చరిక

సాక్షి, హైదరాబాద్: నకిలీ మందుల విక్ర యంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ హెచ్చరించింది. నకిలీ పల్మోసిల్ ఇంజెక్షన్ల (సిల్డెనఫిల్ ఇంజెక్షన్)ను మార్కెట్‌లో విక్రయిస్తున్నట్టు డీసీఏ డీజీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఈ నకిలీ ఇంజెక్షన్ సీసాల్లో ఫంగస్ సైతం ఉన్న ట్టు డీసీఏ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వైద్యులు, హెల్త్‌కేర్ నిపుణులు ఈ ఇంజెక్షన్‌ను వాడకాన్ని నిలిపివేయాలని, హోల్ సేల్, రిటైలర్లు సైతం విక్రయించవద్దని సూచించారు. ప్రజలు సైతం ఈ నకిలీ ఇంజెక్షన్ విక్రయాలు గుర్తిస్తే డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులకు 1800-599- 6969 టోల్ ఫ్రీ నంబర్‌లో సమాచారం ఇవ్వాలని కమలాసన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు.

ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



హరితిలక్ సింగ్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య

కాచిగూడ (హైదరాబాద్): అధిక ఫీజులు, డొనేషన్లతో ప్రజలను పీల్చుకుతింటున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలను కట్టడి చేయడానికి వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘంలో చేరి సేవలందిస్తున్న పలువురికి నియామకపు పత్రాలను అందజేశారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, రాజస్తాన్, గుజరాత్, ఢిల్లీ వంటి రాష్ట్రాలు ఫీజుల నియంత్రణపై పటిష్టమైన విధానాలను అనుసరిస్తున్నాయని తెలిపారు. ఇదిలా ఉండగా బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడిగా హరితిలక్ సింగ్‌ను నియమిస్తూ కృష్ణయ్య నియామకపు పత్రాన్ని అందజేశారు.

మాదిగ ప్రొఫెసర్లను వీసీలుగా నియమించాలి

- కొమ్ము శేఖర్ మాదిగ



ఉస్మానియా విశ్వవిద్యాలయం: తెలంగాణలోని పది విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్స్‌లర్లను నియమించేందుకు ప్రభుత్వం సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేసిన నేపథ్యంలో... కనీసం రెండు యూనివర్సిటీలకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్లను వీసీలుగా నియమించాలని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ విజ్ఞప్తి చేశారు. ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు మంద రాజు అధ్యక్షతన శనివారం ఓయూ ఆర్ట్స్ కాలేజీలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి కొమ్ము శేఖర్ మాదిగ హాజరై మాట్లాడారు. వందేళ్లకుపైగా చరిత్ర కలిగిన ఓయూకు, 51 ఏళ్ల చరిత్ర కలిగిన జేఎన్‌టీయూకు ఇప్పటి వరకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారెవరినీ వీసీగా నియమించలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమావేశంలో గుండాల రవితేజ మాదిగ, బొల్లికొండ వేణు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదంలో మాజీ మంత్రి మల్లారెడ్డిపై కేసు



పోలీసులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి మల్లారెడ్డి



తాత్కాలిక ప్రహరీని తొలగించిన మల్లారెడ్డి అనుచరులు

సుభాష్‌నగర్/ సాక్షి, హైదరాబాద్: ఓ భూ వివాదంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఆయన అల్లుడు.. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలపై శనివారం పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. జీడిమెట్ల డివిజన్ సుచిత్ర ప్రాంతంలో సర్వే నంబర్ 82, 83లో తనతో పాటు 8 మందికి ప్లాట్లు ఉన్నాయంటూ కరీంనగర్‌కు చెందిన శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి తన అనుచరులతో కలిసి తాత్కాలికంగా ప్రహరీని ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి.. అనుచరులతో అక్కడికి చేరుకుని ప్రహరీని కూల్చివేశారు. ఆ భూమి తమదని, అక్కడ ప్రహరీ ఎలా ఏర్పాటు చేస్తారని శ్రీనివాస్‌రెడ్డి తదితరులతో వాగ్వాదానికి దిగారు. ఈ నేపథ్యంలో అక్కడికి చేరుకున్న పేట్‌బషీరాబాద్ ఏసీపీ రాములు.. విచారణ అయ్యేంత వరకు ఎలాంటి నిర్మాణాలు, కూల్చివేతలు చేపట్టవద్దని సూచించడంతో ఎమ్మెల్యేలు పోలీసులతో కూడా వాగ్వాదానికి దిగారు. మరోవైపు శ్రీనివాస్‌రెడ్డి అనుచరులు మల్లారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఇరువర్గాలను పోలీసులు చెదరగొట్టారు. మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలను అదుపులోకి తీసుకుని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశారు.

మా భూమిని ఆక్రమించారు..

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆరోపించారు. తమ అధీనంలో ఉన్న భూమిలోకి శుక్రవారం రాత్రి 300 మంది అక్రమంగా చొరపడి హద్దులను చెరిపి, ఆక్రమణకు పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ మరో బిహార్‌గా మారబోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డుకోవాల్సిన పోలీసులు అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని విమర్శించారు.



కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవము గలవాడు. కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచి యుండును.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, వైశాఖ మాసం,
తిథి: శు.ఏకాదశి ప.1.11 వరకు, తదుపరి ద్వాదశి,
నక్షత్రం: హస్త రా.2.54 వరకు, తదుపరి చిత్త,
వర్జ్యం: ఉ.9.38 నుండి 11.22 వరకు
దుర్ముహూర్తం: సా.4.42 నుండి 5.30 వరకు,
అమృతఘడియలు: రా.8.09 నుండి 10.01 వరకు.

సూర్యోదయం : 5.31
సూర్యాస్తమయం : 6.21
రాహుకాలం : సా.4.30 నుండి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుండి 1.30 వరకు

నవీన్ పట్నాయక్ (ఒడిశా సీఎం) రాయని డైరీ

మాధవ్ శింగరాజు


"జూన్ 9న ప్రమాణ స్వీకారం పెట్టుకుందాం నవీన్ జీ! ఫిక్స్ చేసేశాను" అన్నారు పాండియన్!

నవ్వాన్నేను.

ఇద్దరం ఎప్పటిలా మొక్కలకు నీళ్లు పెడుతూ, ఒడిశా ప్రజల ఆశలను నెరవేర్చే ఆలోచనలకు పాదులు తీసుకుంటూ గార్డెన్‌లో మెల్లగా నడుస్తూ ఉన్నాం.

అతిశయోక్తిగా ఉండొచ్చు కానీ, అక్కడున్న మొక్కలు నాకెప్పుడూ మొక్కల్లా అనిపించవు! అర్జీలను పట్టుకుని నేరుగా తమ ముఖ్యమంత్రి ఇంటికే వచ్చేసి, ఇక్కడి గార్డెన్‌లో నీడ పట్టున వేచి ఉన్న నిరుపేదల విన్నపాలకు ప్రతిరూపాల్లా ఉంటాయి అవి.

"జూన్ 9న ప్రమాణ స్వీకారం పెట్టుకుందాం నవీన్ జీ! ఫిక్స్ చేసేశాను" అని పాండియన్ అన్నప్పుడు నేను నవ్వడానికి కారణం. పాండియన్ ఆ మాటను నాతో అనడానికి ముందే ప్రతిపక్షాలకు ప్రకటించేశారు. అదీ తొలివిడత పోలింగ్ మొదలు కావటానికి వారం ముందే!



ఒకే విడతలో ముగిసిపోయే ఒడిశాలోని మొత్తం 147 అసెంబ్లీ సీట్లకు, 21 లోక్ సభ సీట్లకు నాలుగు విడతల పోలింగ్‌ని నిర్ణయించేసింది ఎలక్షన్ కమిషన్! మే 13న తొలివిడత అయింది. రేపు మే 20న రెండో విడత పోలింగ్. మే 25, జూన్ 1 మూడు, నాలుగు విడతలు. జూన్ 4న ఫలితాలు.

"ఒడిశా ప్రజల ఆశీస్సులతో మా నాయకుడు నవీన్ పట్నాయక్ ముఖ్యమంత్రిగా వరుసగా ఆరోసారి జూన్ 9న మధ్యాహ్నం 11.30–1.30 మధ్య ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఉచిత విద్యుత్ ఫైల్ మీద మొదటి సంతకం చేస్తారు" అని పాండియన్ చెయ్యెత్తి జై కొట్టినట్లుగా ప్రకటించడానికి కారణం అసలు మోదీజీనే.

"ఒడిశాలో బీజేడీ ప్రభుత్వానికి జూన్ 4 ఎక్స్‌పైరీ డేట్" అని మోదీజీ అనకుండా ఉండి ఉంటే పాండియన్ జూన్ 9న ప్రమాణ స్వీకారం అనే మాట అనివుండే వారే కాదు. పాండియన్ నా ఆప్తుడు. నన్నెరిగిన వాడు. నా రెండో నేను!

ఎన్నికల ప్రచారంలో ఇలాంటి పోటాపోటీ పైచేయి మాటలు ఒడిశాకు అలవాటు లేదు. మోదీజీ వచ్చాకే మొదలయ్యాయి. ఎన్నికల ముందు వరకు స్నేహితుల్లా ఉండి, ఎన్నికల నోటిఫికేషన్ రాగానే ఎందుకు ఒకరికొకరం శత్రువులం అయిపోవాలి? గెలుపు కోసమే అయితే ఆ సంగతి ప్రజలు కదా చూసుకుంటారు!

మోదీజీ ఢిల్లీ నుంచి వచ్చి, "నవీన్ పట్నాయక్ దేశంలోనే పాపులర్ సీఎం అని ; వికసిత్ భారత్‌కి, ఆత్మనిర్భర్ భారత్‌కి శక్తినిచ్చే రాష్ట్రం ఒడిశా" అని ప్రశంసించారని బీజేడీకి ఓటు వేసి, "నవీన్ ప్రభుత్వానికి జూన్ 4 ఎక్స్‌పైరీ డేట్ అని ; ఒడిశాలో బీజేపీ రాబోతున్నదనీ, బీజేడీ పోబోతున్నదనీ..." మోదీజీ జోస్యం చెప్పారని బీజేడీకి ఓటు వేయకుండా ఉంటారా ఒడిశా ప్రజలు?!

"ఒడిశా నవీన్ పట్నాయక్‌కి గుడ్ బై చెప్పబోతోంది" అని అమిత్ షా, "ఒడిశా ప్రజలు నవీన్ పట్నాయక్‌కి రెస్ట్ ఇవ్వబోతున్నారు" అని నడ్డా, "ఒడిశాలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రాబోతోంది" అని రాజ్‌నాథ్ సింగ్ ప్రచారం చేస్తున్నారు!

మేము వారిని ఒక్క మాటా అనటం లేదు. పాండియన్ అనిన ఆ ఒక్క మాటా వారు అనిపించుకున్నదే!

"గాలికి ఎగిరొచ్చి పాదుల్లో పడి ఎరువుగా మారే పండుటాకులు, ఎండు పుల్లల లాంటివి వారి మాటలు పాండియన్! అవి మనకే మేలు చేస్తాయి" అన్నాను గార్డెన్‌లో మరోవైపునకు నడుస్తూ!

అవును కదా అన్నట్లు పాండియన్ నవ్వారు.

గెలుపోటములన్నవి నాయకులు ఒకర్నొకరు అనుకునే మాటల్ని బట్టి మారిపోవు. 'నాయకుడు' అని తాము అనుకున్న వ్యక్తినే ప్రజలు గెలిపిస్తారు. ఎన్నేళ్ల వరకైనా గెలిపిస్తూనే ఉంటారు.

మహిళా చైతన్యంపై మారీచ మేఘం!





జనతంత్రం

వర్ధెల్లి మురళి

ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఇప్పుడు పురుషుల కంటే మహిళలే ఎక్కువగా చైతన్యం కనబరుస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో ఈ ధోరణి కనిపిస్తున్నది. సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో కూడా మొత్తం పోలైన ఓట్లలో పురుషుల కంటే ఒకటిన్నర శాతం మహిళల ఓట్లే ఎక్కువ. చైతన్యవంతమైన నాగరిక సమాజానికి ఉండవలసిన ముఖ్యమైన లక్షణాల్లో మహిళా సాధికారత ప్రధానమైనది. అందుకు మార్గం అన్ని రంగాల్లో స్త్రీ, పురుష సమానత్వాన్ని సాధించడమేనన్న సంగతిని విజ్ఞులందరూ అంగీకరిస్తారు.

ఈ సమానత్వం అనే అంశంపై ఐక్యరాజ్య సమితి గత సంవత్సరం విడుదల చేసిన నివేదికలో మన దేశం అట్టడుగు పొరల్లోనే కనిపించింది. 146 దేశాలతో పొందుపరిచిన స్త్రీ – పురుష సమానత్వ జాబితాలో మన దేశానికి 127వ స్థానం దక్కింది. సమానత్వపు సాధనలో మనం సాధించవలసిన లక్ష్యం ఇంకెంతో దూరం ఉన్నదని ఈ నివేదిక గుర్తు చేసింది. అమ్మవారిని ఆదిశక్తిగా ఆరాధించే దేశంలో ఈ దుర్గతి సంప్రాప్తమవడం ఒక విషాదం. ఇటువంటి పరిస్థితుల్లో భారతీయ మహిళ వేసే ప్రతి ముందడుగును ఈ దేశంలోని ప్రజాస్వామ్య ప్రియులందరూ స్వాగతిస్తారు. ఓటు హక్కు వినియోగంపై ఇప్పుడొస్తున్న వార్తలు కూడా అటువంటి ముందడుగులే.

కేవలం ఓటుహక్కు వినియోగించుకోవడం వరకే ఈ ముందడుగు పరిమితం కాలేదు. ఓటు వేసే విషయంలో స్వతంత్ర నిర్ణయం తీసుకునే మహిళల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతున్నది. ప్రతిష్ఠాత్మక సంస్థగా పేరున్న సీఎస్‌డీఎస్ వారు గత సాధారణ ఎన్నికల తర్వాత చేసిన పోస్ట్ పోల్ విశ్లేషణలో ఈ సంగతి వెల్లడైంది. స్త్రీ సమానత్వానికి సామాజిక–సాంస్కృతిక ప్రతిబంధకాలు బలంగా ఉన్న హిందూ మనుధర్మ సమాజంలో ఈమాత్రం పురోగతిని కూడా విప్లవాత్మకమైనదిగానే పరిగణించాలి. 55 నుంచి 60 శాతం మంది మహిళలు తమ సొంత అభిప్రాయాల మేరకే ఓటేస్తున్నారని ఈ అధ్యయనంలో వెల్లడైంది.

భారతీయ మహిళల్లో క్రమంగా పెరుగుతున్న ఆర్థిక స్వావలంబన కూడా ఈ పరిణామానికి దారి తీసి ఉండవచ్చు. భద్రత, పిల్లల భవిష్యత్తు, ఉన్నంతలో గుట్టుగా బతకడం వంటి అంశాలకు మహిళలు ప్రాధాన్యమిస్తున్నారు. ఇందుకు దోహదపడే రాజకీయ పక్షాలను ఎన్నుకోవడంలో వారు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. అంతకుముందుతో పోలిస్తే గత ఎన్నికల్లో (2019) బీజేపీకి మహిళల మద్దతు పెరిగిందని సీఎస్‌డీఎస్ తెలిపింది. ఉజ్వల్ యోజన, స్వచ్ఛ భారత్ అభియాన్, జన్‌ధన్ యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, బేటీ బచావో – బేటీ పఢావో వంటి పథకాల ఫలితంగా మహిళా ఓటర్ల మద్దతు బీజేపీకి పెరిగిందట! ఈ పథకాలను వినియోగించుకోని మహిళలతో పోలిస్తే లబ్ధిదారులైన మహిళల్లో 8 శాతం ఎక్కువమంది బీజేపీకి ఓటు వేసినట్టు సీఎస్‌డీఎస్ అంచనా వేసింది.

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మహిళలు పెద్ద ఎత్తున బీజేపీకి ఓట్లు వేశారు. యోగీబాబా హయాంలో మెరుగైన శాంతిభద్రతల పరిస్థితే అందుకు కారణం. అంతే తప్ప యోగీజీ కాషాయ సిద్ధాంతం ఎంతమాత్రమూ కాదు. మహిళలు కోరుకుంటున్న భద్రత, పిల్లల భవిష్యత్తు, బతుకు భరోసా వంటి అంశాల్లో ఐదేళ్ల వైఎస్ జగన్ పరిపాలన మోదీ, యోగీల పాలన కంటే ఎన్నోరెట్లు ప్రభావవంతమైనది. అమ్మ ఒడి, 31 లక్షల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు, చేయూత, ఆసరా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం వగైరా పథకాలు మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన అతిపెద్ద గేమ్ ఛేంజర్స్.

మహిళల భద్రత కోసం ప్రవేశపెట్టిన 'దిశ' యాప్‌ను సుమారు కోటిన్నర మంది మహిళలు డౌన్‌లోడ్ చేసుకున్నారు. దాదాపు 32 వేల సందర్భాల్లో 'దిశ' యాప్ ద్వారా మహిళలు పోలీసు రక్షణ పొందగలిగారు. 'దిశ' యాప్ అమల్లోకి వచ్చిన తర్వాత మహిళలపై నేరాలు 27 శాతం తగ్గాయి. అన్నిటినీ మించి విద్యారంగ సంస్కరణలు మహిళలను అపరిమితంగా ప్రభావితం చేసినట్టు కనిపిస్తున్నది. బిడ్డలకు అంతర్జాతీయ స్థాయి ఇంగ్లిషు మీడియం చదువులు అందుబాటులోకి రావడం వారిలో సంతోషాన్ని నింపింది. అలాగే నాణ్యమైన ఆరోగ్య సేవలు. ఈ ఐదేళ్ల కాలంలో సుమారు 55 లక్షలమంది సిబ్బందిని ఆరోగ్య సేవల కోసం నియమించిన సంగతి తెలిసిందే. వైద్యశాఖలో ఇంత పెద్దఎత్తున నియామకాలు జరిపిన రాష్ట్రం

> ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మహిళలు పెద్ద ఎత్తున బీజేపీకి ఓట్లు వేశారు. యోగీబాబా హయాంలో మెరుగైన శాంతిభద్రతల పరిస్థితే అందుకు కారణం. అంతే తప్ప యోగీజీ కాషాయ సిద్ధాంతం ఎంత మాత్రమూ కాదు. మహిళలు కోరుకుంటున్న భద్రత, పిల్లల భవిష్యత్తు, బతుకు భరోసా వంటి అంశాల్లో ఐదేళ్ల వైఎస్ జగన్ పరిపాలన మోదీ, యోగీల పాలన కంటే ఎన్నోరెట్లు ప్రభావవంతమైనది. అమ్మ ఒడి, 31 లక్షల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు, చేయూత, ఆసరా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం వగైరా పథకాలు మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన అతిపెద్ద గేమ్ ఛేంజర్స్.
>
> మహిళల భద్రత కోసం ప్రవేశపెట్టిన 'దిశ' యాప్‌ను సుమారు కోటిన్నర మంది మహిళలు డౌన్‌లోడ్ చేసుకున్నారు. దాదాపు 32 వేల సందర్భాల్లో 'దిశ' యాప్ ద్వారా మహిళలు పోలీసు రక్షణ పొందగలిగారు. 'దిశ' యాప్ అమల్లోకి వచ్చిన తర్వాత మహిళలపై నేరాలు 27 శాతం తగ్గాయి. అన్నిటినీ మించి విద్యారంగ సంస్కరణలు మహిళలను అపరిమితంగా ప్రభావితం చేసినట్టు కనిపిస్తున్నది. బిడ్డలకు అంతర్జాతీయస్థాయి ఇంగ్లిషు మీడియం చదువులు అందుబాటులోకి రావడం వారిలో సంతోషాన్ని నింపింది.

మరొకటి లేదు. 'నాడు–నేడు' పథకం కింద వేల కోట్లు వెచ్చించి ప్రభుత్వాసుపత్రులను ఆధునీకరించారు. ఈ కార్యక్రమాలు కచ్చితంగా మహిళల ఆలోచనల్ని ప్రభావితం చేసేవే!

వ్యవసాయ ప్రధాన రాష్ట్రమైన ఏపీలో 36 శాతం భూకమతాలకు మహిళలే సేద్య సారథ్యం వహిస్తున్నారు. కాలుష్య రహితమూ, పర్యావరణ హితమైన ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతులను అనుసరించడంలో ఏపీ దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నది. ఏపీలో ఈ సాగు చేసే రైతుల్లో 80 శాతం మంది మహిళలే కావడం గమనార్హం. సుస్థిర అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో పురుషుల కంటే మహిళల్లోనే చైతన్యం ఎక్కువనేందుకు ఇదొక ఉదాహరణ. వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న మహిళలందరికీ ఆర్బీకే సెంటర్ల సేవలపై సదభిప్రాయం ఉన్నది.

ఈ పరిణామాలన్నీ మహిళల రాజకీయ అభిప్రాయాలను కూడా ప్రభావితం చేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రజల ఓటింగ్ బిహేవియర్‌పై అధ్యయనం చేస్తున్న సంస్థల అంచనా ప్రకారం ఈ రాష్ట్రంలో 70 శాతానికి పైగా మహిళలు వారి సొంత అభిప్రాయాల మేరకే ఓట్లు వేశారు. వీరి ఓటింగ్ ఛాయిస్‌పై భర్తల లేదా కుటుంబ సభ్యుల ప్రభావం లేదు. అంటే దాని అర్థం కుటుంబ సభ్యుల అభిప్రాయాలకు భిన్నంగా 70 శాతం మంది ఓటు వేశారని కాదు. ఇందులో దాదాపు 50 శాతం మంది కుటుంబ సభ్యులకు మహిళల అభిప్రాయాలతో ఏకీభావం ఉండవచ్చు. సుమారు 20 శాతం మంది మహిళలు వారి భర్తలు లేదా కుటుంబ సభ్యుల అభిప్రాయాలకు భిన్నంగా, తమకు మేలు చేస్తారని భావించే పార్టీకి ఓటు వేసి ఉంటారని అంచనా.

ఎన్నికలకు ముందు ప్రజాభిప్రాయం సేకరించిన ఒపీనియన్ పోల్స్ ఒక విషయాన్ని స్పష్టం చేశాయి. వాటి సగటును తీసుకుంటే 48 నుంచి 50 శాతం మంది పురుషులూ, 54 నుంచి 56 శాతం మంది మహిళలూ ఈ ఎన్నికల్లో వైసీపీకి ఓట్లేస్తారని ఆ సర్వేలు పేర్కొన్నాయి. పోలింగ్ సరళిని పరిశీలించిన అనంతరం ఈ అభిప్రాయాలను కొంతమంది పరిశీలకులు మార్చుకున్నారు. 50 శాతానికి పైగా పురుషులు, 60 శాతానికి పైగా మహిళలు వైసీపీకి ఓట్లు వేసి ఉంటారని అంచనాలు వెలువడుతున్నాయి. అంటే పోలైన ఓట్లలో 55 నుంచి 56 శాతం. ఈ అంచనాలే నిజమైతే వచ్చే ఫలితాన్ని సునామీగానే పరిగణించవలసి ఉంటుంది.

జగన్ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల కారణంగా పేద వర్గాల్లోని మహిళల్లో, కష్టజీవుల్లో సింహభాగం ఓట్లు వైసీపీకే పడతాయనే అంచనా ఎన్నికలకు ముందే ఉన్నది. బీజేపీ, జనసేనలను కలుపుకొని కూటమిని ఏర్పాటు చేసుకున్న చంద్రబాబు గెలుపుపై భరోసా కోసం కొంతకాలంగా వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిశోర్‌ను సంప్రదిస్తున్నారట! అప్పటికే బాబు కోసం పనిచేస్తున్న రాబిన్‌శర్మతో కలిసి పీకే అందజేసిన తుది నివేదికలో పై అంశం కూడా ప్రస్తావనకొచ్చింది.

బలహీనవర్గాలు, ముఖ్యంగా మహిళలు, వృద్ధుల ఓట్లను గణనీయమైన సంఖ్యలో పోలవకుండా చూస్తే తప్ప గెలుపు సాధ్యంకాదని ఈ వ్యూహకర్తలు కుండబద్దలు కొట్టారని సమాచారం. ఈ కార్యక్రమానికే వాళ్లు 'ఎలక్షనీరింగ్' అనే ముద్దుపేరు పెట్టుకున్నారు. ఎలక్షనీరింగ్ చేయడానికి ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేయగలగాలి. అందుకోసం బీజేపీతో పొత్తు కావాలి. ఎన్నో అవమానాలు భరించి, అడిగినన్ని సీట్లిచ్చి, అందుకోసమే బీజేపీతో పొత్తు పెట్టుకున్నారు. షెడ్యూల్ విడుదలైన దగ్గర్నుంచీ మొదలుపెట్టిన ఎలక్షనీరింగ్ నోటిఫికేషన్ విడుదలైన తర్వాత నుంచి ఉధృతమైంది. బాబు బంధువైన పురందేశ్వరి రాష్ట్ర బీజేపీకి అధ్యక్షురాలవడంతో ఆరెంజ్ బీజేపీపై యెల్లో బీజేపీదే పైచేయిగా మారింది.

బడుగు బలహీనవర్గాల ప్రజలు ఎక్కువగా ఉండే అనేక ప్రాంతాల్లో పలువురు పోలీసు అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల సంఘానికి పురందేశ్వరి అర్జీలు పెట్టేవారు. అంతటితో ఆగకుండా ఆ స్థానాల్లో ఎవరిని నియమించాలో సూచిస్తూ పేర్లను కూడా అందజేశారు. నియమించవలసిన అధికారుల పేర్లను ఒక పార్టీ అధ్యక్షురాలు సూచించడం న భూతో న భవిష్యతి! ఎన్నికల సంఘం కూడా ఆ అర్జీలను సవినయంగా స్వీకరించి శిరసావహించింది. పురందేశ్వరికి ఆ రికమండేషన్లు కరకట్ట ప్యాలెస్ నుంచే అందాయని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

ఇక ఎలక్షనీరింగ్ ప్రారంభమైంది. పోలింగ్ రోజున ఎంపిక చేసుకున్న ఏరియాల్లోకి తాము కోరుకునే అధికారులు వచ్చారు. వ్యూహకర్తల సూచన మేరకు తెలుగుదేశం అభిమానుల ఓట్లన్నీ తొలి మూడు గంటల్లోనే పోల్ చేసుకోవాలి. ఆ తర్వాత హింసాకాండను మొదలుపెట్టి బడుగు వర్గాల మహిళలు, వృద్ధుల ఓట్లు పోలవకుండా చూడాలి. వారి ఖర్మకాలి పొద్దున ఆరు గంటలకే బలహీనవర్గాల ప్రజలు, వృద్ధులు క్యూలైన్లలో నిలబడటం మొదలుపెట్టారు. దీంతో విచక్షణ కోల్పోయిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పోలింగ్ ప్రారంభమైన కొద్ది గంటల్లోనే దాడుల కార్యక్రమాన్ని ప్రారంభించారు.

> జగన్ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల కారణంగా పేద వర్గాల్లోని మహిళల్లో, కష్టజీవుల్లో సింహభాగం ఓట్లు వైసీపీకే పడతాయనే అంచనా ఎన్నికలకు ముందే ఉన్నది. బీజేపీ, జనసేనలను కలుపుకొని కూటమిని ఏర్పాటు చేసుకున్న చంద్రబాబు గెలుపుపై భరోసా కోసం కొంతకాలంగా వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిశోర్‌ను సంప్రదిస్తున్నారట! అప్పటికే బాబు కోసం పనిచేస్తున్న రాబిన్‌శర్మతో కలిసి పీకే అందజేసిన తుది నివేదికలో పై అంశం కూడా ప్రస్తావనకొచ్చింది.
>
> బలహీనవర్గాలు, ముఖ్యంగా మహిళలు, వృద్ధుల ఓట్లను గణనీయమైన సంఖ్యలో పోలవకుండా చూస్తే తప్ప గెలుపు సాధ్యంకాదని ఈ వ్యూహకర్తలు కుండబద్దలు కొట్టారని సమాచారం. ఈ కార్యక్రమానికే వాళ్లు 'ఎలక్షనీరింగ్' అనే ముద్దుపేరు పెట్టుకున్నారు. ఎలక్షనీరింగ్ చేయడానికి ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేయగలగాలి. అందుకోసం బీజేపీతో పొత్తు కావాలి. ఎన్నో అవమానాలు భరించి, అడిగినన్ని సీట్లిచ్చి, అందుకోసమే బీజేపీతో పొత్తు పెట్టుకున్నారు. షెడ్యూల్ విడుదలైన దగ్గర్నుంచీ మొదలుపెట్టిన ఎలక్షనీరింగ్ నోటిఫికేషన్ విడుదలైన తర్వాత నుంచి ఉధృతమైంది. బాబు బంధువైన పురందేశ్వరి రాష్ట్ర బీజేపీకి అధ్యక్షురాలవడంతో ఆరెంజ్ బీజేపీపై యెల్లో బీజేపీదే పైచేయిగా మారింది. బడుగు బలహీనవర్గాల ప్రజలు ఎక్కువగా ఉండే అనేక ప్రాంతాల్లో పలువురు పోలీసు అధికారులను, బదిలీ చేయాలని ఎన్నికల సంఘానికి పురందేశ్వరి అర్జీలు పెట్టేవారు. అంతటితో ఆగకుండా ఆ స్థానాల్లో ఎవరిని నియమించాలో సూచిస్తూ పేర్లను కూడా అందజేశారు. నియమించవలసిన అధికారుల పేర్లను ఒక పార్టీ అధ్యక్షురాలు సూచించడం నభూతో నభవిష్యతి! ఎన్నికల సంఘం కూడా ఆ అర్జీలను సవినయంగా స్వీకరించి శిరసా వహించింది.

పల్నాడు జిల్లాలోని గణేశునిపాడు గ్రామంలో బీసీలను, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను పోలింగ్‌లో పాల్గొనవద్దని ముందు రోజే బెదిరించారు. వాళ్లు బెదిరింపులను ఖాతరు చేయకుండా పొద్దున్నే వచ్చి ఓట్లు వేసి వెళ్లారు. దాంతో రెచ్చిపోయిన మూకలు గ్రామంపై దండెత్తి దాడులకు తెగబడ్డారు. అనంతపురం జిల్లాలో, చిత్తూరు జిల్లాలో ఇలా వీలైన ప్రతిచోట బలహీన వర్గాల ప్రజలను, మైనారిటీలను, ముఖ్యంగా మహిళలను ఓటింగ్‌లో పాల్గొనకుండా చూసేందుకు దాడులకు తెగబడ్డారు. ఉదయంపూటే పోలింగ్ కేంద్రాలకు రాలేకపోయిన మహిళలు సాయంత్రానికల్లా జట్లు జట్లుగా వచ్చి పోలింగ్ కేంద్రం క్యూలైన్లలో రాత్రి పొద్దుపోయే దాకా నిలబడి మరీ ఓట్లు వేశారు. ప్రజాస్వామ్య పతాకాన్ని సమున్నతంగా ఎగరేశారు.

పెరుగుతున్న మహిళా చైతన్యంపై ఒక రాజకీయ పార్టీ కక్షకట్టడం, వారిని ఓట్లు వేయకుండా చూసేందుకు దాడులకు పూనుకోవడం క్షమించరాని నేరం. ఆడపిల్లలకు ఆస్తిహక్కును కల్పించి, వారి ఉన్నతికి అండగా నిలబడిన ఎన్టీఆర్ సిద్ధాంతాలను చంద్రబాబు సమాధి చేశారు. ఆ పార్టీకి పురుషాధిపత్య స్వభావాన్ని నూరిపోశారు. ఆయనే స్వయంగా పురుషాహంకార పూరితమైన వ్యాఖ్యానాలను పబ్లిగ్గానే చేసేవారు. 'కోడలు మగపిల్లాడిని కంటే అత్త వద్దంటుందా' అంటూ మాట్లాడిన తీరును తెలుగు సమాజం ఎలా మరిచిపోగలుగుతుంది? బహిరంగ వేదికల మీద బాబు బావమరిది బాలకృష్ణ మహిళలను కించపరిచిన వైనాన్ని ఎలా క్షమించగలదు? ఐదేళ్ల తర్వాత జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు మూడో వంతు సీట్లు రిజర్వు కానున్నాయి. అందుకోసం మహిళా నేతలను ఇప్పటి నుంచే సమాయత్తం చేయవలసిన అవసరం ఉన్నది. వారిలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించవలసిన అవసరం సమాజంపై ఉన్నది. ఇటువంటి కీలక దశలో పురుషాహంకార రాజకీయ పార్టీలు మనుగడ సాగించడం దేశానికి శ్రేయస్కరం కాదు.

vardhelli1959@gmail.com

విద్వేష రాజకీయాలను తిప్పికొట్టడమే నివాళి!


సందర్భం



జాలకంటి రంగారెడ్డి

భౌతికంగా మన మధ్యలేకపోయినా చరిత్ర పుటల్లో సజీవంగా నిలిచిపోయే వ్యక్తులు కొందరే ఉంటారు. అలాంటి అరుదైన వ్యక్తులలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య (పీఎస్) ఒకరు. నెల్లూరు జిల్లా అలగానిపాడు గ్రామంలో 1913 మే 1వ తేదీన భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. తొలినాళ్లలో ఆయన మీద గాంధీజీ ప్రభావం ఉండేది. 1930లో మాలపల్రు గ్రామంలో కాంగ్రెస్ సత్యాగ్రహ కార్యక్రమంలో ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. అయితే క్రమంగా ఆయనలో కాంగ్రెస్‌పై నమ్మకం సన్నగిల్లింది. మద్రాసు లయోలా కాలేజీలో చదువుతున్నప్పుడు కంభంపాటి సత్యనారాయణ, వీకే నరసింహన్, హెచ్‌డీ రాజాలతో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో సోషలిస్ట్ సాహిత్యాన్నీ, కమ్యూనిస్ట్ మేనిఫెస్టోనూ అధ్యయనం చేశారు. అపుడే, కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు అమీర్ హైదర్ ఖాన్ కమ్యూనిస్ట్ పార్టీలో పని చేయాలని ఆహ్వానించారు. దీంతో డిగ్రీ అయిపోయిన తర్వాత పీఎస్ ఫుల్‌టైమర్‌గా పార్టీలో చేరారు. 1934లో అమీర్ హైదర్ ఖాన్ అరెస్ట్ కాగా ఆయన బొంబాయి వెళ్లారు. అక్కడే సోషలిస్ట్ భావాలుగల వ్యక్తుల వివరాలు సేకరించి కమ్యూనిస్ట్ పార్టీ నిర్మాణానికీ, విస్తరణకూ కృషి చేశారు. ఆ క్రమంలో 1938–1939లో ఇఎంఎస్ నంబూద్రిపాద్ కమ్యూనిస్ట్ పార్టీలో చేరారు. అలాగే తమిళనాడులో ఎంఆర్ వెంకట్రామన్, రామమూర్తి, తెలుగునాట మోటూరు హనుమంతరావు, లావు బాలగంగాధరరావు, తరిమెల నాగిరెడ్డి, ఈశ్వరరెడ్డి పార్టీలోకి వచ్చారు. 1940 ఆంధ్ర మహాసభ నుండి రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, చిర్రావూరి లక్ష్మీ నర్సయ్య, దేవులపల్లి వేంకటేశ్వరరావు, భీమిరెడ్డి నరసింహారెడ్డి, ధర్మబిక్షం, కృష్ణమూర్తి, ఆరుట్ల రామచంద్రారెడ్డి ఇంకా మరెందరో నిజాం స్టేట్‌లో కమ్యూనిస్ట్ పార్టీ లోకి వచ్చారు. అంతకు ముందే కవి మగ్దూమ్ మొహియుద్దీన్ కమ్యూనిస్ట్ పార్టీ వైపు వున్నారు.

1946–1951 మధ్య జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వేలాది మంది కమ్యూనిస్ట్ యోధులు ప్రాణాలు కోల్పోయారు. 1947 ఆగస్టు 15న దేశం స్వాతంత్ర్యం పొందినప్పటికీ తన సంస్థానం ప్రత్యేక రాజ్యంగా కొనసాగాలని నిజాం రాజు పట్టుపట్టాడు. ఈ స్థితిలో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం నిజాం సంస్థానాన్ని విలీనం చేసుకోవడానికి యాక్షన్ ప్రారంభించింది. తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగా అప్పటికి ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌లో కొంత భాగం; నల్లగొండ జిల్లాలో మూడు వేల గ్రామాలు నిజాం, దొరల పాలన నుండి విముక్తి పొందాయి. పది లక్షల ఎకరాల భూమిని దేశ్‌ముఖ్‌లు, భూస్వాముల నుండి స్వాధీనం చేసుకొని దున్నేవారికి పంచారు. ఆ యా గ్రామాలలో కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వాన గ్రామ రాజ్యాల ఏర్పాటుతో నిజాం పాలన బలహీనపడింది, మరోవైపు భారతసైన్యం ప్రవేశించడంతో నిజాం రాజు విలీనానికి అంగీకరించాడు. విలీనం తర్వాత భారత సైన్యం కమ్యూనిస్ట్ దళాలతో తలపడి చాలామందిని చంపింది. కమ్యూనిస్ట్ నాయకులు, దళ సభ్యులు అజ్ఞాతంలోకి వెళ్లారు. అత్యంత శిక్షణ పొందిన భారత సైన్యంతో సాధారణ ఆయుధాలతో పోరాడలేని పరిస్థితి వచ్చింది. ఈ స్థితిలో పోరాట విరమణకు సంబంధించి దళాలతో చర్చించి నిర్ణయం తీసుకోవడానికి సుందరయ్య మారుపేరుతో రహస్యంగా పోరాట ప్రాంతాలలో పర్యటించారు. పలు మార్లు దళ సభ్యులూ, పార్టీ నాయకులతో మాట్లాడిన తర్వాత సాయుధ పోరు విరమించేందుకు నిర్ణయం తీసుకున్నారు.



నేడు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

1955 నుంచి 1957 వరకు మొదటి రెండేండ్లు ఆంధ్ర శాసన సభలో, ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సభ్యుడిగా, ఇంతకు ముందు రాజ్యసభ సభ్యుడిగా సుందరయ్య పనిచేశారు. ఆయన సునిశిత పరిశీలన, అధ్యయనాలకు 'సాయుధ తెలంగాణ పోరాటం– గుణ పాఠాలు', 'ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర నీటి పథకం' రచనలు అద్దం పడతాయి.

1934లో ఉమ్మడి పార్టీలో కేంద్ర కమిటీ సభ్యుడిగా ఆ తర్వాత 1964లో పార్టీ చీలిక తర్వాత ఏర్పడిన సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా పీఎస్ బాధ్యతలు నిర్వర్తించారు. తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కూడా పని చేశారు. జీవితాంతం కమ్యూనిస్ట్ ఉద్యమ విస్తృతికి అవిశ్రాంతంగా పని చేసిన ఆయన 1985 మే 19న భౌతికంగా అస్తమించారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న విద్వేష రాజకీయాలను తిప్పికొడుతూ సామరస్య జీవనాన్ని కాపాడుకోవడమే సుందరయ్యకు మన మిచ్చే నిజమైన నివాళి అవుతుంది.

వ్యాసకర్త సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు । 9490098349

గెరిల్లా యోధుడు

పెద్దన్నగా ప్రపంచంపై పెత్తనం చేసే అమెరికాకు గర్వభంగం చేసిన దేశం వియత్నాం. తమకు ఎదురే లేదనుకున్న అమెరికా సైనికులు ప్రాణభయంతో వెనక్కి పరుగులు తీసేలా చేసింది వియత్నాం. చరిత్రలో మొట్టమొదటిసారిగా అమెరికాను ఓడించిన వియత్నాంకు ఆ జవసత్వాలు సమకూర్చిన వాడు గెరిల్లా యోధుడు హోచిమిన్. దాదాపు ఐదు దశాబ్దాల క్రితంనాటి వియత్నాం విజయాలను ఇప్పటికీ ప్రపంచ ఉద్యమకారులు కథలు కథలుగా చెప్పుకొని స్ఫూర్తిపొందుతున్నారు.



హోచిమిన్

1890 మే 19న జన్మించిన హోచిమిన్ వ్యక్తిగత జీవితం కంటే విప్లవ జీవితాన్నే కోరుకున్న యోధుడు. లెనిన్ భావజాలం అందిపుచ్చుకున్న హోచిమిన్ తన సొంత దేశంలో ఇంతలో రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ ఓడిపోవడంతో ఆ దేశం అజమాయిషీలో ఉన్న ఉత్తర వియత్నాంను తన గెరిల్లా సైన్యంతో హస్తగతం చేసుకుని 'డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ వియత్నాం'గా ప్రకటించాడు. సుమారు 8 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి ఉత్తర ప్రాంతం మీద మాత్రమే పూర్తి పట్టు సాధించగలిగాడు. అదే సమయంలో దక్షిణ వియత్నాంలో అమెరికా సహకారంతో నడుస్తున్న ప్రభుత్వంపై ఆ ప్రాంత ప్రజలు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. దానికి హోచిమిన్ సహాయ సహకారాలు అందించాడు. ఆయన స్ఫూర్తితో పనిచేసిన నేతలు అమెరికా సామ్రాజ్యవాదాన్ని కూకటివేళ్లతో పెకలించి 'ఐక్య వియత్నాం'ను 1975లో ప్రకటించారు.

చదువుకునే కాలం నుంచి మార్క్సిస్ట్ భావాలను మస్తిష్కంలో ముద్రించుకున్న హోచిమిన్ తన జీవితాంతం ఆ ఆశయ సాధనకై పరితపించాడు. 'ఏజెంట్ ఆరెంజ్' విషప్రయోగం చేస్తూ వియత్నాం పోరాట యోధులను ఏరిపారేద్దాం అనుకున్న అమెరికా సామ్రాజ్యవాద విస్తరణను సమర్థంగా నిలువరించాడు. చివరికి అమెరికా పౌరులే తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించి వియత్నాంపై యుద్ధాన్ని ఆపమని ఒత్తిడి తెచ్చారంటే వియత్నామీల పోరాట పటిమను అర్థం చేసుకోవచ్చు. హోచిమిన్ జీవితం తరతరాలకూ స్ఫూర్తిగా నిలుస్తోంది.

– ఐ.ప్రసాదరావు, కాకినాడ
(నేడు హోచిమిన్ జయంతి)

క్లుప్తంగా...

టీఎస్ ఈఏపీసెట్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

సాక్షి, హైదరాబాద్: టీఎస్ ఈఏపీసెట్-2024 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు ఇంజనీరింగ్, మెడికల్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి ప్రభంజనం సృష్టించారు. ఇంజనీరింగ్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సతివాడ జ్యోతిరాదిత్య, 2వ ర్యాంక్ గొల్ల లేఖ హర్షా, 6వ ర్యాంక్ పుట్టి కుషాల్ కుమార్ సాధించినట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ ఒక ప్రకటనలో తెలిపారు. అగ్రి, ఫార్మాలో ఆలూర్ ప్రణీత ఫస్ట్ ర్యాంక్, గడ్డం శ్రీవర్షిణి 3వ ర్యాంక్, మహమ్మద్ అజాన్‌సాద్ 6వ ర్యాంక్ సాధించినట్లు వెల్లడించారు. ఇంజనీరింగ్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తో పాటు 10 లోపు 4 ర్యాంకులు, 100 లోపు 51 ర్యాంకులు.. అగ్రి, ఫార్మాలో స్టేట్ ఫస్ట్ ర్యాంకుతో పాటు టాప్ 10 లోపు 8 ర్యాంకులు, 100 లోపు 59 ర్యాంకులు సాధించి తమ విద్యార్థులు రికార్డు నెలకొల్పారని పేర్కొన్నారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను సుష్మ అభినందించారు.

నారాయణ జయభేరి

సాక్షి, హైదరాబాద్: టీఎస్ ఈఏపీసెట్-2024 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు విజయఢంకా మోగించారు. ఇంజనీరింగ్ విభాగంలో స్టేజ్ 4, 7, 8, 12, 19, 20, 22 వంటి ర్యాంకులు.. అగ్రి, ఫార్మసీ విభాగంలో 5, 18, 19, 23, 28 వంటి ర్యాంకులు తమ విద్యార్థులు కైవసం చేసుకున్నారని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ మీడియా సమావేశంలో తెలిపారు. ఇంజనీరింగ్ అండ్ అగ్రి, ఫార్మసీ విభాగాల్లో 100 లోపు 50 ర్యాంకులు కేవలం నారాయణ విద్యాప్రణాళిక ద్వారానే సాధించినట్లు వెల్లడించారు. ఎంసెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్, మెడికల్ విభాగాల్లో టాప్ ర్యాంకులు సాధిస్తూ తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పునీత్ అభినందనలు తెలిపారు.

ఈఏపీ సెట్ ఫలితాల్లో ఎస్ఆర్ విజయకేతనం

విద్యారణ్యపురి: టీఎస్ ఈఏపీసెట్ ఫలితాల్లో ఎస్ఆర్ విద్యార్థులు విజయకేతనం ఎగరవేసినట్లు ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి తెలిపారు. ఫలితాల్లో కొంతం మణితేజ ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంకు సాధించారని వెల్లడించారు. దొంతుల మనీశ్ ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో 24వ ర్యాంకు, టి.తేజస్వి ఎంపీసీ విభాగంలో 161వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. అలాగే మునకాల గణేశ్ బైపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో 199వ ర్యాంకు, కె.శ్రీరామ్‌రెడ్డి ఎంపీసీ విభాగంలో 291వ ర్యాంకు సాధించి రాష్ట్రస్థాయిలో ఎస్ఆర్ విజయపతాకం ఎగరవేశారని పేర్కొన్నారు. చిల్ల హర్షిత 334వ ర్యాంకు, ఆర్.దీపాంశరెడ్డి 412వ ర్యాంకు, కె.వర్షిణి 494వ ర్యాంకు, ఎస్.రాహుల్ 546వ ర్యాంకు, జి.రాజీవ్ 552వ ర్యాంకు, అబుతాల్హా 554వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు.

ఈఏపీ సెట్‌లో సత్తాచాటిన భాష్యం

సాక్షి, హైదరాబాద్: ఈఏపీసెట్-2024 ఫలితాల్లో భాష్యం విద్యార్థులు సత్తాచాటారని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. ఎం.సాయియశ్వంత్‌రెడ్డి స్టేట్ 5వ ర్యాంకు, ఎం.జిష్ణుసాయి 11వ ర్యాంకు, కె.హర్షిత 13వ ర్యాంకు, కె.మనీశ్‌చౌదరి 28వ ర్యాంకు, కె.ప్రభాస్ 31వ ర్యాంకు, టి.మునికార్తీక్ 58వ ర్యాంకు, పి.శ్యామ్ 63వ ర్యాంకు, ఎం.సాయిజశ్వంత్‌రెడ్డి 65వ ర్యాంకు, ఎ.గణేశ్‌దత్తా 93వ ర్యాంకు, ఎం.శ్రీచరిత సాయి 94వ ర్యాంకు, డి.పూజ 97వ ర్యాంకు, కేఆర్ఎస్వీ సుమన్విత 100వ ర్యాంకు వంటి 100 లోపు 12 స్టేట్ ర్యాంకులతో భాష్యం ది బెస్ట్ అని నిరూపించారని రామకృష్ణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి ఈఏపీ సెట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు భాష్యం డైరెక్టర్ హనుమంతరావు, రామకృష్ణ అభినందనలు తెలిపారు.

సీసాల్లో పెట్రోల్ పోస్తే లైసెన్స్ రద్దు

ఏపీలోని పెట్రోల్ బంక్ నిర్వాహకులకు ఈసీ ఆదేశాలు



సాక్షి, అమరావతి: ఎన్నికల అనంతరం రాష్ట్రంలో చెలరేగిన హింసాత్మక ఘటనలను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సంఘం ముందస్తు కఠిన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పెట్రోల్, డీజిల్‌ను కంటైనర్లు, సీసాల్లో విక్రయించరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే డీలర్‌షిప్ లైసెన్స్ రద్దు చేస్తామంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అన్ని పెట్రో డీలర్లకు తాజాగా మార్గదర్శకాలను ఎన్నికల సంఘం జారీ చేసింది. పెట్రోల్ బంకులపై నిరంతరం ఫ్లైయింగ్ స్క్వాడ్ నిఘా ఉంటుందని స్పష్టం చేసింది. ఈ ఆదేశాల మేరకు ఏపీ పెట్రో డీలర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ రావి గోపాలకృష్ణ కౌంటింగ్ పూర్తయ్యే వరకు ఈ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని డీలర్లకు సూచించారు. బంకుల్లో ఎన్నికల సంఘం ఆదేశాలను ప్రదర్శించడమే కాకుండా గొడవలు చేసే వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఈసీ సూచించింది.

ఇంజనీరింగ్‌లో 74% అగ్రి, ఫార్మాలో 89%



ఫలితాలను విడుదల చేస్తున్న బుర్రా వెంకటేశం, లింబాద్రి తదితరులు

▶ మొదటి పేజీ తరువాయి

దరఖాస్తు చేశారు. వీరిలో 2,40,618 మంది సెట్‌కు హాజరయ్యారు. 1,80,424 మంది అర్హత సాధించారు. అగ్రి, ఫార్మా విభాగంలో రెండు రాష్ట్రాల నుంచి 1,00,432 మంది దరఖాస్తు చేస్తే 91,633 మంది పరీక్ష రాశారు. 82,163 మంది అర్హత సాధించారు. గత రెండేళ్ళతో పోలిస్తే సెట్ రాసిన వారి సంఖ్య పెరిగింది. కానీ అర్హత శాతం తగ్గింది. గత ఏడాది (2023) 3,01,789 మంది ఎంసెట్ పరీక్షకు హాజరయ్యారు. 2,48,814 (86.31%) మంది అర్హత సాధించారు. ఈ ఏడాది (2024) 3,32,251 మంది రాస్తే, ఇందులో 2,62,587 (74.98%) మంది అర్హత సాధించారు. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు కనీస అర్హత మార్కులు లేకపోవడంతో రాసిన అందరూ అర్హులయ్యారు.

ఆన్‌లైన్‌లో మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీ

రాష్ట్ర ఈఏపీ సెట్ ఫలితాలను వారం రోజుల్లో ప్రకటించడం అభినందనీయమని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం పేర్కొన్నారు. వారం రోజుల్లో కౌన్సెలింగ్ తేదీలను ప్రకటిస్తామని తెలిపారు. వీలైనంత త్వరగా కాలేజీల అనుబంధ గుర్తింపు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వ నోటిఫికేషన్ వెలువడకుండా యాజమాన్య కోటా సీట్లు భర్తీ చేసే కాలేజీలపై చర్య తీసుకుంటామన్నారు. ఈ ఏడాది ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ సీట్లను భర్తీ చేసే ఆలోచన చేస్తున్నామని, త్వరలోనే ముఖ్యమంత్రితో చర్చిస్తామని చెప్పారు. అనుమతి లేకుండా విద్యార్థులను చేర్చుకున్న గురునానక్, శ్రీనిధి ప్రైవేటు యూనివర్సిటీలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

ఇంజనీరింగ్ టాపర్స్


కుషాల్ కుమార్


హందేకర్ విదిత్


రోహన్ సాయి పబ్బ


కొంతం మణితేజ


ధనుకొండ శ్రీనిధి

అగ్రి, ఫార్మా టాపర్స్


మహ్మద్ అజాన్ సాద్


వల్లపూడి ముఖేష్ చౌదరి


జెన్ని భార్గవ్ సుమంత్


జయశెట్టి ఆదిత్య


పూల దివ్యతేజ

టాపర్స్ వీరే..		
ఇంజనీరింగ్ విభాగం		
పేరు	మార్కులు	ప్రాంతం
సతివాడ జ్యోతిరాదిత్య	155	పాలకొండ, శ్రీకాకుళం (ఏపీ)
గొల్ల లేఖ హర్ష	152	పంచలింగ, కర్నూలు (ఏపీ)
రిషి శంకర్ శుక్లా	150	తిరుమలగిరి, సికింద్రాబాద్
భోగాలపల్లి సందేశ్	149	మాదాపూర్, హైదరాబాద్
మురసాని సాయి యశ్వంత్ రెడ్డి	145	కర్నూలు (ఏపీ)
పుట్టి కుషాల్‌కుమార్	142.825	అనంతపురం (ఏపీ)
హందేకర్ విదిత్	142.577	రంగారెడ్డి
రోహన్ సాయి పబ్బ	141.827	హైదరాబాద్
కొంతం మణితేజ	141.455	వరంగల్
ధనుకొండ శ్రీనిధి	141.005	విజయనగరం (ఏపీ)
అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం		
ఆలూరు ప్రణీత	146	మదనపల్లి, అన్నమయ్య జిల్లా (ఏపీ)
నగుడసారి రాధాకృష్ణ	145.423	చిలకలపల్లి, పార్వతీపురం (ఏపీ)
గడ్డం శ్రీవర్షిణి	145.255	హనుమకొండ
సోంపల్లి సాకేత్ రాఘవ్	145.101	చిత్తూరు (ఏపీ)
రేపల్లె సాయి వివేక్	144.62	హైదరాబాద్
మహ్మద్ అజాన్ సాద్	144.61	నాచారం (హైదరాబాద్)
వల్లపూడి ముఖేష్ చౌదరి	143.519	తిరుపతి (ఏపీ)
జెన్ని భార్గవ్ సుమంత్	143.508	హైదరాబాద్
జయశెట్టి ఆదిత్య	142	హైదరాబాద్
పూల దివ్యతేజ	141	ఆంధ్రప్రదేశ్

సామాజిక వర్గం వారీగా ఈఏపీ సెట్ అర్హులు

కేటగిరీ	ఏపీ			తెలంగాణ			మొత్తం
	బాలురు	బాలికలు	మొత్తం	బాలురు	బాలికలు	మొత్తం	
అగ్రి, ఫార్మా విభాగం							
బీసీ-ఏ	358	782	1140	974	3335	4309	5449
బీసీ-బీ	280	861	1241	2367	7381	9748	10989
బీసీ-సీ	43	102	145	130	368	498	643
బీసీ-డీ	440	1164	1604	2686	7859	10545	12149
బీసీ-ఈ	213	345	558	2429	6192	8621	9179
ఓసీ	575	1489	2064	1968	6020	7988	10052
ఎస్సీ	740	1591	2331	4793	14803	19596	21927
ఎస్టీ	185	329	514	3487	7774	11261	11775
మొత్తం	2934	6663	9597	18834	53732	72566	82163
ఇంజనీరింగ్							
బీసీ-ఏ	5362	3989	9351	2066	1019	3085	12436
బీసీ-బీ	16428	12728	299146	2911	1658	4569	33715
బీసీ-సీ	411	287	698	104	72	176	874
బీసీ-డీ	14916	11408	26324	4266	2228	6494	32818
బీసీ-ఈ	4923	2141	7064	853	420	1273	8337
ఓసీ	21376	16056	37432	8785	6169	14954	52386
ఎస్సీ	12400	9952	22352	2189	1189	3378	25730
ఎస్టీ	8685	4751	13436	497	195	692	14128
మొత్తం	84491	61312	145803	21671	12950	34621	180424

మూడేళ్లుగా ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ సెట్‌లో అర్హత ఇలా...

సంవత్సరం	ఇంజనీరింగ్	ఉత్తీర్ణత శాతం	అగ్రి, ఫార్మా	ఉత్తీర్ణత శాతం
2022	126140	80.41	71180	88.340
2023	156897	80.337	91935	86.312
2024	180424	74.983	82164	89.665

తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే..

మాది ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం యరకరాయపురం. నాన్న మోహనరావు సాంఘిక సంక్షేమ శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా, తల్లి హైమావతి ఆర్టీసీలో పనిచేస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే తెలంగాణ ఈఏపీసెట్‌లో మొదటి ర్యాంకు సాధించగలిగా.

–సతివాడ జ్యోతిరాదిత్య, ఫస్ట్ ర్యాంకర్ (ఇంజనీరింగ్)

ఐఐటీ బాంబేలో చదవడమే లక్ష్యం..

మా స్వస్థలం ఏపీలోని కర్నూలు జిల్లా పంచలింగాల. నాన్న సూర్యకుమార్ యాదవ్ కమ్యూనికేషన్ విభాగంలో ఎస్పీగా పనిచేస్తున్నారు. నాకు జేఈఈ మెయిన్‌లో 311వ ర్యాంకు వచ్చింది. ప్రస్తుతం జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు సన్నద్ధమవుతున్నా. ఐఐటీ బాంబేలో ఇంజనీరింగ్ చేయడమే నా లక్ష్యం.

– గొల్లలేఖ హర్ష, సెకండ్ ర్యాంకర్ (ఇంజనీరింగ్)

బాంబే ఐఐటీలో సీఎస్ఈ లక్ష్యం

ప్రతిరోజు 10 గంటల పాటు చదివేవాడిని. తండ్రి బి.రామసుబ్బారెడ్డి, తల్లి వి.రాజేశ్వరి ఇద్దరు ప్రభుత్వ టీచర్లు. మాది ఏపీలోని కర్నూలు జిల్లా ఆదోని. ఇంజనీరింగ్‌లో 4వ ర్యాంకు వచ్చినందుకు సంతోషంగా ఉంది. ఐఐటీ బాంబేలో సీఎస్ఈ చేయడమే నా లక్ష్యం.

– సందేశ్, 4వ ర్యాంకు, ఇంజనీరింగ్, హైదరాబాద్

ఐఐటీ బాంబేలో సీఎస్ఈ చదువుతా

మాది ఏపీలోని కర్నూలు. నాన్న ఎం.రామేశ్వరరెడ్డి చిరు వ్యాపారి. అమ్మ గృహిణి. జేఈఈ మెయిన్‌లో 36వ ర్యాంకు, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 6వ ర్యాంకు వచ్చాయి. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మంచి ర్యాంకు తెచ్చుకుని ఐఐటీ బాంబేలో సీఎస్ఈ చదవాలనుకుంటున్నా.

– మురసాని సాయి యశ్వంత్‌రెడ్డి, ఐదో ర్యాంకర్ (ఇంజనీరింగ్)

నాన్నలాగే అవ్వాలని అనుకుంటున్నా..

రోజుకు 16 గంటలు చదువుతున్నా. రాబోయే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటి ఐఐటీ బాంబేలో సీటు సాధిస్తా. మంచి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను అవుతా. మెయిన్స్‌లో 5వ ర్యాంకు వచ్చింది. ఈఏపీ సెట్‌లో ర్యాంకు రావడంతో ఆనందంగా ఉంది. నా తండ్రి అనిల్‌కుమార్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. దీంతో నాన్నలాగే అవ్వాలని చిన్నప్పట్నుంచీ అనుకునేవాడిని. తల్లి మమత ఖాజాగూడ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు.

– విదిత్, 7వ ర్యాంక్, ఇంజనీరింగ్ (మణికొండ)

తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణం

తండ్రి రాజేశ్వరరావు పబ్బ, తల్లి లావణ్య పబ్బ, అక్క మానస పబ్బల సహకారం, ప్రోత్సాహంతో ఈ ర్యాంకు సాధించా. బాంబే ఐఐటీలో సీటు సాధించి గొప్ప ఇంజనీర్‌ను కావడమే నా లక్ష్యం.

– పబ్బ రోహన్ సాయి, 8వ ర్యాంకు, ఇంజనీరింగ్ (ఎల్లారెడ్డిగూడ)

అమ్మా నాన్నల ఆశలు నెరవేరుస్తా

మంచి కళాశాలలో బీటెక్, ఆ తర్వాత ఎంటెక్ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావడమే నా లక్ష్యం. ఇంటర్మీడియెట్‌లో అధ్యాపకుల బోధన, కోచింగ్‌తోనే ఉత్తమ ర్యాంకు సాధించా. ముఖ్యంగా మా చదువు కోసమే అమ్మా నాన్న ఊరు విడిచి హైదరాబాద్‌కు వచ్చారు. వారు పడుతున్న కష్టాలు రోజూ చూస్తున్నా. మంచి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయ్యి మా తల్లిదండ్రుల కష్టాలు తీరుస్తా. వారి ఆశలు నెరవేరుస్తా.

–కొంతం మణితేజ, 9వ ర్యాంకు, ఇంజనీరింగ్, వరంగల్

తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ర్యాంకులు

మాది ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం దళాయిపేట. అమ్మా నాన్న సుశీల, శ్రీనివాసరావు ఇద్దరూ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. నాకు జేఈఈ మెయిన్‌లో261వ ర్యాంకు, ఓబీసీ విభాగంలో 35వ ర్యాంకు వచ్చాయి. తల్లిదండ్రుల ప్రోత్సాహమే ర్యాంకులకు కారణం.

–ధనుకొండ శ్రీనిధి, పదో ర్యాంకర్ (ఇంజనీరింగ్ విభాగం)

గుండె వైద్య నిపుణురాలినవుతా..



మాది ఏపీలోని అన్నమయ్య జిల్లా మదనపల్లి. నాన్న శ్రీకర్ హోమియో మెడికల్ ప్రాక్టీషనర్‌గా, తల్లి కళ్యాణి ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్నారు. అక్క సంవిధ కాగ్నిజెంట్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఎయిమ్స్ న్యూఢిల్లీలో ఎంబీబీఎస్ చేసి వైద్యురాలిని కావడమే నా లక్ష్యం. కార్డియాక్ సర్జన్‌గా స్థిరపడాలన్నదే నా ఆకాంక్ష.

– ఆలూరు ప్రణీత, ఫస్ట్ ర్యాంకర్ (అగ్రికల్చర్–ఫార్మా)

నా కష్టం ఫలించింది..

మాది ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలం చిలకలపల్లి. అమ్మా నాన్న కృష్ణవేణి, నారాయణరావు వ్యవసాయం చేస్తున్నారు. మంచి ర్యాంకు సాధించాలనే పట్టుదలతో చదివా. నా కష్టం ఫలించింది.

– నగుడసారి రాధాకృష్ణ, సెకండ్ ర్యాంకర్ (అగ్రికల్చర్–ఫార్మా)

డాక్టర్ కావడమే లక్ష్యం

మధ్య తరగతి కుటుంబం అయినప్పటికీ మా అమ్మానాన్న నా చదువు కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. డాక్టర్ కావాలన్న నా ఆకాంక్షను గుర్తించి హైదరాబాద్‌లోని కాలేజీలో చేర్పించారు. ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా చదువుపైనే దృష్టి పెట్టా. నీట్ పరీక్ష బాగా రాశా.

– గడ్డం శ్రీవర్షిణి, 3వ ర్యాంకు, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ (హనుమకొండ)

వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తా

నా తల్లిదండ్రులు ఎండీ జమాలుద్దీన్, నుస్రత్ ఖాన్‌లు. వ్యవసాయ శాస్త్రవేత్తగా ఎదగడమే నా లక్ష్యం. ఆరుగాలం శ్రమించే అన్నదాతలకు అండగా ఉంటూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తా. కరోనా కష్ట కాలంలో అన్ని రంగాలూ కుదేలైనా వ్యవసాయ రంగమే మన దేశాన్ని ఆదుకుంది.

– అజాన్ సాద్, 6వ ర్యాంకు, అగ్రికల్చర్ ఫార్మసీ (నాచారం)

వైద్య వృత్తి అంటే ఇష్టం

నా తల్లిదండ్రులు జయశెట్టి సూర్యకాంత్, భాగ్యలక్ష్మి. నాకు వైద్య వృత్తిపై ఆసక్తి ఎక్కువ. సేవ చేయాలనే తపనతో నీట్ పరీక్ష రాశా. దాంతో పాటు ఈఏపీ సెట్ కూడా రాశా. ఈఏపీలో మంచి ర్యాంకు వచ్చింది. అదే విధంగా త్వరలో రానున్న నీట్ ఫలితాల్లో కూడా మంచి ర్యాంకు సాధిస్తానని ఆశిస్తున్నా.

– ఆదిత్య జయశెట్టి, 9వ ర్యాంకు, అగ్రి ఫార్మసీ (కూకట్‌పల్లి)

త్వరలో కాళేశ్వరం బ్యారేజీల పరిశీలన

మరమ్మతులపై కేబినెట్ భేటీలో చర్చించాలి • మంత్రులతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

సాక్షి, హైదరాబాద్: మరో నెల రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానుండగా, ఆలోగా కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు చేపట్టాల్సిన మరమ్మతులపై రాష్ట్రమంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. బ్యారేజీలకు మరమ్మతులు నిర్వహించాలా? ఇతర ప్రత్యామ్నాయాలు ఏమైనా ఉన్నాయా? బ్యారేజీలకు మరింత నష్టం జరగకుండా ఏమేం చర్యలు చేపట్టాలి? అనే అంశాలపై నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.



త్వరలో కాళేశ్వరం బ్యారేజీలు, వాటికి సంబంధించిన పంప్ హౌస్‌లను పరిశీలిస్తామని వెల్లడించారు. శనివారం సాయంత్రం సచివాలయంలో సీఎం, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమావేశమయ్యారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

నిపుణుల కమిటీ సిఫారసులు వివరించిన ఉత్తమ్

గతేడాది అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోగా, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు పలుమార్లు బుంగలు పడి నీళ్లు లీకైన విషయం తెలిసిందే. బ్యారేజీల్లోని లోపాలపై అధ్యయనం జరిపి వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలను సిఫారసు చేయడానికి కేంద్ర జల సంఘం మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో నిపుణుల కమిటీని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇటీవల మధ్యంతర నివేదిక సమర్పించింది. వర్షాకాలం ప్రారంభానికి ముందు బ్యారేజీలకు నిర్వహించాల్సిన అత్యవసర మరమ్మతులను, తీసుకోవాల్సిన రక్షణ చర్యలను సిఫారసు చేసింది. ఈ అంశాలన్నింటినీ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. సీఎం, ఇతర మంత్రులకు వివరించారు. 2019లోనే బ్యారేజీలు ప్రమాద సంకేతాలు వెలువరించాయని, ఇప్పుడు మరమ్మతులు, పునరుద్ధరణ చర్యలు చేపట్టినా మేడిగడ్డ బ్యారేజీకి ముప్పు ఉండదనే అంశాన్ని తోసిపుచ్చలేమని నివేదికలో నిపుణుల కమిటీ స్పష్టం చేసినట్టుగా మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది.

లండన్‌లో ఏపీ సీఎం జగన్‌కు ఘన స్వాగతం

వాతావరణం అనుకూలించక 4 గంటలు ఆలస్యం

తొలుత నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టర్డామ్‌లో ల్యాండ్ అయిన విమానం



లండన్‌లో సీఎం జగన్

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కుటుంబ సమేతంగా శనివారం లండన్ చేరుకొన్నారు. విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుంచి శుక్రవారం రాత్రి 11 గంటలకు లండన్‌కు బయలుదేరారు. శనివారం ఉదయం 5.15 గంటలకు లండన్‌లోని లూటన్ ఎయిర్ పోర్టుకు చేరుకోవాల్సి ఉండింది. అయితే పొగ మంచు కారణంగా వాతావరణం అనుకూలించక పోవటంతో సీఎం జగన్ ప్రయాణిస్తున్న విమానం నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టర్డామ్ విమానాశ్రయంలో దిగాల్సి వచ్చింది. వాతావరణం చక్కబడిన అనంతరం ఆ విమానం తిరిగి లండన్ బయలుదేరింది. అందువల్ల నాలుగు గంటలు ఆలస్యంగా ఉదయం 9.15 గంటలకు సీఎం జగన్ కుటుంబం లండన్ (లూకే) చేరుకుంది. అక్కడి లూటన్ విమానాశ్రయంలో సీఎం జగన్‌కు ప్రవాసాంధ్రుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. సీఎం జగన్‌ను చూడగానే జై జగన్ అంటూ అక్కడి వారు చేసిన నినాదాలతో విమానాశ్రయం మారుమోగింది. ఈ సందర్భంగా తనను కలిసిన వైఎస్సార్‌సీపీ యూకే సోషల్ మీడియా సభ్యులను, అభిమానులను సీఎం జగన్ పేరుపేరున పలకరించారు.

మళ్లీ సీఎంగా జగనన్నే..

జూన్ 4వ తేదీన కనీవినీ ఎరుగని రీతిలో ఎన్నికల ఫలితాల్ని ప్రపంచంలో తెలుగు వారంతా చూడబోతున్నారని వైఎస్సార్‌సీపీ యూకే సోషల్ మీడియా సభ్యు లు భూమిరెడ్డి కార్తీక్, పాలెం క్రాంతికుమార్ రెడ్డిలు 'సాక్షి'కి తెలిపారు. ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికి మంచి చేసిన జగనన్న ప్రభుత్వాన్ని కొనసాగించుకునేందుకు పేదలు, మహిళలు, వృద్ధులు, సానుకూల ఓటింగ్‌తో తీర్పు ఇచ్చేశారని చెప్పారు. 2019లో సాధించిన స్థానాల కంటే అధిక స్థానాలను వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంటుందని, వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంగా చూసేందుకు ప్రపంచంలో తెలుగు సమాజం అంతా ఎదురు చూస్తోందన్నారు. సీఎం జగన్‌ను కలి సిన వారిలో వైఎస్సార్‌సీపీ యూకే కోర్ కమిటీ సభ్యు లు చింతపంటి జనార్దన్, గుర్రం చలపతి రావు, కిరణ్ ఇస్లావత్, వేలూరు సాయితేజ, పి.అశోక్ కుమార్, ముడియాల కుమార్ రెడ్డి, దేవరపల్లి చాణక్య, కొరముట్ల పునీత్, మద్దాలి కుమారస్వామి ఉన్నారు.

కాళేశ్వరం బ్యారేజీలకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు!

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం!

- వర్షాకాలానికి ముందే ఎన్డీఎస్‌ఏ కమిటీ సూచించిన చర్యలన్నీ తీసుకోవాలి
- నిర్మాణ సంస్థలు ముందుకు రాకపోతే కఠిన చర్యలు... అదే సమయంలో బ్యారేజీలకు తదుపరి పరీక్షలు జరపాలి
- వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్ ఇచ్చిన ఇంజనీర్లపై చర్యలు దిశగా అడుగులు

సాక్షి, హైదరాబాద్: వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు మరింత నష్టం కలగకుండా యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. కేంద్ర జలసంఘం మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఇటీవల సమర్పించిన మధ్యంతర నివేదికలో సిఫారసు చేసిన అత్యవసర మరమ్మతులు, తదుపరి పరీక్షలను ఏకకాలంలో చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఆ శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. విశ్వసనీయ సమాచారం మేరకు.. వర్షాలు ప్రారంభం కాకముందే వీలైనవన్నీ పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. పనుల పురోగతిపై రోజువారీగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి నివేదిక సమర్పించాలని ఆ శాఖను కోరింది. కమిటీ సిఫారసు చేసిన మేరకు సీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, సీడబ్ల్యూపీఆర్ఎస్, ఎన్జీఆర్ఐ వంటి ప్రభుత్వ రంగ సంస్థలతో బ్యారేజీల్లోని లోపాలపై తదుపరి పరీక్షలు (ఇన్వెస్టిగేషన్లు) జరిపించాలని సూచించింది. జియో టెక్నికల్, జియోఫిజికల్ పరీక్షల నిర్వహణ కోసం ఒక్కో సంస్థకు ఒక్కో బ్యారేజీ బాధ్యతలను అప్పగించనుంది. మరమ్మతులు, పరీక్షలు ఏకకాలంలో నిర్వహించాలని ఆదేశించింది.

మేడిగడ్డలో ఆ గేట్లు ముందే ఎత్తేయండి

మేడిగడ్డ బ్యారేజీలో కుంగిపోయిన ఏడో నంబర్ బ్లాక్‌లోని గేట్లన్నింటినీ వర్షాకాలం ప్రారంభానికి ముందే ఎత్తివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. పియర్లు కుంగిపోవడంతో 20, 21వ నంబర్ గేట్లను ఎత్తడం సాధ్యం కాదని, వాటి విడిభాగాలను విడదీసి తొలగిస్తామని ఇంజనీర్లు వివరించారు.

ఆ ఇంజనీర్లపై సస్పెన్షన్ వేటు!

బ్యారేజీలకు అత్యవసర మరమ్మతులను సొంత బాధ్యతతో నిర్వహించడానికి నిర్మాణ సంస్థలు ముందు వస్తే సరి.. లేకుంటే ఒప్పందంలోని నిబంధనల ప్రకారం వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఆ తర్వాత అవసరమైన నిధులు ఇస్తామని తెలిపారు. డిఫెక్ట్ లయబిలిటీ పిరియడ్ పూర్తికాకపోయినా మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణాన్ని పూర్తి చేసినట్టు ధ్రువీకరిస్తూ వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్ జారీ చేసిన ఇంజనీర్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీకి వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్ జారీ చేసిన ఒక సూపరింటెండింగ్ ఇంజనీర్, మరో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌పై సస్పెన్షన్ వేటు వేసేందుకు నీటిపారుదల శాఖ సిద్ధమైనట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వానికి పంపించి ప్రభుత్వ ఆమోదంతో ఉత్తర్వులు జారీ చేయనున్నట్టు అధికారవర్గాలు తెలిపాయి.


నిర్లక్ష్యం వహించిన ఇతర అధికారులపై కూడా..

ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ సమర్పించిన మధ్యంతర నివేదికల ఆధారంగా బ్యారేజీల నిర్మాణం, క్వాలిటీ కంట్రోల్, నిర్వహణ, పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన ఇతర అధికారులపై సైతం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం కోరినట్టు తెలిసింది. సుందిళ్ల బ్యారేజీకి మరమ్మతుల నిర్వహణకు ఇంకా ముందుకు రాని నిర్మాణ సంస్థను రప్పించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది.

అన్నారం, సుందిళ్ల నుంచి సాగునీరు

మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ ఇప్పట్లో సాధ్యం అయ్యే పరిస్థితులు లేవు. ఈ నేపథ్యంలో దానికి ఎగువన ఉన్న అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి నీళ్లను ఎత్తిపోసి వచ్చే వానాకాలంలో రైతులకు సాగునీరు సరఫరా చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించింది. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరింది.

సింగపూర్‌లో మళ్లీ కోవిడ్ వేవ్
వారంలో 25 వేల కేసులు



సింగపూర్: సింగపూర్‌లో కోవిడ్–19 మరోసారి విజృంభిస్తోంది. ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకు కేవలం వారం వ్యవధిలో 25,900 కేసులు నమోదయ్యాయి. దీంతో, ప్రభుత్వం మాస్కులు ధరించాలంటూ ప్రజలను అప్రమత్తం చేస్తోంది. ఆరోగ్యమంత్రి ఓంగ్ యె కుంగ్ శనివారం ఈ వివరాలను వెల్లడించారు. 'దేశంలో కోవిడ్ వేవ్ ప్రారంభ దశలో ఉంది. వచ్చే రెండు నుంచి నాలుగు వారాల్లో, జూన్ మధ్య నుంచి చివరి వరకు భారీగా కేసులు నమోదవుతాయి' అని చెప్పారు. గత వారంలో మే 5 నుంచి 11వ తేదీ వరకు కేసులు 25,900పైగా నమోదయ్యాయి. అంతకు ముందు వారంలో 13,700 కేసులొచ్చాయి. ఆ వారంలో రోజుకు 181 నుంచి 250 మంది ఆస్పత్రుల్లో చేరారు. అయితే, ఐసీయూ కేసులు సరాసరిన రోజుకు మూడు మాత్రమే ఉన్నాయని ఆరోగ్య శాఖ గణాంకాలు చెబుతున్నాయి. 60 ఏళ్ల పైబడిన, ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారు, వృద్ధాశ్రమాల్లో ఉండేవారు అదనపు డోసు కోవిడ్ టీకా తీసుకోవాలని మంత్రి సూచించారు.

కదులుతున్న బస్సులో మంటలు..
9 మంది సజీవ దహనం



గురుగ్రామ్: కదులుతున్న బస్సులో మంటలు చెలరేగి ఆరుగురు మహిళలు సహా తొమ్మిది మంది సజీవదహనం అయ్యారు. 17 మంది గాయపడ్డారు. హరియాణాలోని నూహ్ జిల్లా టౌరు సమీపంలో శనివారం వేకువజామున ఈ ఘోరం చోటుచేసుకుంది. పంజాబ్‌లోని హోషియార్‌పూర్, లూథియానా జిల్లాలకు చెందిన సుమారు 60 మందితో కూడిన బంధువర్గం మధుర, బృందావన్ తీర్థయాత్రకు వెళ్లి తిరిగి వస్తోంది. వీరి బస్సులో కుండ్లి– మనేసర్– పల్వాల్(కేఎంపీ)ఎక్స్‌ప్రెస్ వేపై వెళ్తుండగా మంటలు చెలరేగాయి. రోడ్డుపై వెళ్తున్న పలువురు వాహనదారులు గమనించి డ్రైవర్‌ను హెచ్చరించారు. అతడు పట్టించుకోకపోవడంతో బస్సును వెంబడించారు. ఈలోగా బస్సులోపల మంటలు, పొగ వ్యాపించడంతో డ్రైవర్ బస్సును నిలిపివేసి పరారయ్యాడు. బస్సు మెయిన్ డోర్ తెరుచుకోపోవడంతో ప్రయాణికులు కిటికీల నుంచి అతికష్టమ్మీద కిందికి దూకారు. అప్పటికే బస్సులోని 9 మంది ప్రాణాలు కోల్పోయారు.





ఈమె సీపీఎం అభ్యర్థి దీప్సితా ధర్. పశ్చిమబెంగాల్‌లోని శ్రీరాంపూర్ లోక్‌సభ నియోజకవర్గం బరిలో ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హుగ్లీలో శనివారం ఓటర్లతో ఇలా సెల్ఫీ తీసుకున్నారు



ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న కేజ్రీవాల్

బీజేపీ ఆఫీస్‌కొస్తాం

- దమ్ముంటే అరెస్ట్ చేయండి
- మోదీకి కేజ్రీవాల్ సవాల్

న్యూఢిల్లీ: బెయిల్‌పై బయటికొచ్చాక ఆప్ ఎన్నికల ప్రచారపర్వంలో ఎన్నికల వేడిని రాజేసిన కేజ్రీవాల్ శనివారం ప్రధాని మోదీకి కొత్త సవాల్ విసిరారు. తన వ్యక్తిగత కార్యదర్శి బిభవ్ కుమార్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్‌చేసిన నేపథ్యంలో కేజ్రీవాల్ పత్రికా సమావేశంలో మాట్లాడారు. '' ప్రధాని మోదీజీ మీరు కొత్తరకం జైలు ఆట ఆడుతున్నారని తెలుసు. మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్, సంజయ్ సింగ్ ఇలా ఆప్ నేతలను ఒకరి తర్వాత మరొకరిని జైలుకు పంపిస్తున్నారు. రేపు(ఆదివారం) మధ్యాహ్నం 12 గంటలకు నేను, నాతోపాటు ఆప్ ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరం బీజేపీ ప్రధాన కార్యాలయానికి గుంపుగా వస్తాం. ఎంత మందిని అయితే మీరు జైలులో పెడ్దామనుకుంటున్నారో అంత మందిని ఒకేసారి అరెస్ట్‌చేసి జైల్లో వేసేయండి '' అని మోదీకి కేజ్రీవాల్ సవాల్ విసిరారు. ' సంజయ్ సింగ్‌ను జైలుపాలు చేశారు. ఈరోజు బిభవ్ కుమార్‌ను అరెస్ట్‌చేశారు. కంటికి శస్త్రచికిత్స తర్వాత మా ఎంపీ రాఘవ్ చద్దా లండన్ నుంచి తిరిగొచ్చారు. ఆయనను కూడా జైలుకు పంపుతామని బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఢిల్లీ రాష్ట్ర మంత్రులు అతిశి, సౌరభ్ భరద్వాజ్‌లను కారాగారంలో వేస్తామని గతంలో బీజేపీ వెల్లడించింది' అని 'ఎక్స్'లో కేజ్రీవాల్ ఒక వీడియోను షేర్‌చేశారు.

డ్రామాలు ఆపండి: బీజేపీ

బీజేపీ ప్రధాన కార్యాలయానికి వస్తామన్న కేజ్రీవాల్ ప్రకటనపై బీజేపీ ఢిల్లీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ్ స్పందించారు. '' ఈ డ్రామాలు ఆపండి. మేం చాలా సులభమైన ప్రశ్న అడుగుతున్నాం. మీ సొంతింట్లో మీ పార్టీ ఎంపీని చితకబాదితే ఆరు రోజులైనా మీరు మౌనం వీడట్లేరు. మహిళా ఎంపీపై దాడి ఉదంతం లో బాధ్యులు ఎవరు? ఈ విషయంపై మీరెందుకు స్పందించట్లేరు? దర్యాప్తుకు మీరెందుకు సహకరించట్లేరు?'' అని సచ్‌దేవ్ నిలదీశారు.

బిభవ్ కుమార్ అరెస్ట్

మలివాల్‌పై దాడి కేసులో కీలక పరిణామం

- అవినీతి కేసులో ఇరుక్కోవడంతో బీజేపీకి ఆమె వంతపాడుతున్నారు
- మలివాల్‌పై ఆప్ ఆరోపణ



బిభవ్ ఫిర్యాదును పట్టించుకోండి: అతిశి

న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్‌పై దాడి ఆరోపణ కేసులో శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడు, కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి బిభవ్ కుమార్‌ను ఢిల్లీ పోలీసులు శనివారం అరెస్ట్‌చేశారు. శనివారం కేజ్రీవాల్ ఇంటికి బిభవ్ వచ్చాడని తెలుసుకుని ఢిల్లీ పోలీసులు అక్కడికి వెళ్లారు. బిభవ్‌ను ప్రశ్నించే నిమిత్తం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. అరెస్ట్‌చేసినట్లు తర్వాత ప్రకటించారు. సీఎం కేజ్రీవాల్‌ను కలిసేందుకు వెళ్లిన సందర్భంగా బిభవ్ విచక్షణారహితంగా, నెలసరి బాధ ఉందని చెప్పినా వినకుండా చెంపలు చెళ్లుమనిపించి, ఛాతి, పొట్ట, పొత్తికడుపుపై పలుమార్లు తన్నాడని బిభవ్‌పై మలివాల్ ఫిర్యాదు చేయడం తెల్సిందే. శుక్రవారం ఢిల్లీలోని తీస్ హజారీ కోర్టు మేజిస్ట్రేట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చిన మరుసటి రోజే నిందితుడిని పోలీసులు అరెస్ట్‌చేయడం గమనార్హం. కోర్టు ఎదుట బిభవ్‌ను హాజరుపరిచి దర్యాప్తు నిమిత్తం తమ కస్టడీకి కోరతామని సీనియర్ పోలీస్ అధికారి చెప్పారు. ఆరోజు ఘటనాస్థలిలో ఉన్న 10 మంది నుంచి స్టేట్‌మెంట్లు నమోదుచేశామని వెల్లడించారు.

బిభవ్ ఫిర్యాదును పట్టించుకోండి: అతిశి ఢిల్లీ పోలీసులు ఈ కేసులో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని భావిస్తే మలివాల్‌పై బిభవ్ ఇచ్చిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆప్ సీనియర్ నాయకురాలు, ఢిల్లీ రాష్ట్ర మంత్రి అతిశి శనివారం డిమాండ్‌చేశారు. పత్రికాసమావేశంలో అతిశి సుదీర్ఘంగా మాట్లాడారు. ''ఏసీబీ నమోదుచేసిన ఒక అక్రమ నియామకాల కేసులో మలివాల్ ఇరుక్కున్నారు. అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకే కేజ్రీవాల్‌ను కేసులో ఇరికించాలని ఆమెను బీజేపీ బ్లాక్‌మెయిల్ చేసింది. బీజేపీ చేసిన ఈ కుట్రలో మలివాల్ ఒక పావు మాత్రమే. అపాయింట్‌మెంట్ లేకుండా సీఎం ఇంటికి ఆమె ఎం దుకొచ్చినట్లు? ఒకవేళ సీఎంను కలిసి ఉంటే వాళ్ల ప్లాన్ ప్రకారం బిభవ్‌తో గొడవ, అరెస్ట్ జరిగేది కాదు. బీజేపీకి ఒక విధానం ఉంది. మొదట కేసులు పెడతారు. తర్వాత బెదిరించి విశకపోతే జైల్లో పెడతారు. సీఎం ఆఫీస్‌లో డ్యూటీలో ఉన్న భద్రతా అధికారిపై మలివాల్ దుర్భాషలాడి గొడవ పడ్డారు. అనుమతిలేకుండా లోపలికి వచ్చారు. ఈ ఉదంతంను అంశాలపై ఢిల్లీ పోలీసులు ఆమెపై ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయట్లేదు? ఎఫ్ఐఆర్ ప్రతిని పోలీసులు కోర్టుకు ఇవ్వరు. నిందితుడి లాయర్‌కు ఇవ్వరు. కానీ రెండ్రోజులుగా మీడియాలో అది చక్కర్లు కొడుతోంది. ఈ కుట్ర ఎంత పెద్ద స్థాయిలో జరిగిందో ఇట్టే అర్థమవుతోంది '' అని మోదీ సర్కార్‌పై అతిశి ఆరోపణలు గుప్పించారు.

మరో వీడియో విడుదల

ఘటన జరిగిన రోజునాటి సీసీటీవీ ఫుటేజీ మరొకటి బయటికొచ్చింది. ఆ వీడియోలో కేజ్రీవాల్ భద్రతా సిబ్బంది మలివాల్‌ను చేయిపట్టుకుని ఇంటి బయటకు బలవంతంగా తీసుకొచ్చారు. మహిళా సెక్యూరిటీ గార్డ్ చేతిని మలివాల్ విదిలించుకుని దూరం జరిగి, అక్కడి సిబ్బందితో వాగ్వాదానికి దిగినట్లు ఆ వీడియోలో రికార్డయింది. అయితే ''మలివాల్ ఆరోపించినట్లు ఆమె నడవలేకపోతున్నట్లు వీడియోలో లేదు. మామూలుగానే నడుస్తున్నారు. మహిళా పోలీస్ అధికారిని నెట్టివేశారు. షర్ట్ చిరిగిందని, బటన్స్ ఊడిపోయాయని చెప్పిందంతా అబద్ధమని ఈ వీడియోలో తేలిపోయింది'' అని అతిశి ఆరోపించారు. అయితే పూర్తి నిడివి ఫుటేజీ విడుదలచేయకుండా కత్తిరించిన అతికించిన ఎడిటెడ్ వీడియోను విడుదలచేసి ఆప్ మలివాల్ వ్యక్తిత్వహననానికి పాల్పడుతోందని ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ తీవ్రంగా తప్పుబట్టారు. బిభవ్ అరెస్ట్‌తో ఆప్ చెత్త చరిత్ర మేజీలు ఇప్పుడు బయటికొస్తాయని వ్యాఖ్యానించారు. ఢిల్లీ ఎయిమ్స్‌లో మలివాల్‌కు చేసిన వైద్యపరీక్షల వివరాలు బహిర్గతమయ్యాయి. మెడికో లీగల్ సర్టిఫికెట్ ప్రకారం మలివాల్ ఎడమ కాలు బొటనవేలు సమీపంలో, కుడి చెంపపై గాయాలున్నాయి.

ఎలక్షన్ బీట్

రూ.8,889 కోట్ల సొత్తు ఈసీ స్వాధీనం

రూ.1,461.73 కోట్లతో మొదటి స్థానంలో గుజరాత్

సాక్షి, న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు ఓటర్ల ప్రలోభాల కోసం సిద్ధం చేసిన దాదాపు రూ.8,889.74 కోట్ల సొత్తును ఈసీ స్వాధీనం చేసుకుంది. మార్చి 1వ తేదీ నుంచి మే 18వ తేదీ వరకు సోదాల్లో పట్టుబడిన వాటిలో డబ్బు, బంగారం, డ్రగ్స్, మద్యం, ఇతర ఉచితాలున్నట్లు శనివారం ఈసీ వెల్లడించింది. ఇందులో డ్రగ్స్ వాటా రూ.3,959 కోట్లతో 45 శాతంగా ఉందని తెలిపింది. గుజరాత్ రూ.1,461.73 కోట్లతో మొదటి స్థానంలో ఉండగా లక్షద్వీప్ రూ.70 లక్షలతో చివరి స్థానంలో నిలిచింది. గుజరాత్‌లో పట్టుబడిన వాటిలో రూ.1,187.80 కోట్ల విలువైన డ్రగ్స్, రూ.128.56 కోట్ల బంగారం, రూ.107 కోట్ల ఇతర ఉచితాలు ఉన్నాయని వివరించింది. ఇక, తెలంగాణలో రూ.333.55 కోట్లు, ఏపీలో రూ.301.75 కోట్ల విలువైన సొత్తును జప్తు చేశారు. ఈ మొత్తం రూ.9వేల కోట్లు చేరొచ్చంటూ ఈసీ అనుమానం వ్యక్తం చేసింది.

2 నెలల్లో 4.24 లక్షల ఫిర్యాదులు

99.9% కేసుల్ని పరిష్కరించామన్న ఈసీ

సాక్షి, న్యూఢిల్లీ: గత రెండు నెలల్లో సీ–విజిల్ యాప్ ద్వారా ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) ప్రకటించింది. ఎన్నికల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసే ఉద్దేశంతో ప్రారంభించిన సీ–విజిల్ యాప్‌ను ప్రజలు పెద్ద సంఖ్యలో వినియోగిస్తున్నారని ఈసీ తెలిపింది. మార్చి 16 నుంచి మే 15వ తేదీ వరకు ఈసీకి (4,24,317) ఫిర్యాదులు అందగా... ఇందులో 99.9%, 4,23,908 ఫిర్యాదులను పరిష్కరించామని శనివారం ఈసీ ఒక ప్రకటనలో వివరించింది. నగదు, మద్యం, ఉచితాల పంపిణీకి సంబంధించి 7,022 ఫిర్యాదులు అందగా అనుమతి లేకుండా పోస్టర్లు, బ్యానర్ల ప్రదర్శనపై 3,24,228 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపింది. ఆదేవిధంగా, ఆయుధాలను బహిరంగంగా ప్రదర్శించడంపై 2,430, అనుమతి లేని వాహన కాన్వాయ్‌లపై 2,697, నిషేధ సమయంలో ప్రచారంపై 4,742 ఫిర్యాదులు వచ్చాయి. స్పీకర్ల వినియోగం, మతపరమైన ప్రసంగాలకు సంబంధించి 2,883 ఫిర్యాదులు అందగా ఇతరత్రా 66,293 కేసులొచ్చాయని ఈసీ వివరించింది.

మతం పేరిట ప్రజల మధ్య మోదీ చిచ్చు

ఎన్నికల సంఘానికి మల్లికార్జున ఖర్గే ఫిర్యాదు

ముంబై: ఈ ఎన్నికల్లో ప్రతిపక్షాలు గెలిస్తే అయోధ్య రామమందిరాన్ని బుల్డోజర్లతో కూల్చివేస్తారంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై విపక్ష 'ఇండియా' కూటమి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మతం పేరిట ప్రజలను మోదీ రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే దేశంలో అన్ని వర్గాల ప్రజల మత స్వేచ్ఛను కాపాడుతామని, రాజ్యాంగం ప్రకారమే దేశాన్ని పరిపాలిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, శివసేన(ఉద్ధవ్) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే శనివారం ముంబైలో సంయుక్త విలేకరుల సమావేశం నిర్వహించారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. అయోధ్య ఆలయం, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు, ఆర్టికల్ 370 విషయంలో ప్రధాని మోదీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఖర్గే ధ్వజమెత్తారు. ఆయా అంశాల్లో తమ పార్టీకి లేని ఆలోచనలు ఉన్నట్లు దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగం నిర్దేశించిన విధంగా రిజర్వేషన్లు కొనసాగుతాయని తేల్చిచెప్పారు. బుల్డోజర్లు ఉపయోగించే అలవాటు తమ పార్టీకి లేదన్నారు. సమాజంలో చిచ్చుపెట్టడం ఇదంతా ప్రధానమంత్రి తన 53 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ చూడలేదని చెప్పారు. మోదీపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు.

బీజేపీ ముఠా ఇక ముక్కలుచెక్కలే: అఖిలేశ్

బలరాంపూర్: జూన్ 4వ తేదీన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు విడుదలయ్యాక బీజేపీ ముఠా కకావికలవడం ఖాయమని సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) చీఫ్ అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యానించారు. శనివారం యూపీలోని బలరాంపూర్‌లో ఆయన ఎన్నికల ర్యాలీలో మాట్లాడారు. 'ఇప్పటి వరకు పూర్తయిన నాలుగు దశల పోలింగ్‌లోనూ బీజేపీ ఓడిపోయింది. కాషాయ పార్టీ రథం ఆగిపోవడం కాదు, కూలిపోయింది. ఇప్పటిదాకా బెదిరింపులు, ప్రలోభాలతో ఏర్పాటు చేసిన కూటమి బ్యాండ్ విచ్ఛిన్నమవుతుంది. ఎందుకంటే, జూన్ 4 తర్వాత బీజేపీ ప్రభుత్వం గద్దె దిగుతుంది. 400కు పైగా సీట్లంటూ బీజేపీ తెచ్చిన నినాదాన్ని జనం అర్థం చేసుకున్నారు. ఇక ఆ పార్టీకి దక్కేది మిగిలిన 140లో సీట్లే'అని అఖిలేశ్ తెలిపారు. ఇండియా కూటమిని భూమిపై మరెవరూ ఆపలేరని అభివర్ణించారు. ఆ కూటమి ఎన్నికల తర్వాత కాబోయే ప్రధాని మోదీ కాదని, ప్రధాని మోదీ శుక్రవారం ఫతేపూర్‌లో చేసిన వ్యాఖ్యలకు అఖిలేశ్ పైవిధంగా స్పందించారు.

ఆర్‌ఎస్‌ఎస్‌ను నిషేధించాలని బీజేపీ చూస్తోంది: ఉద్ధవ్

ముంబై: మూడోసారి అధికారంలోకి వచ్చాక భారతీయ జనతా పార్టీ తమ సైద్ధాంతిక మాతృ సంస్థ అయిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్)ను నిషేధించాలని ప్రణాళికతో ఉందని శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే అన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ప్రచారానికి తెరపడేముందు శనివారం ఉద్ధవ్ తన ఆఖరి ప్రచార సభలో మాట్లాడుతూ ఈ ఆరోపణ చేశారు. మోదీ పేరుకుంటేనే పనిచేస్తున్న ఎన్నికల కమిషనర్‌ను ఇండియా కూటమి వచ్చాక పదవి నుంచి తొలగిస్తామన్నారు. 'శివసేనను ఎలాగైతే వాడుకొని వదిలేద్దామని ప్రయత్నించారో.. నరేంద్ర మోదీ భవిష్యత్తులో ఆర్‌ఎస్‌ఎస్‌తో అలాంటి ఆటే ఆడబోతున్నారు. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇప్పటికే దాన్ని మొదలుపెట్టారు' అని ఉద్ధవ్ పేర్కొన్నారు. నడ్డా ఒక పత్రికతో మాట్లాడుతూ బీజేపీ చిన్నపార్టీగా ఉన్నపుడు, పెద్దగా బలం లేనపుడు తమకు ఆర్‌ఎస్‌ఎస్ అవసరం పడిందని, కానీ ఇప్పుడు కాషాయదళం బాగా విస్తరించిందని, శక్తిమంతమైందని, సొంతంగా పార్టీని నడుపుకోగలదని వ్యాఖ్యానించారు. నడ్డా వ్యాఖ్యలను ఎత్తిచూపుతూ.. 'ఇప్పటిదాకా ఆర్‌ఎస్‌ఎస్ అవసరం పడిందని, ఇక మీదట అవసరం లేదని ఆయన అంటున్నారు.. ఒకవేళ బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఆర్‌ఎస్‌ఎస్‌తో ఎక్కువ ప్రమాదం. ఎందుకంటే ఆర్‌ఎస్‌ఎస్‌ను నిషేధిస్తారు' అని ఉద్ధవ్ అన్నారు.

ఐదేళ్లుగా అమేథీ వాసులకు కష్టాలు: ప్రియాంక

అమేథీ: అభివృద్ధి గురించి ఆలోచించని బీజేపీ కారణంగా అమేథీ ప్రజలు ఐదేళ్లపాటు కష్టాలు పడ్డారని కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా చెప్పారు. అమేథీ ప్రజలను తప్పుదోవపట్టించిన బీజేపీకి 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ఓడించిందని ఆమె అన్నారు. శనివారం ప్రియాంక అమేథీలోని జాని పట్టణంలో పార్టీ అభ్యర్థి కిశోరీలాల్ తరఫున జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో మాట్లాడారు. 'మా కుటుంబం, ఇట్లు అమేథీయే. అమేథీ నుంచి మేమెన్నడూ దూరం కాలేదు. దూరం కాబోము. అమేథీ కుటుంబంతో కలిసి పనిచేస్తూనే ఉంటాం'అని ఆమె అన్నారు.

ఐదో దశకు ముగిసిన ప్రచారం

- 49 స్థానాలకు 20న పోలింగ్
- ఇంటి వద్దే ఓటేసిన అద్వానీ, మన్మోహన్

ముంబై/లక్నో: సార్వత్రిక సమరంలో ఐదో దశకు సంబంధించిన ప్రచారపర్వం శనివారం ముగిసింది. ఐదు దశలో ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 స్థానాలకు 20వ తేదీన పోలింగ్ జరగనుంది. రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న రాయ్‌బరేలీ, కేంద్ర మంత్రి, బీజేపీ నాయకురాలు స్మృతి ఇరానీ పోటీచేస్తున్న అమేథీ స్థానాల్లోనూ పోలింగ్ జరగనుంది. జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లా స్థానంలో మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా బరిలో నిలిచారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్(లక్నో), పీయూష్ గోయల్(నార్త్‌ముంబై), సాధ్వి నిరంజన్ జ్యోతి(ఫతేపూర్), శంతను ఠాకూర్(పశ్చిమబెంగాల్‌లోని బంగావ్), ఎల్‌జేపీ(రాంవిలాస్) నేత చిరాగ్‌పాశ్వాన్(బిహార్‌లోని హాజీపూర్), ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె రోహిణి ఆచార్య(బిహార్‌లోని సరన్) ఈ దశలోనే తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 85 ఏళ్లు పైబడిన వారికి ఇంటి వద్దే ఓటేసే సౌకర్యం కల్పించడంతో మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, మాజీ ఉపప్రధాని ఎల్‌కే అద్వానీ, మాజీ కేంద్రమంత్రి మురళీమనోహర్ జోషిలు ఇప్పటికే ఇంటి వద్దే ఓటేశారు.

అఫ్గాన్‌లో ఆకస్మిక వరదలు

- 68 మంది దుర్మరణం

ఇస్లామాబాద్: అఫ్గానిస్తాన్‌ను మరోసారి ఆకస్మిక వర్షాలు, వరదలు ముంచెత్తాయి. దీంతో వరదలు, వర్ష సంబంధ ఘటనల్లో 68 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇది ప్రాథమికంగా అందిన సమాచారం అని మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశముందని తాలిబన్ అధికారులు శనివారం వెల్లడించారు. గత వారం పోటెత్తిన వరదవిలయం నుంచి తేరుకోకముందే మరో జలఖడ్గం అఫ్గానిస్తాన్‌పై దండెత్తి దక్షిణాది ప్రాంతాలను కబళించింది. పశ్చిమ ప్రావిన్స్ ఘోర్‌లో అత్యధికంగా 50 వరకు మరణించారని ప్రావిన్స్ గవర్నర్ అధికార ప్రతినిధి అబ్దుల్ వహీద్ హమాస్ చెప్పారు. ప్రావిన్స్ రాజధాని ఫిరోజ్ కోహసాహ వేలాది ఇళ్లు, వందల హెక్టార్లలో వ్యవసాయ భూములు నాశనమయ్యాయి. ఉత్తర ఫరాయబ్ ప్రావిన్స్‌లో 18 మంది చనిపోయారు. ఇద్దరు గాయపడ్డారు. ఈ ప్రావిన్స్‌లోని నాలుగు జిల్లాల్లో వరదవిలయం దారుణంగా ఉందని, 300కుపైగా మూగజీవాలు మృత్యువాతపడ్డాయని గవర్నర్ అధికార ప్రతినిధి ఎస్మతుల్లాహ్ మొరాదీ చెప్పారు. ఘోర్ ప్రావిన్స్‌లో 2,500 కుటుంబాలు వరదబారిన పడ్డాయి.

కిర్గిజ్‌స్తాన్‌లో విదేశీయులపై దాడులు

- రాజధాని బిష్కెక్‌లో స్థానికులు, విదేశీయులకు మధ్య ఘర్షణలు
- భారత్, పాకిస్తాన్ విద్యార్థులపై అల్లరిమూకల దాడులు
- భారత విద్యార్థులను అప్రమత్తం చేసిన కేంద్రం

న్యూఢిల్లీ/బిష్కెక్: స్థానికులు, విదేశీయులకు మధ్య ఘర్షణలతో కిర్గిజ్‌స్తాన్ రాజధాని బిష్కెక్ అట్టుడికిపోతోంది. విదేశీయులను లక్ష్యంగా చేసుకుని కొందరు స్థానికులు దాడులకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా ఇక్కడి మెడికల్ యూనివర్సిటీల్లో చదువుకుంటున్న ఇండియా, పాకిస్తాన్ విద్యార్థులపై అల్లరి మూకలు దాడులకు దిగుతున్నాయి. ఈ నేపథ్యంలో బిష్కెక్‌లోని భారతీయ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని భారత ప్రభుత్వం శనివారం సూచించింది. గొడవలు సద్దుమణిగేదాకా ఎవరూ బయటకు రావొద్దని, హాస్టళ్లు, ఇళ్లల్లో ఉండాలని స్పష్టం చేసింది. భారతీయ విద్యార్థులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, వారి క్షేమ సమాచారాలు తెలుసుకుంటున్నామని కిర్గిజ్‌స్తాన్‌లోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. బిష్కెక్‌లో పరిస్థితి ప్రస్తుతం అదుపులోనే ఉందని, అయినప్పటికీ విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించాలని, హాస్టళ్లు, ఇళ్లల్లో ఉండాలని స్పష్టంచేసింది. ఏదైనా సహాయం కావాలంటే భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని బిష్కెక్‌లోని భారతీయ విద్యార్థులకు భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ సూచించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు. మన విద్యార్థుల భద్రత గురించి ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నామని, స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. కిర్గిజ్‌స్తాన్‌లో ప్రస్తుతం దాదాపు 14,500 మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది బిష్కెక్‌లో ఉన్నారు. ఇంకా తెలియరాలేదు. అయితే, బిష్కెక్‌లో ప్రశాంత వాతావరణం ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం, పాకిస్తాన్ ప్రజల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని కిర్గిజ్‌స్తాన్ విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో స్పష్టంచేసింది.

ఎందుకీ ఘర్షణలు?

కిర్గిజ్‌స్తాన్‌లో అలజడికి మూలాలు ఉక్రెయిన్–రష్యా యుద్ధంలో ఉన్నాయి. ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో భాగమైన కిర్గిజ్‌స్తాన్ 1991లో స్వతంత్ర దేశంగా మారింది. ఇక్కడి అధికారిక భాష రష్యన్. 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై రష్యా హఠాత్తుగా దాడి చేయడంతో కిర్గిజ్‌స్తాన్‌కు ఒక్కసారిగా కష్టాలు వచ్చిపడ్డాయి. రష్యా నుంచి వచ్చే పెట్టుబడులు ఆగిపోయాయి. రష్యాలోని కిర్గిజ్‌స్తాన్ కార్మికులకు వేతనాలు రావడం సొంత దేశానికి డబ్బులు పంపడం లేదు. దీనికితోడు కిర్గిజ్‌స్తాన్‌పై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో ఆర్థిక పరిస్థితి దారుణంగా పడిపోయింది. ఆర్థిక వ్యవస్థ స్తంభించింది. మరోవైపు రష్యా నుంచి లక్షలాది మంది కిర్గిజ్‌స్తాన్‌కు వలస వచ్చారు. కుటుంబాలతో సహా ఇక్కడే స్థిరపడుతున్నారు. అధికారిక లెక్కల ప్రకారమే 2022 సెప్టెంబర్ నుంచి ఇప్పటిదాకా 1,84,000 రష్యన్లు కిర్గిజ్‌స్తాన్‌కు తరలివచ్చారు. ఆర్థిక పరిస్థితి దిగజారడంతో పరిశ్రమలు, దుకాణాలు మూతపడుతున్నాయి. స్థానికులు ఉద్యోగాలు, ఉపాధి కోల్పోతున్నారు. దాంతో వారిలో అసంతృప్తి, ఆగ్రహం పెరిగిపోతోంది. విదేశీయులను లక్ష్యంగా చేసుకొని దాడులకు దిగుతున్నారు. ప్రధానంగా రాజధాని బిష్కెక్‌లోని వైద్య విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఈజిప్టు సహా ఇతర దేశాల విద్యార్థులపై వారి కన్నుపడింది. విద్యార్థులు ఉంటున్న హాస్టళ్లు, ఇళ్లల్లోకి గుంపులు గుంపులుగా చొరబడి దాడి చేస్తున్నారు. ఇదే అదనుగా అల్లరి మూకలు రెచ్చిపోతున్నాయి. విద్యార్థులపై సైతం ప్రతి ఘటనలోనూ పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతోంది. గత కొన్ని రోజులుగా ఘర్షణలు జరుగుతున్నాయి. ఇరువర్గాల మధ్య దాడుల్లో ఇప్పటికే పలువురు గాయపడ్డారు. ముగ్గురు పాకిస్తాన్ విద్యార్థులు మృతి చెందినట్లు వార్తలు వచ్చాయి.



అల్లరిమూకల దాడిలో ధ్వంసమైన హాస్టల్ గదుల తలుపులు

ఆ ఆలోచన మానుకోండి

- ఆర్టికల్ 370ని తిరిగి తీసుకురావాలన్న కల నెరవేరదు
- కాంగ్రెస్‌కు ప్రధాని హితవు



సోనిపట్/న్యూఢిల్లీ: ఆర్టికల్ 370ని శ్మశాన వాటికలో పూడ్చిపెట్టామని, దాన్ని మళ్లీ వెనక్కి తీసుకురావాలన్న ఆలోచన విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీకి ప్రధాని మోదీ హితవు పలికారు. ఇప్పుడు జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలను కురుక్షేత్రంగా సంగ్రామంగా అభివర్ణించారు. ఈ రణరంగంలో ఒకవైపు అభివృద్ధికి కట్టుబడి ఉన్న మోదీ సర్కారు, మరోవైపు ఓటు బ్యాంక్ మోహరించాయని అన్నారు. శనివారం హరియాణాలోని అంబాలా, గోహానా, దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికల ప్రచార సభల్లో మోదీ మాట్లాడారు. దేశ వ్యతిరేక ఆజెండాను కాంగ్రెస్ దాచుకోవడం లేదని అన్నారు. బహిరంగ సభల్లో ప్రధాని మోదీ ప్రసంగం ఆయన మాటల్లోనే..

పాకిస్తాన్‌కు భయపడతామా?

''ఆర్టికల్ 370ని తిరిగి తీసుకురావాలన్న స్వప్నాన్ని కాంగ్రెస్ మర్చిపోవాలి. లేకపోతే తమ భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది. ఆర్టికల్ 370ను రద్దుచేసిన తర్వాత జమ్మూకశ్మీర్ అభివృద్ధి మార్గంలో పయనిస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి దూరమై పదేళ్లవుతోంది. ఆ పార్టీ నాయకులు తట్టుకోలేకపోతున్నారు. రిమోట్ కంట్రోల్‌తో ప్రభుత్వాన్ని నడిపించిన ఆ పాత రోజులను గుర్తుచేసుకుంటున్నారు. అప్పట్లో ప్రభుత్వ పథకాలు కేవలం ఒకే ఒక కుటుంబం పేరు పెట్టారు. విద్యుదీకరణ అవినీతికి చిరునామాగా ఉండేది. కాంగ్రెస్ పాలనలో సరిహద్దుల్లో నిత్యం కాల్పులు, కాల్పుల విరమణ ఒప్పందాల ఉల్లంఘనలు జరుగుతుండేవి. మా ప్రభుత్వం వచ్చాక పరిస్థితి మారిపోయింది. శత్రువు అప్పటి శత్రువే. కానీ, ప్రజల రక్షణకు అవసరమైతే మేము వెనుకాడం. ఇదంతా చూసి సరిహద్దుల్లో ఉన్న మన సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. ఇదంతా కాంగ్రెస్, ఇండియా కూటమికి నచ్చడం లేదు. కాంగ్రెస్ మనుమలు పాకిస్తాన్ అధికార ప్రతినిధులుగా మాట్లాడుతున్నారు. మనం పాకిస్తాన్‌కు భయపడదామా? అప్పుడున్నది నరేంద్ర మోదీ పరిపాలన. శత్రువులను వారి భూభాగంలో అడుగు పెట్టి మరీ దెబ్బకొడతాం.''

మోదీ నాతో చర్చకు రారు

అదానీతో లింకులపై ప్రశ్నలకు ఆయన దగ్గర సమాధానాలు లేవు: రాహుల్



న్యూఢిల్లీ: సన్నిహితులైన వ్యాపారవేత్తలతో ఉన్న లింకులపై ప్రశ్నలకు, ఎలక్టోరల్ బాండ్లను దుర్వినియోగం చేయడంపై సమాధానాలు చెప్పుకోలేరు కాబట్టే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తనతో చర్చకు ముందుకు రావడం లేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. "కాంగ్రెస్, ఆప్ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి దేశ రాజధానిలోని ఏడు లోక్‌సభ సీట్లలో కూటమిని గెలిపించాలని పిలుపిచ్చారు. ఢిల్లీ ప్రజలు తమ సమైఖ్యమేమిటో నేను ఆప్‌కు ఓటేస్తాను, కేజ్రీవాల్ కాంగ్రెస్‌కు ఓటేస్తారని రాహుల్ అన్నారు. ప్రధాని మోదీ తన అనుకూల పాత్రికేయులకు ఎడతెరిపి లేకుండా ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. కానీ తనతో చర్చకు మాత్రం రారని, ఎందుకంటే తన ప్రశ్నలకు సమాధానమివ్వలేనని మోదీకి తెలుసన్నారు. అదానీ– అంబానీల నుంచి కాంగ్రెస్‌కు టెంపోల కొద్దీ డబ్బు ముట్టిందని ప్రధాని ఆరోపిస్తున్నారు.. కానీ దీనిపై దర్యాప్తునకు ఆదేశించే ధైర్యం మాత్రం చేయరు అని ఎద్దేవా చేశారు. "ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రధాని మోదీతో చర్చకు నేను సిద్ధమే. ఆయన రారని నాకు తెలుసు. ఆయన్ను నేను అడిగే తొలి ప్రశ్న.. అదానీతో మీకున్న బంధమేమిటని? రెండో ప్రశ్న... బీజేపీకి ఇంధన ఎలక్టోరల్ బాండ్ల గురించి" అని రాహుల్ వివరించారు. మోదీ, రాహుల్‌లు చర్చ చేయాలని ఇద్దరు మాజీ జడ్జిలు, మాజీ సంపాదకుడు ఎన్.రామ్ లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈడీ అధికారులు అనుసరిస్తే దాకా 55 గంటల పాటు వారు నన్ను ఇంటరాగేట్ చేసేలా బీజేపీ చేసింది. నా ఇంటిని (ఎంపీ క్వార్టర్స్) గుంజుకున్నారు. నాకు మీ క్వార్టర్ అవసరం లేదని.. మొత్తం దేశమే నా ఇల్లని బదులిచ్చాను" అని రాహుల్ బీజేపీపై ధ్వజమెత్తారు. బీజేపీతో చేతులు కలపాలని నాపై మాట్లాడుతూ.. తమపెరుగుతున్నారని, సీబీఐ, ఈడీ దాడులను ప్రయోగించిన ఇబ్బంది లేదని, పిరికిపందలు తమకు అక్కర్లేదని చెప్పారు. ఇబ్బంది వస్తే భయపడి లొంగిపోయే వారు తమకు అవసరం లేదన్నారు.

సాక్షి
కరీంనగర్
ఆదివారం | 19 | మే | 2024



రాజన్నకు మొక్కులు

వేములవాడ: రాజన్నను శనివారం 15 వేల మంది దర్శించుకున్నారు. ధర్మగుండంలోని నీటిని ఖాళీ చేస్తుండడంతో షవర్ల వద్ద స్నానాలు చేశారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు.



నృసింహుడికి చందనోత్సవం

ధర్మపురి: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీలక్ష్మీనృసింహస్వామికి ఆరోరోజు చందనోత్సవం చేపట్టారు. ఆలయ ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.

గరిష్టం/కనిష్టం
38.0/27.0

వాతావరణం

జిల్లాలో నేడు స్వల్పంగా ఉక్కపోత ఉంటుంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశముంది.

న్యూస్‌రీల్

నేర్చుకున్న అంశాలు ఆచరణలో పెట్టండి



మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రావు

కరీంనగర్‌కల్చరల్: ప్రతీ విద్యార్థి నేర్చుకున్న అంశాలను నిత్య జీవితంలో ఆచరణలో పెట్టాలని అప్పుడే శిక్షణకు సార్థకత ఉంటుందని డీఈవో జనార్దన్‌రావు అన్నారు. వికాసతరంగిణి (127), జెట్ ఆధ్వర్యంలో సప్తగిరికాలనీ కోదండ రామాలయంలో నిర్వహిస్తున్న ప్రజ్ఞ వేసవి శిక్షణాశిబిరం శనివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా డీఈవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో ఏటా ఈ శిక్షణా శిబిరం నిర్వహిస్తుండడం విశేషమన్నారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జోగినపల్లి రఘునందన్‌రావు, వికాసతరంగిణి జిల్లా అధ్యక్షుడు కె.గౌతమరావు, ప్రజ్ఞ కో–ఆర్డినేటర్ శ్రీదేవి, శ్రీహరిరెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులకు కష్టాలు



ధాన్యం పరిశీలిస్తున్న గంగాడి కృష్ణారెడ్డి

మానకొండూర్: ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం అవుతున్నాయని, అకాల వర్షాలతో రైతులు కష్టాలు పడుతున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆరోపించారు. శనివారం మానకొండూర్‌లోని వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



సమీక్ష నిర్వహిస్తున్న రామానుజాచారి

గన్నేరువరం: మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి సముద్రాల రామానుజాచారి సూచించారు. మండలంలోని గుండ్లపల్లిలో పనుల పురోగతిపై శనివారం సమీక్ష చేపట్టారు. చీమలకుంటపల్లెలో పనులు చివరిదశకు చేరుకున్నాయని, మిగతా పాఠశాలల్లో త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో పనులు చేపట్టే వారికి 25శాతం నిధులు వెంటనే చెల్లించాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామైఖ్య సంఘాలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎండీవో శ్రీనివాస్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం లావణ్య, పంచాయతీరాజ్ ఏఈ స్నేహజ్యోతి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉజ్జీవ మహాసభలు



గీతాలు ఆలపిస్తున్న యువత

కరీంనగర్‌కల్చరల్: జిల్లాకేంద్రంలోని సీఎస్ఐ సంఘాల ఆధ్వర్యంలో సెయింట్ మార్క్ చర్చి గ్రౌండ్‌లో క్రైస్తవ ఉజ్జీవ మహాసభలు కొనసాగుతున్నాయి. శనివారం జెన్నీ క్రిస్టోఫర్, బిషప్ రూబెన్‌మార్క్ వాక్య పరిచయం అందించారు. మానవాళి ప్రేమానురాగాలతో మెలగాలని, శాంతి స్వరూపులుగా మారాలని పిలుపునిచ్చారు. డాక్టర్ ప్రిసిల్ల పరిమల, రూబెన్ మార్క్, పాల్ కొమ్మాలు, ప్రసాద్, మధుమోహన్, డీకన్‌పింటు, డీకన్ రోజి, రెనాల్డ్, తిమోతి, క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

పలువురు ఉపాధ్యాయుల సస్పెన్షన్

కరీంనగర్: జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తున్నట్లు డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. చిగురుమామిడి మండలం నవాబుపేట, సైదాపూర్ మండలం నల్లోనితండా ప్రాథమిక పాఠశాలల్లో ఇతరులు నివసిస్తున్నట్లు ఉన్నతాధికారుల దృష్టికి తేకుండా నిర్లక్ష్యం వహించిన నవాబుపేట ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు ఎ.మంగ, బి.సునీత, నల్లోనితండా ఎంపీపీఎస్ బి.సునీతను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఆయా మండల విద్యాధికారులకు షోకాజ్ నోటీసులు జారీచేశారు. కరీంనగర్ మండలంలోని ఫకీర్‌నగర్ పాఠశాలలో పనిచేస్తున్న ఎస్.మంజుల గైర్హాజరైనందుకు సస్పెండ్ చేస్తున్నట్లు డీఈవో తెలిపారు.

‘కోచింగ్’ మాఫియా!

- అనుమతిలేని సెంటర్లు, ఎడ్యుకేషన్ సొసైటీలు
- నగరంలో అడ్డగోలుగా వెలుస్తున్న కేంద్రాలు
- ఉచిత డెమోలు, ఉద్యోగాలు పక్కా అంటూ ఆఫర్లు
- అడ్మిషన్ తీసుకున్నాక రూ.వేలల్లో వసూళ్లు
- ఆర్థికంగా నష్టపోతున్న యువత, విద్యార్థులు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు



కరీంనగర్:

‘కళాశాలకు వెళ్లకుండానే సర్టిఫికెట్ పొందాలనుకుంటున్నారా..? తక్కువ సమయంలో డిగ్రీ పూర్తిచేయాలని భావిస్తున్నారా..? గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–4, పోలీస్, బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యం పెట్టుకున్నారా..? మంచి ఫ్యాకల్టీ, పేరుగాంచిన అధ్యాపకులతో కోచింగ్, అడిగినంత ఇస్తే చాలు కోరుకున్న సర్టిఫికెట్ చేతిలో పెడతామంటూ ఇటు తల్లిదండ్రులు, అటు విద్యార్థులను మోసం చేస్తున్నాయి నగరంలోని పలు కోచింగ్ సెంటర్లు, ఎడ్యుకేషన్ సొసైటీలు. అనుమతి లేకుండా అడ్డగోలుగా వెలుస్తుండగా.. అలాంటివాటి ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. డెమోలు.. ఆఫర్లు ప్రకటిస్తూ.. ఆకర్షిస్తుండగా.. రూ.వేలు ధారపోసి నిరుద్యోగులు, విద్యార్థులు నిండా మునుగుతున్నారు. జిల్లాలో ‘ఎడ్యుకేషన్ మాఫియా’ పేట్రేగుతుండగా.. విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం గమనార్హం.

అనుమతి లేకుండానే..

నగరంలో అనుమతులు లేకుండా పలు యూనివర్సిటీల పేరిట అకాడమీలు, కోచింగ్ సెంటర్లు, ఎడ్యుకేషన్ సొసైటీలు పుట్టుకొస్తున్నాయి. అడ్మిషన్ తీసుకుంటే చాలు అంతా మేమే చూసుకుంటామని నిర్వాహకులు భరోసా ఇస్తున్నారు. అడిగినంత ఇస్తే కావల్సిన సర్టిఫికెట్లు చేతిలో పెడతామంటున్నారు. నగరంలో ఎక్కడో ఓ చోట భవనాలు అద్దెకు తీసుకోవడం, విద్యాశాఖ అనుమతి లేకుండా ఎడ్యుకేషన్ సొసైటీలు నిర్వహించడం పరిపాటిగా మారింది. తమ పిల్లలతో ఎలాగోలా ఇంటర్, డిగ్రీ పూర్తి చేయించాలనుకునే తల్లిదండ్రులే లక్ష్యంగా ఎంచుకుంటున్నారు. తమ కళాశాలలో చేర్పిస్తే చాలు.. మీ పిల్లలను పాస్ చేయిస్తామని రూ.లక్షల్లో ఫీజు వసూలు చేస్తున్నారు. హాస్టల్ వసతి పేరిట విద్యార్థులను తమవద్దే ఉంచుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే సొంతంగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. క్వశ్చన్ పేపర్లు సైతం వీరే తయారు చేసి, ఇష్టం వచ్చిన మార్కులు వేస్తున్నారు. ఇలా పలు అకాడమీలు, ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీల పేరిట విద్యార్థులను మోసం చేస్తున్నారు.

విద్యాశాఖ రహస్య సర్వే

జిల్లా విద్యాశాఖ అనుమతితో పాటు ప్రభుత్వ గుర్తింపు లేకుండా కరీంనగర్ జిల్లాకేంద్రంలో 60 కోచింగ్ కేంద్రాలు, ఎడ్యుకేషన్ సొసైటీలు నడుస్తున్నాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మరో 70 వరకు ఉన్నాయి. జిల్లా విద్యాశాఖ గతంలో రహస్యంగా సర్వే చేపట్టింది. ఉన్నత విద్య, ఉద్యోగ అర్హత ప్రవేశ పరీక్షకు శిక్షణ ఇవ్వడానికి 12 కోచింగ్‌కేంద్రాలు వెలిసినట్టుగా తేలింది. నవోదయ, కోరుకొండ, గురుకులం విద్యాలయాల ప్రవేశ పరీక్షకు శిక్షణ ఇచ్చే ట్యుటోరియల్స్ ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖకు నివేదిక అందింది.

పేరుకే బోర్డు

నగరంలో 15కి పైగా ఉన్నత విద్య, ఉద్యోగ అర్హత ప్రవేశ పరీక్షకు కోచింగ్ ఇచ్చే కేంద్రాల్లో పదిలోపు కూడా అనుమతి లేవని సమాచారం. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వీరు బోర్డు తిప్పుకోవాల్సిందే. అనుమతి లేని ట్యుటోరియల్స్ కూడా నవోదయ, గురుకులం, కోరుకొండ ప్రవేశ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేవి. అవి సీజన్ ప్రకారం నిర్వహిస్తారు. సీజన్ అయిపోగానే మూసివేస్తారు. ఇటువంటి కేంద్రాలు కూడా అనుమతి కోసం ముందుకు వచ్చే అవకాశాలు తక్కువనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. నగరంలోని అక్రమ కోచింగ్ సెంటర్లు, ఎడ్యుకేషన్ సొసైటీలపై విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అనుమతి ఉన్నవి నాలుగే..



జిల్లాలో కోచింగ్ సెంటర్లు, అకాడమీల ఏర్పాటు, అడ్మిషన్ల విషయంపై విచారణ చేపడతాం. విద్యాశాఖ అనుమతులు తప్పనిసరి ఉండాల్సిందే. ప్రభుత్వ నిబంధనలు పాటించాలి. అభ్యర్థులు పూర్తిస్థాయిలో విచారించి వాటిల్లో ప్రవేశాలు పొందాలి. జిల్లాలో కోచింగ్ సెంటర్ల వివరాలపై ఇటీవలనే కమిటీ వేసి విచారణ చేపడుతున్నాం. ప్రస్తుతం జిల్లాకేంద్రంలో ఉన్న నాలుగు కోచింగ్ సెంటర్లకు మాత్రమే అనుమతులు ఉన్నాయి. మిగితా కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకుంటాం.

– జనార్దన్‌రావు, డీఈవో

ఉమ్మడి జిల్లా.. పర్యాటక ఖిల్లా

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోటికాంతుల ఖిల్లాగా అభివృద్ధి చెందుతోంది. అన్ని రంగాల్లో ప్రగతిపథంలో దూసుకెళ్తోంది. దేశంలోనే పేరెన్నిక గన్న సిల్వర్ ఫిలిగ్రీతోపాటు నాణ్యమైన నల్ల బంగారు గనులకు ప్రసిద్ధిగాంచింది. ఉమ్మడి జిల్లాలోని పర్యాటక స్థలాలు, చారిత్రక, ఆధ్యాత్మిక క్షేత్రాలను చూసొద్దామా..!

– వివరాలు 8లో



గ్రూప్–1కు పకడ్బందీ ఏర్పాట్లు

- ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు
- వీసీలో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి



వీసీలో కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ అర్బన్/సప్తగిరికాలనీ: జూన్ 9న జరగనున్న గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గ్రూప్–1 పరీక్ష ఏర్పాట్లపై శనివారం కలెక్టర్, సీపీలతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సెల్‌ఫోన్‌తో పాటు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నపత్రాలను ఆయా పోలీస్ హెడ్ క్వార్టర్లలో తగిన బందోబస్తు మధ్య ఉంచాలని పేర్కొన్నారు. జూన్ 9న 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని, 9గంటల నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. ఎలాంటి మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజీ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు.

జిల్లాలో 18,663 మంది అభ్యర్థులు

గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్ష సందర్భంగా సెల్‌ఫోన్లను, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షకేంద్రాల్లోనికి అనుమతించవద్దని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గ్రూప్–1 పరీక్షల ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 36 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, 18,663మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు, తాగునీరు మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 22న హైదరాబాద్‌లో బయోమెట్రిక్ పోలీస్ ఆఫీసర్లు, పోలీస్ నోడల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. దివ్యాంగులు, అంధ అభ్యర్థులకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్‌వో పవన్ కుమార్, డీసీపీ లా అండ్ ఆర్డర్ లక్ష్మీనారాయణ, జగిత్యాల జేఎన్టీయూ కళాశాల ప్రొఫెసర్ బీ.సతీశ్‌కుమార్, ఎస్బీఐ సృజన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరిండెంట్ మడిపల్లి కాళిచరణ్, కరీంనగర్ ఉమెన్స్ కాలేజ్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు, రజినీ పాల్గొన్నారు.

టీఎస్ స్థానంలో టీజీ

టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అన్నిశాఖల ఉన్నతాధికారులు తక్షణమే అమలు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే ‘టీఎస్’ స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసిన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయని వెల్లడించారు. జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలు ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్‌ను టీఎస్ బదులుగా టీజీని వాడాలని కలెక్టర్ కోరారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్‌సైట్లు, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని, ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25వ తేదీలోపు అన్నిశాఖల జిల్లా అధికారులు తగిన నివేదికలు పంపాలని, ఆ నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు.

నూతన చట్టాలపై అవగాహన అవసరం



సమావేశంలో పాల్గొన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లు

కరీంనగర్‌క్రైం: కేంద్రం ప్రవేశపెట్టిన నూతన చట్టాలపై అవగాహన అవసరమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వింజమూరి వెంకటేశ్వర్లు సూచించారు. తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లావ్యాప్త అడిషనల్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో శనివారం జిల్లాకోర్టు ఆవరణలో వెంకటేశ్వర్లు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మొదటి శనివారం పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో నూతన చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాసిక్యూటర్లు కేసుల విచారణ సమయంలో పూర్తి అవగాహనతో ఉండాలని, సంబంధిత న్యాయమూర్తులతో సమన్వయంతో ముందుకెళ్లాలని తెలిపారు. అనంతరం కరీంనగర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీరస్వామి నూతన చట్టాల గురించి వివరించారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జ్యోతిరెడ్డి, నర్సింగరావు, తుమికి పవన్‌కుమార్, జూలూరు శ్రీరాములు, గౌరు రాజిరెడ్డి, గడ్డం లక్ష్మణ్, శరత్, పెంట శ్రీనివాస్, కాసారం మల్లేశం, జంగిలి మల్లికార్జున్, సీనియర్ ఏపీపీ మురళీధర్‌రావు, వసంత పాల్గొన్నారు.

సిటీలో పవర్‌కట్ ప్రాంతాలు

కొత్తపల్లి: విద్యుత్ నిర్వహణ పనుల నేపథ్యంలో ఆదివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు 33/11 కె.వీ.భగత్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని భగత్‌నగర్, ముకరంపుర, విఘ్నేశ్వరకాలనీ, ఎన్‌జీవోస్ కాలనీ, ఎర్రగుట్టపల్లి, కట్టరాంపూర్, అంబేద్కర్ స్టేడియం, కలెక్టర్ కాంప్లెక్స్, బస్టాండ్, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, ఎల్ఐసీ ఆఫీసు, తిరుమల్‌నగర్, గణేశ్‌నగర్, హనుమాన్‌నగర్, దోబీవాడ, కమాన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ 2 ఏడీఈ ఎం.సుధీర్ కుమార్ తెలిపారు. ఉదయం 8.30 నుంచి 11.30 వరకు 11 కె.వీ.అల్కాపురి ఫీడర్ పరిధిలోని అల్కాపురి, కోతిరాంపూర్, గణేశ్‌నగర్ బైపాస్, హనుమాన్‌నగర్, వివేకానందనగర్ ప్రాంతాలతో పాటు 11 కె.వీ.ఇండస్ట్రియల్ పద్మనగర్ ఫీడర్ పరిధిలోని పద్మనగర్, ఇండస్ట్రియల్ ఏరియా, ప్రగతినగర్, లారెల్‌స్కూల్, సాయిబాబా ఆలయం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ నిర్వహణ, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు నేపథ్యంలో 33/11 కె.వీ. టవర్ సర్కిల్ సబ్‌స్టేషన్ పరిధిలోని డాక్టర్స్ స్ట్రీట్, డీఎఫ్‌వో, టవర్‌సర్కిల్ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ 1 ఏడీఈ ఎస్.నరేందర్ తెలిపారు.

హోటళ్లు, టిఫిన్ సెంటర్లపై మెరుపుదాడులు

- 96 రాయితీ సిలిండర్ల స్వాధీనం

సాక్షి ఎఫెక్ట్

కరీంనగర్ అర్బన్: దర్జాగా రాయితీ గ్యాస్ వినియోగిస్తున్న టిఫిన్ సెంటర్లు, హోటళ్లు, రెస్టారెంట్లపై పౌరసరఫరాల అధికారులు కొరడా ఝుళిపించారు. ఈ నెల 10న సాక్షిలో ‘రాయితీ పక్కదారి’ శీర్షికన కథనం ప్రచురితమైన విషయం విదితమే. ఈ క్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి పౌరసరఫరాలశాఖను చర్యలకు ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలు ఉండటంతో దాడులకు జాప్యం కాగా శనివారం నగరంలో మెరుపుదాడులు నిర్వహించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి సురేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో డీటీసీఎస్‌లు సురేందర్, ఉషా, వేణుగోపాల్, వసంత్‌కుమార్, ఎఫ్ఐలు కమలేశ్, వినోద్‌లు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. తెలంగాణ చౌక్ ఏరియాతో పాటు కమాన్ నుంచి ఎన్టీఆర్ చౌక్ వరకు తనిఖీలు చేపట్టగా అన్నింటా రాయితీగ్యాస్ వాడుతున్నట్లు తేలింది. వివిధ హోటళ్లలో 96 సిలిండర్లను స్వాధీనం చేసుకోగా హోటళ్లు, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు డీఎస్వో సురేశ్‌రెడ్డి తెలిపారు. దాడులు నిరంతరం నిర్వహిస్తామని, రాయితీ గ్యాస్‌ను వ్యాపార సముదాయాల్లో వినియోగిస్తే కఠినచర్యలుంటాయని హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీల సహకారంతో రాయితీ గ్యాస్ దందా దర్జాగా సాగుతుండగా అసలు సదరు ఏజెన్సీల్లో రికార్డులను పరిశీలిస్తే మరిన్ని ఆసక్తికర అంశాలు వెలుగుచూసే అవకాశముందని సమాచారం.



అధికారులు స్వాధీనం చేసుకున్న సిలిండర్లు

వికసించిన మే పుష్పం

కరీంనగర్‌లోని విద్యానగర్‌కు చెందిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి గట్టు చంద్రయ్య ఇంట్లోని మే పుష్పం శనివారం వికసించింది. ఏటా మే నెలలో వికసించడం ఈ పువ్వు ప్రత్యేకత. ఏడాది తర్వాత వికసించిన ఈ పుష్పాన్ని చూసేందుకు చుట్టుపక్కల వారు తరలివచ్చారు.

– కరీంనగర్ కల్చరల్



పథకాలు అందాలి.. ఖరీఫ్ సాగాలి

- పథకాల అమలుతోనే అన్నదాతకు ప్రయోజనం
- తగ్గనున్న పెట్టుబడి.. పెరగనున్న ఆదాయం
- యుద్ధ ప్రతిపాదిక చర్యలే ఉత్తమం

జిల్లాలో ప్రధాన పంటల సాగు (ఎకరాల్లో)

వరి 2,45,021, పత్తి 75,643



కరీంనగర్ అర్బన్: సాగు రంగం కొత్త పుంతలు తొక్కుతున్నా ప్రభుత్వ పథకాల అమలు అటకెక్కడం ఆందోళన కలిగిస్తోంది. ఏటా కర్షకులకు ఉపయోగపడే పథకాలను నిర్వీర్యం చేస్తుండటం విమర్శలకు తావిస్తోంది. జై జవాన్.. జై కిసాన్ నినాదంలో రైతులకున్న ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. కానీ ఆచరణలో రైతుబంధు, రైతు బీమా మినహా ప్రధాన ప్రయోజనాలుండటం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో స్వల్ప నిధులతో నెట్టుకురాగా స్వరాష్ట్రంలో పలు పథకాలు పడకేయగా కొన్నింటికి అరకొర నిధులు కేటాయిస్తూ వాటిని నామమాత్రంగా నిలుపుతోంది. సాగు జలాలు సమృద్ధిగా ఉన్నాయి. ప్రభుత్వ పథకాల తోడ్పాటు కూడా ఉంటే అన్నదాతలకు మరింత భరోసా కలగనుంది.

పంటల బీమా, యాంత్రీకరణ అమలేది?

పంటలకు వడగళ్లు, క్రిమికీటకాల వల్ల జరిగే నష్టానికి బీమా ద్వారా సాయమందేది. మొక్కజొన్న గ్రామ యూనిట్‌గా అమలు చేస్తుండగా మిగతా పంటలకు మండల యూనిట్‌గా అమలు చేశారు. మొక్కజొన్న ఎకరాకు రూ.25 వేల బీమా కల్పించగా వరి ఎకరాకు రూ.34 వేలు, కంది ఎకరాకు రూ.14 వేలు, పత్తి ఎకరాకు రూ.35 వేలు వచ్చే అవకాశం ఉండగా రైతు ప్రీమియం చెల్లించాల్సి ఉండేది. కానీ గత మూడేళ్లుగా బీమా ఊసే లేదు. అలాగే అన్నదాతను ఆధునిక సాగు వైపు నడపాల్సిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం అయిదేళ్లుగా అమలుకు నోచుకోవడం లేదు.

ఆగిన బిందు సేద్యం.. రాయితీ విత్తనం

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 2003లో సూక్ష్మ సేద్య పథకం అమలులోకి వచ్చింది. 2014–15 సంవత్సరంలో 1,500 హెక్టార్లలో బిందు పరికరాలు అందించేందుకు ప్రభుత్వం రూ.12 కోట్లు, 432 హెక్టార్లలో తుంపర సేద్యానికి రూ.1.20 కోట్లు మంజూరు చేసింది. అవి ఎటూ సరిపోలేదు. 2016–17 సంవత్సరానికి జిల్లాలోని 2,500 మంది రైతులు బిందు పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ లెక్కన 21వేల హెక్టార్లలో బిందు సేద్యం విధానంలో పంటలు సాగు కావాల్సి ఉంది. ఇందుకు సుమారు రూ.30 కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా. 2018 నుంచి నిధులు కేటాయించకపోవడంతో రైతులకు నిరీక్షణ తప్పడం లేదు. 6 నెలల కిందట పండ్ల తోటలు, సామాజిక అడవులు, మల్బరీ, ఆగ్రో ఫారెస్ట్రీ (శ్రీగంధం, వెదురు) తోటలకు మాత్రమే సూక్ష్మ సేద్యం పరికరాలు అందజేయాలని నిర్ణయించారు. అలాగే ప్రభుత్వం విత్తనాలపై రాయితీని ఎత్తేసింది.

సేంద్రియ సాగుకు నిధులలేమి

ఉమ్మడి జిల్లాలో 2015 ఆగస్టులో సేంద్రియ సాగుకు ప్రభుత్వం నిర్ణయించగా ఇప్పటికీ అడుగులు పడలేదు. పరంపరాగత్ కృషి వికాస్ యోజన కింద ఉమ్మడి జిల్లాలో 57 క్లస్టర్లను ఎంపిక చేయగా 2,850 మందితో సేంద్రియ సేద్యం చేయించాలని భావించారు. అన్నదాతలను బృందాలుగా ఏర్పాటు చేసి, శిక్షణ ఇచ్చిన యంత్రాంగం నిధుల లేమితో మిన్నకుండిపోయింది.

రైతుబంధు, బీమానే దిక్కు

ఉమ్మడి జిల్లాలో 12లక్షల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పంటలు సాగవుతున్నాయి. ఈ క్రమంలో రైతులకు ప్రభుత్వపరంగా రైతుబంధుతో సీజన్‌కు ఎకరాకు రూ.5వేలు అందిస్తుండగా ఏటా రూ.10వేలు చెల్లిస్తున్నారు. కాగా మరణించిన రైతు కుటుంబానికి రైతు బీమా కింద రూ.5లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇక రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద రాయితీపై కూరగాయల విత్తనాలు పంపిణీ చేసేవారు. అయిదేళ్లుగా ఈ పథకం అటకెక్కడంతో రైతులపై అదనపు భారం పడుతుండగా కూరగాయలు సాగు చేసేవారి సంఖ్య ఏటా తగ్గుతోంది. ఒకప్పుడు వంకాయ 10 గ్రాముల విత్తన ధర రూ.80 ఉండగా ప్రస్తుతం రూ.110 చేరింది. దోస, చిక్కుడు, టమాటా, మిర్చి తదితర విత్తన ప్యాకెట్లు రూ.250–400 వరకు ధర పలుకుతున్నాయి.

ఈఏపీసెట్ ఫలితాల్లో 'అల్ఫోర్స్' విద్యార్థుల ప్రతిభ



ఎప్‌సెట్ ర్యాంకర్లతో విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

కొత్తపల్లి(కరీంనగర్): ఇంజినీరింగ్, అగ్రికల్చరల్, ఫార్మసీ(ఈఏపీసెట్)–2024 ఫలితాల్లో కరీంనగర్‌లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి అద్భుత ర్యాంకులతో అగ్రస్థానంలో నిలిచినట్లు ఆ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్‌లోని అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో ఈఏపీసెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను బొకేలతో ఆయన సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వీఎస్‌ఆర్ మాట్లాడుతూ.. అల్ఫోర్స్‌కు చెందిన విద్యార్థులు వి.హాసిని 114వ ర్యాంకు, ఎన్.హేమంత్ 157, జి.శ్రీహాస్ 166, కె.సుప్రియ 296, ఎన్.జ్ఞానద 480, వి.శ్రీముఖి 568, ఎం.వర్షిత్ 575, జి.సాయిమంజునాథ్‌రెడ్డి 610, పి.జ్యోతిర్మయిరెడ్డి 863, శ్రీవెన్నెల 876, తేజస్విని 942, ఎ.శివవరుణ్ 973, సీహెచ్ అనూహ్య 950, పి.శ్రీనాథ్ 986, మలిహాఫాతిమా 992వ ర్యాంకు సాధించారన్నారు. 16 మంది విద్యార్థులు వెయ్యి లోపు ర్యాంకులు, 39 మంది 2వేల లోపు ర్యాంకులు, 63 మంది 3వేల లోపు ర్యాంకులు, 116 మంది 5వేల లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్ కీర్తిప్రతిష్టలను దశదిశలా చాటడం గర్వంగా ఉందన్నారు. తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక ర్యాంకులు సాధించడం అల్ఫోర్స్‌కు మాత్రమే సాధ్యమని ఈ ఫలితాలు తెలియజేస్తున్నాయని తెలిపారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషి ఫలితంగా అల్ఫోర్స్ ఘనవిజయాలు సాధిస్తోందని పేర్కొన్నారు. రాబోయే ఐఐటీ అడ్వాన్స్, నీట్ ఫలితాల్లో మహోన్నత ర్యాంకులతో ముందంజలో ఉంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'ట్రినిటి' అద్భుత ఫలితాలు



అభినందిస్తున్న ఫౌండర్ చైర్మన్ మనోహర్‌రెడ్డి

సప్తగిరికాలనీ(కరీంనగర్): ఈఏపీసెట్ 2024 ఫలితాల్లో ట్రినిటి జూనియర్ కళాశాలల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని కళాశాలల ఫౌండర్ చైర్మన్, పెద్దపల్లి మాజీ శాసన సభ్యుడు దాసరి మనోహర్‌రెడ్డి తెలిపారు. కళాశాలకు చెందిన జె.హనికర్ అత్యుత్తమంగా 44వ ర్యాంక్ సాధించి సత్తా చాటినట్లు పేర్కొన్నారు. పి.ప్రణయ్ 773, వై.ఆశ్లేష 1254, వి.శ్రీతేజ 1255, వై.అశ్విత 1551, సీహెచ్ విఘ్నేశ్ 1624, ఆయేషా 1627, ఫిల్జా అతీక్ 1748, ఎస్.శ్రీలక్ష్మి 2159, ఎం.హర్షవర్ధన్ 2280, ఎన్.గంగశ్రీ 2372, పి.శ్రీదీప 2682, సీహెచ్ రంజిత 2815, మదిహా ఫాతిమా 2913, ఎం.ఆశీష్ 2954, కె.రాణి 2998 ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. 10వేల లోపు ర్యాంకులను చాలామంది విద్యార్థులు కైవసం చేసుకున్నారన్నారు. అత్యుత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థులను శనివారం ఆయన అభినందించారు. విద్యార్థులను కళాశాలల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డితోపాటు ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

'ఎస్ఆర్' విజయకేతనం




విద్యార్థులను అభినందిస్తున్న జోనల్ ఇన్‌చార్జి తిరుపతి

తిమ్మాపూర్(మానకొండూర్): ఈఏపీసెట్ ఫలితాల్లో కరీంనగర్ జిల్లా ఎస్ఆర్ కళా శాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. వి ద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కరీంనగర్ ఎస్సార్ కళాశాల జోనల్ ఇన్‌చార్జి నేదూరి తిరుపతి తెలిపారు. తమ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ చదివిన తుమ్మ తేజస్వి 161 ర్యాంకు, ముంకల గణేశ్ 199, కటంకూరి శ్రీనివాసరెడ్డి 291, రా వుల దీపాన్సురెడ్డి 412, గడ్డం రాజీవ్ 552, సాయిచంద్ర 565తోపాటు మరో 12 మంది వెయ్యి లోపు ర్యాంకులు, మరో 20 మంది 5వేల లోపు ర్యాంకులు సాధించారని వివరించారు. అగ్రికల్చర్‌లో మధులికరెడ్డి, లక్ష్మీప్రసన్న, అశ్విత రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులను సాధించారని తెలిపారు. విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్ మధుకర్‌రెడ్డి, అకాడమిక్ డీన్ రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు నాగార్జునరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, మారుతి, శ్రీనివాసరెడ్డి అభినందించారు.

ఉమ్మడి జిల్లా..
పర్యాటక ఖిల్లా

ఎన్నో చారిత్రక ప్రదేశాలు, దేవాలయాలు..
- భక్తులు, పర్యాటకులను ఆకర్షిస్తున్న వైనం
- చూసొద్దాం.. రండి

కరీంనగర్: ఒకప్పుడు కల్లోల ప్రాంతాలతో ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేడు పర్యాటకంగా అభివృద్ధి చెందుతోంది. దేశంలోనే పేరెన్నిక గన్న సిల్వర్ ఫిలిగ్రీతోపాటు నాణ్యమైన నల్ల బంగారు గనులకు ప్రసిద్ధి పొందింది. ఎన్నో చారిత్రక స్థలాలు, కట్టడాలు, ఆధ్యాత్మికతను పరిమళింపజేసే ఆలయాలు ఆకర్షిస్తున్నాయి. దర్శించుకోవాలంటూ పర్యాటకులు, భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి. వాటిపై 'సాక్షి' ప్రత్యేక కథనం.



కొండల మధ్య రాముని గుండాలు

రామగుండం నుంచి 2 కిలోమీటర్ల దూరంలో కొండల మధ్య ముచ్చగొలిపే చారిత్రక ప్రాంతం రాముని గుండాలు. కొండపైకి ఎక్కి చూస్తే కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలను కలిపే గోదావరినది, బొగ్గు గనులు, విద్యుత్ కేంద్రం కనువిందు చేస్తాయి.



నాలుగు నూర్ల దేవాలయాలు.. నగునూరు

కరీంనగర్ జిల్లా కేంద్రానికి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న నగునూరులో పూర్వం చాళుక్యులు, కాకతీయుల సామంతరాజులు 4 గుట్టలను కలుపుతూ కోటను నిర్మించి, పరిపాలన సాగించారు. బౌద్ధుల కాలం నాటి శాసనాలు, విగ్రహాలు, స్మారక చిహ్నాలు ఉన్నాయి. గంగాధరుడు నిర్మించిన త్రికూటాలయం నాటి శిల్పకళా ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తోంది. ఒకప్పుడు 400 దేవాలయాలు ఉండేవని, నాలుగు నూర్ల దేవాలయాలు ఉన్న ఊరు కాస్త నగునూరుగా స్థిరపడిందని చరిత్ర చెబుతోంది. గ్రామం వెలుపల అతిసుందరమైన పెద్ద నాగశిల్పం ఉంది. హైదరాబాద్‌కు చెందిన కాసుగంటి నారాయణరావు ట్రస్టు ఆధ్వర్యంలో రూ.3 కోట్లతో పురాతన ఆలయాల పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి.


దక్షిణకాశీ.. వేములవాడ

కరీంనగర్ జిల్లా కేంద్రం నుంచి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఆదాయంలో తిరుపతి తర్వాత రెండోది. దక్షిణకాశీగా కీర్తిగాంచిన ఈ ఆలయాన్ని కళ్యాణి చాళుక్య వంశీయుడైన ఆరో విక్రమాదిత్యుడు వెయ్యేళ్ల క్రితం నిర్మించాడని శాసనాలు చెబుతున్నాయి. కోడె మొక్కు ఆచారం ఇక్కడ తప్ప రాష్ట్రంలో మరెక్కడా లేదు. మతసామరస్యానికి ప్రతీకగా దర్గాతోపాటు జైన దేవాలయాలు ఇక్కడ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

కోర్కెలు తీర్చే అంజన్న.. కొండగట్టు

మల్యాల మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు. కరీంనగర్‌కు 35 కిలోమీటర్ల దూరంలో ఉంది. 300 ఏళ్ల కింద ఈ ఆలయం నిర్మించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. ఇప్పుడున్న గుడి మాత్రం 160 ఏళ్ల కింద కృష్ణారావు దేశ్‌ముఖ్ నిర్మించారు. భక్తుల కోర్కెలు తీర్చే దేవునిగా ఆంజనేయస్వామి పేరు పొందారు. కొండల రాయుని కోట, గుహలు, బొజ్జ పోతన, సీతమ్మవారి కన్నీటి గుంటలు చూడదగినవి.

సైఫన్.. నాగులపేట



కోరుట్లకు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాగులపేట సైఫన్ ఆసియా ఖండంలోనే అరుదైన నిర్మాణంగా కీర్తిగాంచింది. భూగర్భంలోకి కాలువలోని నీరు మాయమై, వాగు దాటాక తిరిగి ప్రత్యక్షమవుతుంది. కింద కాలువ, పైన వాగు ఉండటం ఈ సైఫన్ ప్రత్యేకత.

వందేళ్ల నాటి ఎలగందుల ఖిల్లా

కాకతీయులు, బహమనీలు, కుతుబ్‌షాహీలు, మొగలులు, అసఫ్‌జాహీలకు రాజధానిగా విలసిల్లిన ఎలగందుల కరీంనగర్‌కు 15 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడి కోట కొండపై మసీదు ఉంది. దాని మీనార్ ఒకటి కదిపితే కదులుతుందని అంటారు. లోపల బంగారు రంగు చిత్రాలు చూపరులను ఆకర్షిస్తాయి.

బౌద్ధ స్తూపం.. ధూళికట్ట

ఎలిగేడు మండలంలోని ధూళికట్ట గ్రామం కరీంనగర్‌కు 28 కిలోమీటర్ల దూరంలో ఉంది. 1975 నుంచి 77 వరకు జరిపిన తవ్వకాల్లో నాటి కోట, బౌద్ధ స్తూపం బయటపడ్డాయి. కోట ముఖద్వారం వద్ద రాగి నాణేలు, మట్టి బొమ్మలు దొరికాయి.

శాతవాహనుల రాజధాని.. కోటిలింగాల

శాతవాహనుల రాజధాని కోటిలింగాల. వెల్గటూర్ మండలానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలో ఎక్కడ చూసినా శివలింగాలు, శిల్పకళా ఖండాలు, ఖండాల ఖండికలు కనిపిస్తుంటాయి. పురావస్తు శాఖవారు జరిపిన తవ్వకాల్లో శాతవాహనుల హయాంలోని నాణేలు, ఇతర స్మారక చిహ్నాలు వెలుగుచూశాయి. ఇక్కడి గోదావరినది నడి ఒడ్డున శ్రీకోటేశ్వరస్వామి ఆలయం ఉంది.

త్రివేణి సంగమ క్షేత్రం.. కాళేశ్వరం



కరీంనగర్‌కు 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాళేశ్వరం.. శ్రీశైలం, ద్రాక్షారామం అంతటి విశిష్టమైంది. గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదులు సంగమించే చోటిది. ప్రధాన ఆలయంలో కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి లింగాలు ఒకే పానవట్టంపై ఉండటం విశేషం. ఇక్కడి లింగంపైన గల నాసికలో ద్రవం పోస్తే త్రివేణి సంగమంలో కలుస్తుందని ప్రతీతి. ప్రధాన ఆలయానికి కిలోమీటర్ దూరంలో ముక్తీశ్వరాలయం ఉంది. దీని చుట్టూ ఉన్న చిన్నచిన్న రాళ్లలో నుంచి విభూది రాలడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

నృసింహుని క్షేత్రం.. ధర్మపురి

కరీంనగర్‌కు ఉత్తరాన 70 కిలోమీటర్ల దూరంలో ధర్మపురి నృసింహుని క్షేత్రం ఉంది. అర్ధాయుష్కుడైన కుమారుడి కోసం బలివర్మ మహారాజు దేవతాయాగం చేసి, విజయం సాధించడం, ప్రజలు ధర్మబద్ధంగా జీవించడం కారణంగా ధర్మపురిగా వాసికెక్కింది. పద్మాసనంలో లక్ష్మీ సమేతుడై వెలసిన నరసింహస్వామితోపాటు, రామలింగేశ్వరాలయం పక్కపక్కనే ఉండి శైవ, వైష్ణవ సమ్మేళనానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

వీరభద్రస్వామి.. కొత్తకొండ

భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ మీసాల వీరభద్రస్వామి దేవస్థానం అతి పురాతనమైంది. కాకతీయ రుద్రేశ్వరుని కాలం క్రీ.శ. 1410లో మల్లికార్జున పండితుని మనవడైన కేదారిచే ఆలయ నిర్మాణం జరిగింది. ఏటా సంక్రాంతికి జరిగే జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు.



రాజ భవనాలు.. రామగిరి ఖిల్లా

పెద్దపల్లికి 20 కిలోమీటర్ల దూరంలో గోదావరినదీ తీరాన శత్రుదుర్భేద్యమైన రామగిరి ఖిల్లా ఉంది. ఇక్కడి కోటలో సీతారామలక్ష్మణులు కొంతకాలం నివసించి చాతుర్మాస్య వ్రతం ఆచరించినట్లు స్థానికులు చెప్పుకుంటారు. కోట లోపల గల అనేక రాజ భవనాలు ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నాయి. ఇక్కడి ప్రకృతి సౌందర్యానికి ఆకర్షితుడైన ఔరంగజేబు దీన్ని ఆరామ్ గిరి అని పిలిచారంటారు.

మరికొన్ని ఆలయాలు..

సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో దుబ్బ రాజేశ్వరస్వామి, ఓదెల మల్లికార్జునస్వామి, ఇల్లంతకుంట మండలంలోని జంగంపల్లి శ్రీరామలింగేశ్వర స్వామి, గంగాధర మండలంలోని నందగిరి లక్ష్మీనర్సింహస్వామి, రాయికల్‌లోని కేశవనాథ పంచముఖ లింగేశ్వర త్రికూట ఆలయాలు, కోరుట్ల మండలంలోని నాగులపేట సైఫన్, మొలంగూరు ఖిల్లా సందర్శించదగినవి.

సైనిక స్థావరం.. జగిత్యాల ఖిల్లా

కరీంనగర్‌కు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న జగిత్యాల ఖిల్లాను జాఫరుద్దౌలా హయాంలో ఫ్రెంచ్ ఇంజినీర్లు నిర్మించారు. 20 ఎకరాల విస్తర్ణంలో పూర్తిగా రాతితో నిర్మించిన ఈ ఖిల్లా నాడు సైనిక స్థావరంగా ఉండేది. ఇప్పటికీ చెక్కు చెదరకుండా చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తోంది.

పురావస్తు ప్రదర్శన శాల

కరీంనగర్ బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న పురావస్తు ప్రదర్శన శాలను 1964లో నెలకొల్పి, 1984లో ఆధునీకరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తవ్వకాల్లో వెలుగుచూసిన శాతవాహనులు, కాకతీయులు, అసఫ్‌జాహీల చిహ్నాలు, నాణేలు, స్టాంపులు, యుద్ధ సామగ్రి, పుణ్యక్షేత్రాల అవశేషాలను ఇక్కడ ఉంచారు.

మంత్రపురి.. మంథని

అనాదిగా వైదిక సంస్కృతి వైభవాన్ని పరిరక్షిస్తున్న మంత్రపురి ప్రస్తుతం మంథనిగా పిలువబడుతోంది. కరీంనగర్‌కు 70 కిలోమీటర్ల దూరంలో గోదా వరి నదీతీరాన వెలసిన గౌతమేశ్వరాలయంలోని బ్రాహ్మణోత్తములు వేదాధ్యయనంలో మేటిగా నిలిచారు. అప్పట్లో మంథనికి వాస్తు అక్కరలేకుండా నాలుగు దిక్కులా 4 శివలింగాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ ప్రాంతం వాటిని దాటి, విస్తరించింది.

రామాలయం.. ఇల్లందకుంట



హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని ఇల్లందకుంట మండల కేంద్రంలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం ఉంది. దండకారణ్యంలో వనవాసం చేస్తున్న సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రుడు ఈ ప్రాంతానికి చేరుకున్నారని, దశరథుని మరణవార్త తెలిసి ఇల్లంద గింజలతో తర్పణం వదిలారని ప్రతీతి. నల్ల గొండ జిల్లాకు చెందిన రాఘవరెడ్డి ఈ దేవాలయాన్ని నిర్మించారని చరిత్ర చెబుతోంది.

ప్రేమ పేరిట యువతి మోసం

- యువకుడిని నమ్మించి, రూ.16 లక్షలు కాజేసిన వైనం
- తర్వాత ఆస్ట్రేలియాకు పరార్..
- కేసు నమోదు

తిమ్మాపూర్(మానకొండూర్): ప్రేమ పేరిట ఓ యువతి తిమ్మాపూర్‌కు చెందిన యువకుడిని మోసం చేసింది. రూ.16 లక్షలు తీసుకొని, పరారైంది. బాధితుడి తండ్రి, పోలీసుల వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన మాదన నాగరాజు యోగా నిమిత్తం ఈశా ఫౌండేషన్‌కు వెళ్లాడు. అక్కడే విశాఖపట్టణానికి చెందిన కమలసంధ్య ప్రియాంకతో పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ కొన్ని నెలలుగా ప్రేమించుకుంటున్నారు. ఇటీవల నాగరాజు ఆమెను ఇంటికి తీసుకువచ్చాడు. దీనికి అతని తండ్రి మల్లయ్య నిరాకరించాడు. దీంతో గ్రామంలోని ఓ ఇంట్లో కొన్ని రోజులు అద్దెకు ఉన్నారు. ఈ క్రమంలో నాగరాజు ఓ ఆస్పత్రిలో తన భాగస్వామ్యాన్ని రద్దు చేసుకోవడంతో రూ.16 లక్షలు వచ్చాయి. ప్రియాంక తెలివిగా ఆ మొత్తాన్ని తన బంధువుల ఖాతాలోకి పంపించుకుంది. తర్వాత ఆస్ట్రేలియాకు పరారైంది. మళ్లీ రూ.3 లక్షలు కావాలని అతన్ని కోరింది. అంతేకాకుండా, నీ తండ్రి పేరిట ఉన్న భూమిని నీ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకుంటే వచ్చి, పెళ్లి చేసుకుంటానని చెప్పింది. దీంతో డబ్బులు, భూ రిజిస్ట్రేషన్ కోసం అతను తండ్రిపై ఒత్తిడి తీసుకువచ్చాడు. భరించలేకపోయిన మల్లయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రియురాలి మోసం, తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మనస్తాపానికి గురైన నాగరాజు ఇటీవల ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించి, చికిత్స అనంతరం ఇంటికి తీసుకువచ్చారు. శనివారం తండ్రీకొడుకు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు ప్రియాంకపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చేరాలు తెలిపారు.

బొలెరో ఢీకొని వ్యక్తి దుర్మరణం



సమ్మయ్య (ఫైల్)

జమ్మికుంట(హుజూరాబాద్)/ హుజూరాబాద్‌రూరల్: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీ సుల వివరాల ప్రకారం.. హుజూరా బాద్ మండలంలోని చెల్పూర్‌కు చెందిన మండల సమ్మయ్య(60) శనివారం సైకిల్‌పై శాలపల్లి ఇందిరానగర్ వెళ్లాడు. తిరిగి వస్తుండగా జమ్మికుంట నుంచి హుజూరాబాద్ వస్తున్న బొలెరో వాహనం ఢీకొట్టింది. సమ్మయ్య అక్కడికక్కడే మృతిచెందాడు.

వాహన యజమాని ఇంటి ఎదుట ధర్నా

సమ్మయ్యను ఢీకొన్న వాహనం జమ్మికుంట పట్టణంలోని ఓ ఐరన్ షాపు యాజమానికి చెందినది. దీంతో మృతుడి కుటుంబసభ్యులు, బంధువులు మృతదేహంతో అతని ఇంటి ఎదుట ధర్నాకు దిగారు. కానీ, యజమాని అప్పటికే తిరుపతి వెళ్లాడు. విషయం తెలిసి, బాధితులతో ఫోన్‌లో మాట్లాడాడు. పరిహారం ఇచ్చేందుకు ఒప్పందం చేసుకోవడంతో గొడవ సద్దుమణిగింది. మృతుడికి భార్య యాదక్క, నలుగురు కుమారులు ఉన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజూరాబాద్ టౌన్ సీఐ రమేశ్, జమ్మికుంట ఎస్సై రాజేశ్, ఇల్లందకుంట ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.



ధర్నా చేస్తున్న కుటుంబసభ్యులు, బంధువులు



పుట్టమన్ను తీసుకొస్తున్న భక్తులు

బద్దిపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కొత్తపల్లి మండలం బద్దిపల్లిలో శ్రీ అలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ప్రాభోధికః, విష్వక్సేనవిధిః, వాసుదేవ పుణ్యాహవాచనవిధిః, అవకురారోహణం, అమ్మవార్ల ఎదుర్కోలు మహోత్సవం, శ్రీవ్యూహ హోమం, సర్వదేవతా ఆహ్వానం, సర్వదైవికహోమం బలిహరణం, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు తిరుపతి, మాజీ సర్పంచ్ మంగళారపు కొమురయ్య, గ్రామస్తులు ఉప్పు రాజశేఖర్, ఉప్పు శ్రీనివాస్, కోదూరి పర్శురాంగౌడ్ తో పాటు భక్తులు పాల్గొన్నారు. – కొత్తపల్లి

వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి

నగరంలోని అశోక్‌నగర్‌లో గల శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం అభిషేకం, వాసవి హోమం, అష్టోత్తర శత వాసవి పారాయణం, డోలోత్సవం జరిపారు. ఆలయం నుంచి ప్రకాశం గంజ్ వరకు రథయాత్ర జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, కోశాధికారి బొల్లం శ్రీనివాస్, సంకష్ట కన్వీనర్ రాచమల్ల భద్రయ్య, సేవా కార్యక్రమ కన్వీనర్ తాటిపెల్లి సుభాష్, కార్యదర్శి నార్ల శ్రీనివాస్, తొడుపునూరి దశరథం, ఆలయ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. – కరీంనగర్‌కల్చరల్



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

క్లుప్తంగా

గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదివించండి

సప్తగిరికాలనీ(కరీంనగర్): జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో తమ పిల్లలను చదివించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సీహెచ్.జనార్దన్‌రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుర్తింపు పొందని పాఠశాలలో చదివిస్తే ఏమైనా సమస్యలు తలెత్తితే జిల్లా విద్యాశాఖ నుంచి ఎలాంటి బాధ్యత వహించదని, ప్రభుత్వ పరంగా కూడా ఎలాంటి చర్యలు ఉండవని తెలిపారు.

'డీఈఓను విధుల నుంచి తొలగించాలి'

సప్తగిరికాలనీ(కరీంనగర్): అవినీతి అక్రమాలకు కేరాఫ్‌గా మారిన జిల్లా విద్యాధికారి సీహెచ్.జనార్దన్‌రావుపై సమగ్ర విచారణ చేపట్టి విధుల నుంచి తొలగించాలని సీపీఐ (ఎంఎల్) పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ శనివారం ఒక ప్రకటనలో కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కులాన్ని బట్టి రూల్స్, మనిషిని బట్టి పనిష్మెంట్, వారి సర్వీస్ వివరాలు గోప్యంగా ఉంచడం, బహిర్గతం చేయకుండా దీని వెనుక ఉన్న ఉన్నత విద్యాధికారులపై కూడా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలపై పర్యవేక్షణ చేయకుండా తొత్తుగా మారిన డీఈఓపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలపై తనకు ఇష్టం వచ్చినట్టు రూల్స్ పక్కనపెట్టి బదిలీలు చేయడం, పంపించడంపై కూడా విచారణ చేపట్టాలని కోరారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

సప్తగిరికాలనీ(కరీంనగర్): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. విద్యా సంవత్సరం చివరి దశకు వచ్చినా ఫీజు రీయింబర్స్‌మెంట్ అందలేదని, 2022 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు జిల్లా బీసీ సంక్షేమ శాఖలోనే రూ.114కోట్ల బకాయిలు పేరుకు పోయాయని తెలిపారు. కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు.

కేసులు ఉపసంహరించండి

సప్తగిరికాలనీ(కరీంనగర్): తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యమకాలంలో అన్ని వర్గాల ప్రజలపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని కోరుతూ టీపీసీసీ సీనియర్ వైస్ చైర్మన్ వెన్న రాజమల్లయ్య శనివారం సీఎం రేవంత్‌రెడ్డికి సచివాలయం ద్వారా వినతిపత్రం అందజేశారు. అన్ని విశ్వవిద్యాలయాల్లో ఫెలోషిప్స్ స్కీంను పీజీ, ఎంఫిల్, పీహెచ్‌డీ విద్యార్థులకు మంజూరు చేయాలని అన్నారు. జూన్ 2న 10వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా కేసులను ఉపసంహరించుకోవడంతో పాటు సోనియా గాంధీ పేరుతో ఫెలోషిప్స్ స్కీంను ప్రారంబించాలని కోరారు.



ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

నగరంలోని వావిలాలపల్లిలో అల్ఫోర్స్, వివేకానంద కళాశాలల విద్యార్థులు నిత్యం తిరిగే ప్రాంతంలో మూలమలుపు వద్ద ఉన్న విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉంది. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని మార్చాలని స్థానికులు కోరుతున్నారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, కరీంనగర్

వేసవిలో 'చల్లని' సేవ

• దాహార్తిని తీర్చుతున్న ఉద్యోగ సంఘాలు • 12ఏళ్లుగా నిర్వహణ

కరీంనగర్ అర్బన్: విధుల నిర్వహణే కాదు సేవలోనూ తమకు తామే సాటని చాటుతున్నారీ ఉద్యోగులు. నిత్యం పని ఒత్తిడిలో విరామం లేకుండా ఉన్నా సేవాభావాన్ని చాటుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వేసవి వచ్చిందంటే ఖరీదయ్యే నీటిని ఉచితంగా అందిస్తూ ఔదార్యాన్ని చాటుతున్నారు. నిండు వేసవిలో చల్లని నీరు అందజేస్తూ సామాన్య ప్రజలకు మేమున్నామని బాసటగా నిలుస్తున్నారు. నీరు కొనలేని నిస్సహాయులకు అండగా నిలుస్తున్నారు.



కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రం

పన్నెండేళ్లుగా చలివేంద్రం

నగరంలో ఏటా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దప్పిక తీరుస్తున్నారు టీఎన్జీవో, రెవెన్యూ ఉద్యోగులు. సదరు సంఘాల నేతలు 12 ఏళ్లుగా తాగునీరు అందిస్తున్నారు. పోలీస్ ఔట్‌పోస్టు విభాగం వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం కలెక్టర్‌తో ప్రారంభించడం అనవాయితీగా సాగుతోంది. పరిశుభ్రమైన నీటిని తెప్పించి చలివేంద్రం కొనసాగేలా రోజూ పర్యవేక్షిస్తున్నారు. కార్యవర్గాలు మారుతున్నా సంఘ సేవాభావం మాత్రం ఆగడం లేదు. కేంద్రం నిర్వహణకు ఇద్దరు రోజువారీ కూలీలను నియమించి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

చల్లచల్లగా

తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం(టీఎన్జీవో) ఆధ్వర్యంలో మజ్జిగ అందిస్తున్నారు. వడదెబ్బ మరణాలు సంభవిస్తుండటంతో దిగువ తరగతి వర్గాల ప్రాణాలను ఈ నిర్ణయం తీసుకున్నారు. రెండో పట్టణ సమీపంలోని టీఎన్జీవో భవన్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశాయి. గతంలో ప్రజావాణికి వచ్చే బాధితులతో పాటు వివిధ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు మజ్జిగను అందించారు. కాగా ఈసారి



టీఎన్జీవో భవన్ వద్ద..

ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగుల కోసం మజ్జిగను అందించాలని నిర్ణయించారు. తాగునీటితో పాటు మజ్జిగ అందించి మనసున్న సంఘంగా సేవలందిస్తున్నారు.

ప్రతి వేసవిలో నిర్వహిస్తాం



ప్రతి వేసవిలో మా సంఘం చలివేంద్రాన్ని నిర్వహిస్తోంది. నగరంలోని కార్యాలయం వద్ద, కలెక్టరేట్‌లో సేవలు కొనసాగిస్తున్నం. మా సంఘం ఉన్నంత వరకు ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతాం.– దారం శ్రీనివాస్‌రెడ్డి, టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు

వందల మంది దాహార్తిని తీరుస్తూ..



కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణికి ఇతర పనులకు రోజూ వందల మంది ప్రజలు వస్తుంటారు. బయట దుకాణాల్లో నీటిని కొనుక్కుని తాగుతుండటం చూస్తూనే ఉన్నాం. కనీస తాగునీరు అందించాలనే ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాం.

– పెద్ది విజయ్‌కుమార్, ట్రెసా జిల్లా నేత

ప్రజలకు ఏదో రకంగా ఉపయోగపడాలని..



కనీస అవసరమైన తాగునీరు కూడా వ్యాపారంగా మారడం ఆందోళనకర పరిణామం. గతంలో బాటసారులకు నీటిని ఉచితంగా అందించేవారు. ఇళ్ల ముందు నీటిని ఉంచేవారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. అందువల్ల వాహనదారులు, కార్యాలయాలకు వచ్చే ప్రజలకు చల్లని తాగునీటిని అందిస్తున్నం.

– కోట రామస్వామి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు

మానవ సేవే.. మాధవ సేవ



మనిషి మనుగడకు తాగునీరే ప్రధాన వనరు. దాహమని అడిగితే ఒకప్పుడు సేవాభావంతో నీటిని ఇచ్చేవారు. క్రమేణా తాగునీరు వ్యాపారంగా మారింది. వేసవికాలంలో మరింత ఎక్కువగా సాగుతోంది. ఈనేపథ్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు అందిస్తున్నం. – గడ్డం సుధాకర్, కలెక్టరేట్ ఏవో

నేటి నుంచి జీల్గుల మల్లికార్జునస్వామి ఉత్సవాలు

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం గోపాల్‌పూర్‌లో ఆదివారం నుంచి శ్రీ జీల్గుల మల్లికార్జునస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సాయిని మధు, కార్యదర్శి గోనె ఎల్లారెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం 5గంటలకు గ్రామస్తులు ఎడ్లబండ్లతో ఆలయం వద్దకు ఊరేగింపుగా తరలివెళ్తారని వివరించారు. ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో రాత్రి పుట్టబంగారం తీసుకొచ్చి పట్నం వేసి మల్లిఖార్జునస్వామి కల్యాణం నిర్వహిస్తారని తెలిపారు. సోమవారం నాగవెల్లి పట్నం వేసిన అనంతరం మహిళలు బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి మొక్కులు చెల్లించడంతో ఉత్సవాలు ముగుస్తాయని అన్నారు.



ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం

ఏషియన్ పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం

కరీంనగర్‌స్పోర్ట్స్: హాంకాంగ్‌లో ఈనెల 6 నుంచి 11 వరకు జరిగిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొన్న జిల్లాకు చెందిన తుడి సిరిచందన ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించి జాతీయ పతాకాన్ని ఎగురవేసింది. 52 కేజీల విభాగంలో పోటీ అత్యధిక స్కోర్ సాధించి గోల్‌మెడల్ అందుకుంది. ఈ సందర్భంగా శనివారం సిరిచందనకు సహకారం అందించిన కరీంనగర్‌లోని ద్వారకామయి మల్టీస్పెషలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వంశీకృష్ణరావు శాలువాతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని సూచించారు. కోచ్ మల్లేశ్, రాజమహేందర్, రాజేశ్, వినీత్ మోహన్, రాజేశ్‌రెడ్డి, శ్రావణ్, శ్రీకాంత్‌లు అభినందించారు.



సిరి చందనను సన్మానిస్తున్న వంశీకృష్ణారావు

ఎప్‌సెట్ ఫలితాల్లో 'శ్రీచైతన్య' విజయకేతనం

సప్తగిరికాలనీ(కరీంనగర్): టీఎస్ ఎప్‌సెట్ 2024 ఫలితాల్లో కరీంనగర్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్లు విద్యాసంస్థల చైర్మన్ రమేశ్ రెడ్డి తెలిపారు. కళాశాలకు చెందిన అభిరామ్ 206 ర్యాంక్ సాధించగా ధనుష్‌కుమార్ 566, మణిదీప్ రెడ్డి 751 ర్యాంక్‌లను కైవసం చేసుకున్నారని అన్నారు. అదే విధంగా ఇంజినీరింగ్, అగ్రికల్చర్‌లో 22 మంది విద్యార్థులు 10 వేల లోపు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. కళాశాల నుంచి 80 శాతం మంది విద్యార్థులు టీఎస్ ఎప్‌సెట్ 2024 లో క్వాలీఫై అయ్యారన్నారు. ఈ సందర్భంగా శనివారం అత్యుత్తమ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాకృష్ణ, మోహన్‌రావు, ఏజీయం శ్రీనివాస్‌తో పాటు అధ్యాపకులు తదితరులు అభినందించారు.



ధనుష్ కుమార్

స్తంభం పడిపోతున్నా.. పట్టించుకోరా..?

కరీంనగర్ మండలం చామనపల్లి 9వ వార్డు పరిధిలో 15రోజుల క్రితం ఈదురుగాలులకు విద్యుత్‌స్తంభం ఒరిగిపోవడంతో సిబ్బంది తాత్కాలికంగా స్తంభానికి నిచ్చెన అడ్డుగా పెట్టి తాడును కట్టారు. సర్వీసు వైరు లూజుగా మారి గ్రామస్తుల చేతికి అందే ఎత్తులో ప్రమాదకరంగా మారింది. గాలులకు ఎప్పుడు విరిగిపడిపోతుందోనని స్థానికులు ప్రాణాలను అరచేతితో పెట్టుకుని ఈ దారి వెంట వెళ్తున్నారు. విద్యుత్ స్తంభాన్ని సరి చేయాలంటూ స్థానికులు పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే విద్యుత్ స్తంభాన్ని సరి చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

– కరీంనగర్‌రూరల్



తడిసిన వడ్లన్నీ కొనాల్సిందే



వరిధాన్యాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు



చింతకుంటలో ధాన్యం పరిశీలిస్తున్న ప్రవీణ్‌రావు

కరీంనగర్‌టౌన్: అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనాల్సిందేనని బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి జాడి బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను బీజేపీ నాయకులతో కలిసి సందర్శించారు. 20 రోజుల నుంచి రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన వరిధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అకాల వర్షాలతో తేమశాతం వచ్చినా మళ్లీ వర్షాలు పడడంతో తేమశాతం కోసం మళ్లీ మళ్లీ వడ్లను ఆరబోసే పరిస్థితి వచ్చిందన్నారు. వరి ధాన్యం తేమశాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేస్తే రైతులకు నష్టం జరిగి ఉండేది కాదని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టోపోతున్నారని, వరి ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జొన్నకూటి సుధాకర్, కొమ్మెర రవీందర్‌రెడ్డి, వొడ్నాల కోటేశ్వర్, గోదారి నరేశ్, చిగురు శ్రీకాంత్, సాగర్, రావుల భాస్కరచారి తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి

కొత్తపల్లి: అకాల వర్షాలతో తడిసిన వరిధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు డిమాండ్ చేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పిలుపుమేరకు కొత్తపల్లి మండలంలో వరిధాన్యం కేంద్రాలను శనివారం బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ వడ్ల కొనుగోలు మీద లేదని మండిపడ్డారు. పంటకు బోనస్ ప్రకటిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. ఎకరాకు రూ.14 వేల చొప్పున వెంటనే బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. మండల నాయకులు రతన్ కుమార్, అనిల్, రేణు, ప్రశాంత్, అనిల్, మహేశ్, ప్రతాప్, ఆనందచారి, మల్లారెడ్డి, శ్రీనివాస్, సదానందం, తిరుపతి, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కొత్తపల్లిలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కౌన్సిలర్ వాసాల రమేశ్, శేఖర్, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కరీంనగర్‌క్రైం: మద్యానికి బానిసైన వ్యక్తి మద్యంలో పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతిచెందాడు. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని కాపువాడకు చెందిన మంద నరేశ్(38) హమాలీ పనిచేసుకుంటున్నాడు. 10 ఏళ్ల క్రితం వివాహమై విడాకులు అయ్యాయి. అప్పటి నుంచి మద్యానికి బానిసయ్యాడు. ఇతనికి నత్తి ఉన్న కారణంగా పెళ్లి సంబంధాలు రాలేదు. పెళ్లి కాలేదన్న మనోవేదనతో పాటు తన తల్లి ఆరోగ్యం బాగా ఉండడం లేదని బాధపడుతూ ఈనెల 4న మద్యంలో పురుగుల మందు కలుపుకొని తాగాడు. అతడి కళ్లు పసుపు పచ్చగా మారడంతో తన తండ్రి భూమయ్య అడుగగా మద్యంలో పురుగుల మందు కలిపి తాగానని చెప్పడంతో వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం కోసం వివిధ ఆసుపత్రులు తిరిగి చివరకు హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. ఈ విషయంపై మృతుడి తండ్రి భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కరీంనగర్‌కల్చరల్: రెండు రోజులుగా రాష్ట్రంలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా కార్యదర్శి పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. మార్కెట్ యార్డు, ఐకేపీ కేంద్రాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని, పండ్ల తోటలు మామిడి, సపోటా, బొప్పాయి ఈదురుగాలులకు నేలమట్టమై తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. అధికారులు సమగ్ర దర్యాప్తు చేసి ప్రభుత్వానికి అంచనాలు అందించాలని కోరారు. సన్న రకం, దొడ్డు రకం అని తేడా లేకుండా రూ.500 బోనసును వెంటనే అందజేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

పంచాయతీ కార్మికుడికి గాయం

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం బొమ్మకల్‌లో శనివారం విద్యుత్ తీగెలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలను తొలగిస్తుండగా పంచాయతీ కార్మికుడు ర్యాకం శంకర్ ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..వీధి లైట్లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలను శంకర్ కొడుతున్న క్రమంలో చెట్టుపై నుంచి జారి కిందపడ్డాడు. వెంటనే శంకర్‌ను చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. శంకర్‌కు ఎడమ చేయి విరగడంతో వైద్యులు కట్టు కట్టారు.

కాలుష్య నియంత్రణపై అవగాహన

జమ్మికుంట: మండలంలోని మడిపల్లి గ్రామంలో రైతు ప్రగతి ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంస్థ, కేవీకే ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని కాలుష్య నియంత్రణపై రైతులకు శనివారం అవగాహన కల్పించారు. జీవవైవిద్యం, ప్రకృతిని ఎలా కాపాడుకోవాలో వివరించారు. అనంతరం రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జమ్మికుంట రైతు ప్రగతి సీఈవో సాగర్, ఎఫ్‌పీవో ఇన్‌చార్జి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



మడిపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న రైతులు

వ్యానును ఢీకొన్న కారు

శంకరపట్నం: కేశవపట్నం శివారు స్పీడ్ బ్రేకర్ సమీపంలో శనివారం వ్యానును కారు ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న కరీంనగర్ పట్టణ ప్లానింగ్ అధికారి కిరణ్‌కుమార్, ఆయన కుటుంబ సభ్యులు క్షేమంగా బయటపడ్డారు. కరీంనగర్ నుంచి సొంత గ్రామమైన వీణవంక మండలం కనపర్తి గ్రామానికి కిరణ్‌కుమార్ కుటుంబ సభ్యులతో కారులో బయలుదేరాడు. మార్గమధ్యలో కేశవపట్నం శివారులో స్పీడ్ బ్రేకర్ వద్ద ముందు వెళ్తున్న వ్యాన్ డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. వెనక వస్తున్న కిరణ్ అప్రమత్తమై బ్రేకులు వేసినా కారు వ్యానును ఢీకొట్టి ముందు భాగం స్వల్పంగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాకుండా క్షేమంగా బయటపడ్డారు.

బుద్ధ జయంతిని విజయవంతం చేయాలి

కరీంనగర్‌కల్చరల్: రేకుర్తిలోని కంటి ఆస్పత్రి సమీపంలో గల బుద్ధ విహార్‌లో ఈనెల 23న నిర్వహించే బుద్ధుని 2568వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని బుద్ధ జయంతోత్సవ కమిటీ చైర్మన్ లక్షణబోధ ముల్కల, ప్రధాన కార్యదర్శి దుర్గం మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు, మేధావులు, బౌద్ధ అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

కుట్టు శిక్షణ ప్రారంభం

శంకరపట్నం: మండల కేంద్రంలో శనివారం డీఆర్డీఏ, బీపీఎం రవీందర్ స్వశక్తి మహిళల కోసం శనివారం కుట్టుశిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్‌లు కుట్టేందుకు సరిపడా క్లాత్, సరుకులు అందించారు.

సిట్ దర్యాప్తు ముమ్మరం

- దాడులు జరిగిన తీరు, పోలీసులు చేపట్టిన చర్యలపై సమీక్ష
- డీజీపీతో సిట్ చీఫ్ బ్రిజ్‌లాల్ భేటీ
- అనంతరం సిట్ బృందాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- సస్పెండ్ అయినా అనంతపురంలో ఆ అధికారిదే హవా!
- పరోక్షంగా ఆయన ఆధ్వర్యంలోనే రికార్డుల రూపకల్పన!
- రేపు ఈసీకి ప్రాథమిక నివేదిక సమర్పించనున్న సిట్
- పూర్తి స్థాయి విచారణకు గడువు కోరే అవకాశం

దాడులు, దౌర్జన్యాలపై సిట్ విచారణ

అనంతపురం, పల్నాడు, తిరుపతి జిల్లాలకు సిట్ బృందాలు


తాడిపత్రిలో టీడీపీ నాయకుడి ఇంటి వద్ద విచారణ జరుపుతున్న సిట్ అధికారులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పోలింగ్ అనంతరం హింసాత్మక సంఘటనలపై కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) రంగంలోకి దిగింది. పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో దాడులు, అల్లర్ల పూర్వాపరాలు విచారిస్తూ ఆ ఘటనలపై కేసులు నమోదు చేసిన తీరును విశ్లేషిస్తోంది. ఎన్నికల ముందు టీడీపీ, బీజేపీ ఒత్తిడితో ఈసీ హడావుడిగా డీఐజీలు, ఎస్పీలు, ఇతర పోలీసు అధికారులను బదిలీ చేసిన పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లోనే పోలింగ్ రోజున, అనంతరం భారీగా విధ్వంసకాండ చెలరేగడం తెలిసిందే. వీటిపై ఏర్పాటైన సిట్‌కు నేతృత్వం వహిస్తున్న అదనపు డీజీ వినీత్ బ్రిజ్‌లాల్ తమ అధికారులను మూడు బృందాలుగా విభజించి శనివారం ఉదయానికే పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాలకు పంపారు. మరోవైపు ఆయన డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో శనివారం సమావేశమై సిట్ కార్యాచరణ గురించి చర్చించారు. అనంతరం ఆ మూడు జిల్లాల్లో విచారణ చేపట్టిన పోలీసు అధికారుల బృందాలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏఏ అంశాలపై దృష్టి సారించాలనే అంశాన్ని వారికి స్పష్టం చేశారు. దాంతో పల్నాడు, అనంతపురం జిల్లాల్లో దాడులు సంభవించిన ప్రాంతాల్లో సిట్ సభ్యులు పర్యటించారు. గురజాల, మాచర్ల, నరసారావుపేట, సత్తెనపల్లి, తాడిపత్రి పోలీసు స్టేషన్లలో పోలీసు అధికారులను విచారించారు. దాడులు సంభవించిన తీరు, సమాచారం అందిన వెంటనే పోలీసు అధికారులు స్పందించిన తీరు, నమోదు చేసిన కేసులు, అందులో పేర్కొన్న సెక్షన్లు తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించారు. ఎఫ్ఐఆర్ కాపీలు, కేసు ఫైళ్లు, దాడులకు సంబంధించిన వీడియో రికార్డింగులను పరిశీలించారు. దాడుల తీవ్రతను అంచనా వేసి, ఆ మేరకు తగిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారా.. లేక తూతూ మంత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులిపేసుకున్నారా.. అనే కోణాల్లో కూడా విచారణ కొనసాగిస్తున్నారు.

దాదాపు అన్నీ నాన్‌బెయిలబుల్ సెక్షన్లే

ఆయా జిల్లాల్లో జరిగిన దాదాపు అన్ని సంఘటనల్లోనూ హత్యాయత్నం, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల ధ్వంసం, ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించడం తదితర నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్టు సిట్ బృందాలు గుర్తించినట్టు సమాచారం. 144 సెక్షన్ అమలులో ఉన్నా సరే అంత మంది ఎలా గుమిగూడగలిగారు? మాచర్ల నియోజకవర్గంలో పక్కా పన్నాగంతో దారి కాచి మరీ ఎలా దాడులు చేయగలిగారు? ఎలా వెంటపడి తరమగలిగారు? తాడిపత్రిలో వందలాది మంది ఒకేసారి వచ్చి ఎలా రాళ్ల దాడి చేయగలిగారు..? అనే కోణాల్లో సిట్ అధికారులు విచారిస్తున్నట్టు సమాచారం. సత్తెనపల్లి, గురజాల నియోజకవర్గాల్లో దాడుల బాధితులు రాత్రంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గుడిలో ఆశ్రయం పొందాల్సినంత పరిస్థితి ఎందుకు ఏర్పడింది.. దీనిపై పోలీసులకు సమాచారం ఉందా లేదా.. పోలీసులు ఆ బాధితులకు అండగా నిలబడేందుకు వెంటనే గుడి వద్దకు ఎందుకు వెళ్లలేకపోయారు.. అనే కోణాల్లో సిట్ అధికారులు విచారిస్తున్నట్టు తెలుస్తోంది. సమస్యాత్మక, అతి సమస్యాత్మకంగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల వద్ద ఈసీ మార్గదర్శకాల మేరకు బందోబస్తుపై సిట్ అధికారులు సమీక్షించారు. ఆ కేంద్రాల వద్ద తగినంతగా కేంద్ర బలగాలను మోహరించలేదనే విషయాన్ని సిట్ అధికారులు గుర్తించినట్టు సమాచారం. కాగా, ఎన్నికల సందర్భంగా హింసాత్మక సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందుగానే నేర చరిత్ర కలిగిన వారిపై చేపట్టిన చర్యల గురించి సిట్ అధికారులు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. పీడీ యాక్ట్ కింద కేసుల నమోదులో నిర్లక్ష్యంగా వ్యవహరించారా.. అనే కోణంలోనూ విచారిస్తున్నారు. దాడులు అరికట్టడంలో వైఫల్యం చెందారని ఈసీ సస్పెండ్ చేసిన, బదిలీ చేసిన అధికారులను కూడా సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. వారి వివరణను కూడా నమోదు చేస్తారు.

రేపు ప్రాథమిక నివేదిక

ఇంతటి సున్నితమైన అంశంపై కేవలం రెండు రోజుల్లోనే ప్రాథమిక నివేదిక సమర్పించాలని ఈసీ ఆదేశించడంతో సిట్‌కు సమయం చాలా తక్కువగా ఉంది. దాంతో సోమవారం ఉదయం తొలుత ప్రాథమిక నివేదికను ఈసీకి సమర్పించాలని భావిస్తోంది. దాడులు జరిగిన తీరు, వాటిపై పోలీసులు తీసుకున్న చర్యల గురించి ఈ ప్రాథమిక నివేదికలో పొందు పరచనుంది. పూర్తి స్థాయిలో విచారణకు మరింత సమయం కావాలని కోరే అవకాశాలున్నాయి. సిట్ ప్రాథమిక నివేదిక పరిశీలించిన అనంతరం ఈసీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

ఈసీ బదిలీ చేసినా ఆయనదే పెత్తనమా!?

హింసాత్మక సంఘటనలను కట్టడి చేయడంలో విఫలమయ్యారని ఈసీ బదిలీ చేసిన కొందరు ఉన్నతాధికారులు ఇంకా ఆ జిల్లాలో ప్రభావం చూపిస్తుండటం విస్మయ పరుస్తోంది. అనంతపురం జిల్లాల్లో ఈసీ సస్పెండ్ చేసిన ఓ అధికారే ప్రస్తుతం సిట్ దర్యాప్తు కోసం సమర్పించిన రికార్డుల వ్యవహారాలను పర్యవేక్షిస్తుండటం గమనార్హం. పోలీసు రికార్డుల విభాగంలో అత్యంత వివాదాస్పద డీఎస్పీ స్థాయి అధికారి అందుకు సహకరిస్తుండటం పోలీసుశాఖలో చర్చనీయాంశమైంది. దాడులను అరికట్టడంలో ఎవరైతే విఫలమయ్యారని ఈసీ భావించిందో.. ఆ అధికారి కనుసన్నల్లోనే సిట్ పరిశీలనకు అవసరమైన రికార్డులు సమర్పిస్తే పారదర్శకత, నిష్పాక్షికత ఎక్కడ ఉంటుందని అధికార వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. తాడిపత్రిలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాసంపై పోలీసులే దాడి చేయడం, ఆస్తులను ధ్వంసం చేయడం, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై విచక్షణారహితంగా విరుచుకుపడటం గమనార్హం. దీన్ని ఈసీ తీవ్రంగా పరిగణించి, అందుకు బాధ్యులైన అధికారిని బదిలీ చేసి.. సిట్ విచారణకు ఆదేశించింది. కాగా ఆ అధికారే సిట్ దర్యాప్తునకు అవసరమైన రికార్డులను పరోక్షంగా రూపొందిస్తుండటం విభ్రాంతి కలిగిస్తోంది. మరి దీనిపై సిట్, ఈసీ ఎలా స్పందిస్తాయన్నది చూడాలి. ఇదిలా ఉండగా సిట్ అధికారులు ఆదివారం తిరుపతిలో పర్యటించనున్నారు. అల్లర్లు సంభవించిన ప్రాంతాల్లో పర్యటిస్తారు. దాడులు చెలరేగినప్పుడు పోలీసులు తీసుకున్న చర్యలను సమీక్షిస్తారు.

ఎన్ని కేసులు.. ఎంత మంది అరెస్ట్?

నరసరావుపేట/రెంటచింతల/తాడిపత్రి: ఏసీబీ అదనపు ఎస్పీ సౌమ్యలత ఆధ్వర్యంలోని సిట్ బృందం శనివారం నరసరావుపేటలో పర్యటించింది. మధ్యాహ్నం మూడు గంటలకు నరసరావుపేట చేరుకున్న బృందం నేరుగా టూ టౌన్ పోలీసు స్టేషన్‌ను సందర్శించింది. ఆ స్టేషన్ పరిధిలో నమోదైన ఐదు కేసుల వివరాలను అధికారులు పరిశీలించారు. సీఐ భాస్కర్‌తో చర్చించారు. ఎవరెవరిపై కేసులు నమోదు చేశారు.. ఎవరిని అరెస్టు చేశారు.. దర్యాప్తు ఎంతవరకు వచ్చింది.. అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గృహంపై దాడిచేసి ఇద్దరిని గాయపర్చి మూడుకార్లు ధ్వంసంపై నమోదైన కేసు, బాలికోన్నత పాఠశాలలో ఏజెంట్లుగా కూర్చున్న వైఎస్సార్‌సీపీ నాయకులు గంటెనపాటి గాబ్రియేలు, గోపిరెడ్డి డ్రైవర్ హరిపై టీడీపీ అభ్యర్థి అరవిందబాబు, అతని అనుచరులు చేసిన దాడి కేసు, అరవిందబాబు కారుపై జరిగిన దాడి కేసు, మల్లమ్మసెంటర్‌లో బొలేరో వాహనాన్ని తగులబెట్టిన కేసు, రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలో పమిడిపాడు, దొండపాడు గ్రామాల్లో జరిగిన సంఘటనలపై నమోదైన కేసుల వివరాలను ఆయా స్టేషన్ పోలీసుల నుంచి సేకరించారు. రబ్బరు బుల్లెట్లతో ఎందుకు ఫైరింగ్ చేయాల్సి వచ్చిందో వివరణ తీసుకున్నట్లు తెలిసింది. కాగా, ఇద్దరు సిట్ బృందం అధికారులు శనివారం రాత్రి రెంటచింతల పోలీసు స్టేషన్‌కు వచ్చి రికార్డులను పరిశీలించారు. మండల పరిధిలోని తుమ్మకోట, రెంటచింతల, పాలువాయిగేటు, రెంటాల, జెట్టిపాలెం గ్రామాలలో చోటుచేసుకున్న పరిణామాల గురించి ఆరా తీశారు. ఆయా ఘటనల్లో నిందితులుగా ఉన్న వారు స్వచ్ఛందంగా లొంగిపోయి, గ్రామాలలో ప్రశాంత వాతావరణానికి సహకరించాలని అడిషనల్ ఎస్పీ రమణమూర్తి కోరారు. సిట్ బృందం తాడిపత్రిలో కూడా విచారించింది. ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, గుంటూరు రేంజ్ ఇన్‌స్పెక్టర్ వి.భూషణం, ఏసీబీ ఇన్‌స్పెక్టర్ జీఎల్ శ్రీనివాస్‌లు తాడిపత్రి పట్టణ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని కేసుల గురించి ఆరా తీశారు. డీఐజీ షిమోసీ వాజ్‌పాయ్‌తో మాట్లాడిన తర్వాత స్థానిక పోలీసులతో కలసి తాడిపత్రిలో అల్లర్లు జరిగిన ఓంశాంతి నగర్, టీడీపీ నేత సూర్యముని నివాసం, జూనియర్ కళాశాల మైదానం, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాసం, మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి నివాసం తదితర ప్రాంతాలను పరిశీలించారు.

ఎయిర్‌పోర్ట్‌లో సీఎం జగన్‌ను అడ్డుకునేందుకు కుట్ర

- గన్నవరం విమానాశ్రయంలో టీడీపీ సానుభూతిపరుడి అరెస్టు
- అమెరికా పౌరసత్వం కలిగిన డాక్టర్ లోకేశ్‌బాబుగా గుర్తింపు
- విదేశాలకు వెళ్తున్న సీఎంను అడ్డుకొనేందుకు వచ్చినట్లు విచారణలో వెల్లడి
- ఆయన సెల్‌ఫోన్‌లో సీఎం పర్యటన మెసేజ్‌లు కవరేజీ కోసం ఎల్లో మీడియాకు వినతి
- సీఎం జగన్ విదేశీ పర్యటనపై చానళ్లలో లోకేశ్‌బాబు వ్యతిరేక వ్యాఖ్యలు


పోలీసుల అదుపులో లోకేశ్‌బాబు

విమానాశ్రయం (గన్నవరం): విదేశీ పర్యటనకు వెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గన్నవరం విమానాశ్రయంలో అడ్డుకునేందుకు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడు కుట్ర పన్నడం కలకలం సృష్టించింది. శుక్రవారం రాత్రి సీఎం జగన్ విదేశీ పర్యటనకు బయల్దేరేముందు ఎయిర్‌పోర్టులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఆయన్ని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో కుట్ర విఫలమైంది. టీడీపీ సానుభూతిపరుడైన ఆయన్ని అమెరికా పౌరసత్వం కలిగిన గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వెంకటపాలెంకు చెందిన డాక్టర్ ఉయ్యూరు లోకేశ్‌బాబుగా పోలీసులు గుర్తించారు.

వివరాలిలా ఉన్నాయి.. లండన్ పర్యటనకు వెళ్లేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం రాత్రి గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు వస్తున్న సందర్భంగా పోలీసులు ముందస్తు భద్రత ఏర్పాట్లు చేపట్టారు. ఆ సమయంలో ఇంటర్నేషనల్ టెర్మినల్ పార్కింగ్ ఏరియాలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న డాక్టర్ ఉయ్యూరు లోకేష్‌బాబును గుర్తించారు. ఆయన సెల్‌ఫోన్ నుంచి సీఎం పర్యటనకు సంబంధించిన మెసేజ్‌లను పంపినట్లుగా పోలీసులు నిర్ధారించారు. ఈ విషయమై ఆయన్ని ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అదుపులోకి తీసుకుని గన్నవరం పోలీసు స్టేషన్‌కు తరలించారు. విదేశాలకు వెళ్తున్న సీఎంను విమానాశ్రయంలో అడ్డుకునేందుకు అతను వచ్చినట్లుగా పోలీసుల విచారణలో తేలింది. ఇటీవల ఎల్లో మీడియాకు చెందిన పలు ఛానళ్లలో జరిగిన చర్చల్లో కూడా లోకేశ్‌బాబు పాల్గొని సీఎం వైఎస్ జగన్ లండన్ పర్యటనపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పోలీసులు విచారిస్తున్న సమయంలో ఛాతీలో నొప్పిగా ఉందని చెప్ప డంతో ఆయన్ని విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వరప్రసాద్ తెలిపారు. ఆయనకు 41ఎ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.

టీడీపీ నేతలు, ఎల్లో మీడియాకు ముందస్తు సమాచారం

ఎయిర్‌పోర్ట్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాన్వాయ్‌ను అడ్డుకుంటున్నట్లుగా డాక్టర్ లోకేశ్‌బాబు ముందుగానే టీడీపీ నేతలకు, ఎల్లో మీడియా ప్రతినిధులకు సమాచారం ఇచ్చారు. సీఎం లండన్‌కు వెళ్లకుండా అడ్డుకునేందుకు టీడీపీ నేతలు కూడా ఎయిర్‌పోర్ట్‌కు రావాలని వాట్సాప్ గ్రూపులో సందేశాలు పంపించారు. ఈ సంఘటనను ఎల్లో మీడియా ప్రసారం చేయాలని ఆయన కోరినట్లు సమాచారం. టీడీపీ సానుభూతిపరుడైన లోకేశ్ బాబు ఎన్నికలకు ముందు స్వదేశానికి వచ్చినట్లు తెలిసింది. నిత్యం సోషల్ మీడియా, ఎల్లో మీడియా వేదికగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై ఆయన విషం కక్కుతున్నారు. ఇదిలా ఉండగా విజయవాడలో లోకేశ్‌బాబును టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఆ పార్టీకి చెందిన ఇతర నేతలు కలిశారు.

45 మంది ఉపాధ్యాయులకు షోకాజ్


డ్యూటీ సర్టిఫికెట్ కలిగిన టీచర్‌కు నోటీసు

- విధులు నిర్వహించిన వారికి సైతం నోటీసులు
- విమర్శలకు తావిస్తున్న అధికారుల తీరు


ఉపాధ్యాయులకు జారీ చేసిన నోటీసు

ఆదిలాబాద్‌టౌన్: ఎన్నికల్లో విధులు నిర్వహించిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం విమర్శలకు తావిస్తోంది. ఈ నెల 13న నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల విధులకు గైర్హాజరయ్యారని పేర్కొంటూ ఐటీడీఏ పీవో, బోథ్ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఖుష్బూ గుప్తా 45 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆదిలాబాద్ రూరల్‌లో ఆరుగురు, ఆదిలాబాద్ అర్బన్‌లో ఏడుగురు, తలమడుగులో ముగ్గురు, గుడిహత్నూర్‌లో ఐదుగురు, బేలలో ముగ్గురు, బోథ్‌లో ఎనిమిది మంది, ఇంద్రవెల్లిలో ఐదుగురు, భీంపూర్‌లో ఇద్దరు, తాంసిలో ఒకరు, ఇచ్చోడలో ఒకరు, ఉట్నూర్‌లో ఒకరు చొప్పున 45 మందికి నోటీసులిచ్చారు. ఇందులో 43 మంది డీఈవో పరిధిలోని ఉపాధ్యాయులుండగా ఇద్దరు ఐటీడీఏ ఉపాధ్యాయులున్నారు. అయితే వీరిలో చాలామంది బోథ్ నియోజకవర్గ పరిధిలోని తమకు కేటాయించిన వివిధ పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించారు. అయితే కొంతమంది సకాలంలో రిపోర్టు చేయకపోవడం, రిజిస్టర్‌లో సంతకాలు చేయకపోవడంతో వారిని గైర్హాజరుగా పరిగణిస్తూ నోటీసులు జారీ చేయాలని డీఈవోను ఆదేశిస్తూ పీవో ఉత్తర్వులను జారీ చేశారు. దీంతో డీఈఓ సంబంధిత మండల విద్యాధికారుల ద్వారా ఆ ఉపాధ్యాయులందరికీ షోకాజ్ జారీ చేశారు. విధులకు గైర్హాజరు కావడానికి గల కారణాలేంటో రెండు రోజుల్లోగా తెలపాలంటూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వారిచ్చే వివరణల ఆధారంగా శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశముందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. కాగా, ఈ నోటీసులు అందుకున్న ఉపాధ్యాయులు విస్తుపోవడంతో పాటు అధికారుల తీరును తప్పుపడుతున్నారు. విధులు నిర్వహించి, ఎన్నికల రెమ్యూనరేషన్, డ్యూటీ సర్టిఫికెట్ పొందిన తమకు నోటీసులివ్వడమేంటని మండిపడుతున్నారు. దీనిపై సంబంధితాధికారులు పునఃపరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై డీఈవో ప్రణీతను వివరణ కోరగా.. బోథ్ ఏఆర్వో ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. వారిచ్చే వివరణల ఆధారంగా చర్యలు తీసుకుం టామని తెలిపారు. మరోవైపు అధికారుల తీరుపై పీఆర్‌టీయూ, ఎస్‌జీటీయూ, పీఆర్‌టీయూ తెలంగాణ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చెదిరిన ఆక్వాహబ్ కల

- ప్రశ్నార్థకంగా మధ్యమానేరులో చేపల పెంపకం
- అడుగంటిన నీరు.. వెనకడుగు వేసిన కంపెనీలు
- సేకరించిన 366 ఎకరాల భూమి మూలకు
- మత్స్యకారుల ఉపాధికి విఘాతం
- రూ.2వేల కోట్ల పెట్టుబడులు వెనక్కి


మధ్యమానేరు బ్యాక్ వాటర్ వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న అనితా రాజేంద్రన్(ఫైల్)


నాడు: శాభాష్‌పల్లి వద్ద నిండుగా మధ్యమానేరు


నేడు: ఎండిన మధ్యమానేరు

సిరిసిల్ల: పాలకులు మారినప్పుడల్లా.. అభివృద్ధి స్వరూపం మారిపోతుంటుంది. ప్రజాప్రయోజనాలు ఎలా ఉన్నా.. ప్రాధాన్యతాక్రమం గతి తప్పుతుంటుంది. రాజన్నసిరిసిల్ల జిల్లాలోని మధ్యమానేరు(శ్రీరాజరాజేశ్వర జలాశయం)లో ఆక్వాహబ్‌ను ఏర్పాటు చేసి 500 ఎకరాల్లో చేపల పెంపకాన్ని చేపడతామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. మధ్యమానేరులో చేపల పెంపకంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అప్పటి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్‌శాఖ మంత్రి కె.తారక రామారావు 2023 మార్చి 27న ప్రకటించారు. ఈమేరకు హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్, టీఎస్ఐఐసీ ఎండీ నర్సింహారెడ్డి 2023 ఏప్రిల్‌లో మధ్యమానేరులో ఆక్వాహబ్‌పై సమీక్షించారు. కానీ ఇప్పుడు మధ్యమానేరు ఎండిపోయింది. చేపల పెంపకానికి ముందుకొచ్చిన కంపెనీలు వెనక్కి వెళ్లాయి. ఫలితంగా ఆక్వాహబ్ కల చెదిరింది.

బహుముఖ ప్రయోజనాలతో..

అంతర్జాతీయ విధానంలో సమీకృత చేపలు, రొయ్యల పెంపక కేంద్రం(ఫ్రెష్ వాటర్ ఇంటిగ్రేటెడ్ ఆక్వాహబ్)ను మధ్యమానేరులో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. జిల్లాకు బహుముఖ ప్రయోజనాన్ని అందించే ఫిషరీస్ హబ్‌ను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అప్పట్లో జిల్లాలో జలసిరులు పుష్కలంగా ఉండడంతో చేపల పెంపకానికి.. మత్స్యపరిశ్రమ అభివృద్ధికి ఫిషరీస్ యూనివర్సిటీతోపాటు విదేశీ విధానంలో ఆక్వాహబ్‌ను ఏర్పాటు చేయాలని భావించారు. ఆహారశుద్ధి ప్రోత్సాహక ప్రాజెక్టులో భాగంగా మధ్యమానేరు బ్యాక్‌వాటర్‌లో స్వచ్ఛమైన నీటిలో చేపలు, రొయ్యల పెంపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఏడాది పొడవునా చేపలు, రొయ్యల పిల్లల ఉత్పత్తి, పెంపకం కొనసాగుతుందని స్పష్టం చేశారు. చేపల పెంపకంలో అనుభవం ఉన్న అమెరికాకు చెందిన ఫిష్ ఇన్ సంస్థ, ఫ్రెష్ టు హోమ్, ఆనంద్ గ్రూప్‌లోని సీపీ ఆక్వాగ్రూప్ సంస్థలు ప్రాజెక్టుల ఏర్పాటుకు ముందుకొచ్చాయి. రూ.2వేల కోట్ల పెట్టుబడులతో ఆ సంస్థలు ఆక్వాహబ్ ఏర్పాటుకు సిద్ధమయ్యాయి. ప్రభుత్వమే వసతులు కల్పించడంతో పరిశ్రమల ఏర్పాటుకు ఆయా కంపెనీలు ముందుకొచ్చాయి. 200 ఎకరాల్లో ఆక్వాపరిశ్రమ, మరో 300 ఎకరాల్లో ఫిషరీస్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఒప్పందం కుదిరింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా పది వేల మందికి ఇక్కడ ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావించారు.

ఎండిన జలాశయాలు

మధ్యమానేరు, అనంతగిరి, నిమ్మపల్లి మూలవాగు, నర్మాల ఎగువమానేరు, మల్కపేట రిజర్వాయర్, నక్కవాగు జలాశయంతోపాటు మరో 666 చెరువులు ఉన్నాయి. అన్ని జలాశయాల్లోనూ నీటి నిల్వలు తగ్గిపోయాయి. ఫలితంగా చేపలు, రొయ్యల పెంపకానికి ఉన్న అనువైన పరిస్థితులు ఇప్పుడు సన్నగిల్లాయి. నీరు లేక జలశయాలు వెలవెలబోతున్నాయి. ఫలితంగా బహుముఖ ప్రయోజనాల ఆక్వాహబ్ ఇప్పుడు ప్రశ్నార్థకమైంది.

వెనక్కి తగ్గిన కంపెనీలు

మధ్యమానేరు జలాశయం బ్యాక్‌వాటర్ వద్ద చీర్లవంచ, చింతలఠాణా శివారుల్లో ఆక్వాహబ్ ఏర్పాటు స్థలాన్ని మూడేళ్ల కిందటే అప్పటి రాష్ట్ర పశుసంవర్ధకశాఖ కార్యదర్శి అనితా రాజేంద్రన్ పరిశీలించారు. ఇక్కడ 366 ఎకరాల భూమిని ఆక్వాహబ్‌కు సేకరించారు. జిల్లాలో 90 మత్స్యపారిశ్రామిక సంఘాలు, మరో రెండు మహిళా మత్స్యకారుల సంఘాలలో 5,538 మంది సభ్యులు ఉన్నారు. ఆక్వాహబ్ ఏర్పాటుతో మత్స్యకారులకు మెరుగైన ఉపాధి లభిస్తుందని ఆశించారు. కానీ ఇప్పుడు ఆ మూడు కంపెనీలు వెనక్కి తగ్గడంతో ఉపాధి ఆశలు ఆవిరయ్యాయి.

భూమి సిద్ధంగా ఉంది



జిల్లాలో ఆక్వాహబ్ కోసం సేకరించిన భూమి సిద్ధంగా ఉంది. మధ్యమానేరులో నీరు ఎండిపోవడంతో చేపల పెంపకానికి అనువైన పరిస్థితులు లేవు. ఏడాది పొడవునా మధ్యమానేరులో నీరు నిండుగా ఉంటుందని అప్పట్లో ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. చేపల పెంపకానికి ప్రైవేటు కంపెనీలు ముందుకురావడం లేదు. ఆక్వాహబ్‌పై ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

– శివకుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి

నాలాలనూ మింగేస్తున్నారు...


జిల్లా కేంద్రంలోని శివాజీ కూడలిలోని అక్రమణకు గురైన నాలా

జిల్లా కేంద్రంలో కొందరు అక్రమార్కులు నాలాలను సైతం ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడుతున్నారు. నాలాలు కనిపించకుండా నివాస గృహాలు, దుకాణ సముదాయాలు నిర్మిస్తున్నారు. దీంతో వర్షాకాలంలో వరదనీరు ఇళ్లలోకే ప్రవహిస్తోంది. మూడేళ్లుగా ప్రధాన రహదారులన్నీ జలమయమై జిల్లా వాసులను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి నాలాలపై అక్రమ నిర్మాణాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్


గుల్లపేట్‌లో నాలాను వంపుగా తెంపి నిర్మించారు


ఇంద్రనగర్ గొల్లపేట మధ్యలో ఇరుకైన నాలా


శివాజీ బోయవాడ సమీపంలో..



అంజన్న ఆలయంలో భక్తుల సందడి

కొండగట్టు(చొప్పదండి): జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు అంజన్న దర్శనం చేసుకున్నారు. రాత్రి సమయంలో ఎక్కువగా వచ్చారు. మొక్కు ఉన్న భక్తులు ఆలయ ఆవరణలో నిద్రించారు. సెలవుల నేపథ్యంలో ఆదివారం సైతం అధిక సంఖ్యలో రానున్నారు.

బస్తీ మే సవాల్!

బెంగాల్లో హోరాహోరీ

7 స్థానాలకు 20న పోలింగ్

మైనారిటీలు, సీఏఏ ప్రధానాంశాలు

సార్వత్రిక సంగ్రామంలో పశ్చిమ బెంగాల్‌లో 42 లోక్‌సభ స్థానాలకు గాను ఇప్పటిదాకా 4 విడతల్లో 18 చోట్ల పోలింగ్ ముగిసింది. 20వ తేదీన ఐదో విడతలో 7 నియోజకవర్గాల్లో ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఇవన్నీ రాష్ట్రంలోని కీలకమైన పారిశ్రామిక బెల్టులోనే ఉన్నాయి. భారీగా పట్టణ ఓటర్లున్న సీట్లివి. ఇటీవలే అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), మైనారిటీలు ఈ సీట్లలో బాగా ప్రభావం చూపే అవకాశముంది. ఐదో విడతలో తలపడుతున్న 88 మంది అభ్యర్థుల్లో 21 మందిపై క్రిమినల్ కేసులున్నాయి. ఈ నేపథ్యంలో ఐదు కీలక నియోజకవర్గాలపై ఫోకస్...

- సాక్షి, నేషనల్ డెస్క్



● ప్రసూన్ బెనర్జీ

హౌరా...
వలస ఓట్లు కీలకం

సుప్రసిద్ధ హౌరా బ్రిడ్జ్, హౌరా రైల్వే స్టేషన్, బొటానిక్ గార్డెన్‌లకు నెలవైన ఈ నియోజకవర్గం కమ్యూనిస్టుల కంచుకోట. తృణమూల్ ఇక్కడ పాగా వేసినప్పటికీ బీజేపీ కూడా భారీగా పుంజుకుంటోంది. తృణమూల్ నుంచి వరుసగా రెండుసార్లు గెలిచిన ప్రముఖ ఫుట్‌బాలర్ ప్రసూన్ బెనర్జీ ఈసారి హ్యాట్రిక్‌పై గురిపెట్టారు. గత ఎన్నికల్లో కాషాయ పార్టీ గట్టి పోటీ ఇచ్చింది. బీజేపీ అభ్యర్థి రంతిదేవ్ సేన్‌గుప్తా కేవలం 6,447 ఓట్ల తేడాతో ఓడిపోయారు. కిక్కిరిసిన జనాభా, ఐరన్ ఫౌండ్రీల్లో పనిచేసే కార్మికులతో కళకళలాడే ఈ ప్రాంతంలో కొన్నాళ్లుగా పరిశ్రమలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నాయి. 93 శాతం పట్టణ జనాభా ఉన్న ఈ నియోజకవర్గంలోని ఓటర్లలో పావు వంతు బెంగాలీయేతరులే! వీరంతా బిహార్, ఉత్తరప్రదేశ్, రాజస్తాన్ నుంచి వచ్చి స్థిరపడ్డారు. బీజేపీ నుంచి రతిన్ చక్రవర్తి పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ దన్నుతో సీపీఎం సవ్యసాచి చటర్జీని రంగంలోకి దించింది. అత్యధికంగా 19 మంది అభ్యర్థులు ఇక్కడ పోటీలో ఉండటం విశేషం.



● రతిన్ చక్రవర్తి



● బిప్లవ్ కుమార్ మొయిత్రా

ఆరాంబాగ్...
హోరాహోరీ

తృణమూల్ పాగా వేసిన మరో కమ్యూనిస్ట్ అడ్డా ఇది. ఈ ఎస్సీ నియోజకవర్గంలో 2014లో తొలిసారి తృణమూల్ నుంచి అపురూపా పొద్దార్ (అఫ్రీన్ అలీ) 3.5 లక్షల బంపర్ మెజారిటీతో విజయం సాధించారు. 2019లో మాత్రం సీపీఎం అభ్యర్థి శక్తి మోహన్ మాలిక్‌పై ఆమె కేవలం 1,142 ఓట్ల మెజారిటీతో గట్టెక్కారు. ఆ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి తపన్ కుమార్ రాయ్ గెలుపు వాకిట బోల్తా పడ్డా తృణమూల్‌తో పాటు సీపీఎం ఓట్లకు భారీగా గండికొట్టారు. అపురూపపై అవినీతి ఆరోపణలతో పాటు ముస్లింను పెళ్లి చేసుకుని అఫ్రిన్ అలీగా పేరు మార్చుకోవడంపై దుమారం చెలరేగడంతో తృణమూల్ ఈసారి మిథాలీ బాగ్‌ను రంగంలోకి దించింది. బీజేపీ కూడా కొత్త అభ్యర్థి అరూప్ కాంతి దిగర్‌ను పోటీలో నిలబెట్టింది. కాంగ్రెస్ దన్నుతో సీపీఎం బిప్లవ్ కుమార్ మొయిత్రాకు సీటిచ్చింది. మూడు పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో నాలుగు బీజేపీ, మూడు తృణమూల్ గుప్పిట్లో ఉన్నాయి.



● మిథాలీ బాగ్



● రచనా బెనర్జీ

హుగ్లీ...
సినీ గ్లామర్!

ఒకప్పుడు కమ్యూనిస్టు దుర్గం. తర్వాత తృణమూల్ చేజిక్కించుకుంది. గత ఎన్నికల్లో తొలిసారి కాషాయ జెండా ఎగిరింది. ఇప్పుడిక్కడ ఇద్దరు సినీ నటుల మధ్య ఆసక్తికర పోరు సాగుతోంది. 2019లో ప్రముఖ బెంగాలీ సినీ నటి లాకెట్ ఛటర్జీ బీజేపీ నుంచి 73 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈసారి తృణమూల్ కూడా సినీ నటి రచనా బెనర్జీని తొలిసారి లోక్‌సభ బరిలో దించింది. కాంగ్రెస్ సపోర్టుతో సీపీఎం నుంచి మనోదీప్ ఘోష్ రేసులో ఉన్నారు. యూరప్ వలసపాలనకు ఈ నియోజకవర్గం అద్దం పడుతుంది. ఈ లోక్‌సభ స్థానం పరిధిలో పోర్చుగీసు, ఫ్రెంచ్, డానిష్, డచ్ కాలనీలుండటం విశేషం. గతంలో టాటా మోటార్స్ నానో కార్ల ప్లాంట్‌ను మమతా బెనర్జీ తీవ్రంగా వ్యతిరేకించి వెళ్లగొట్టిన సింగూర్ కూడా ఈ ఎంపీ స్థానం పరిధిలోనే ఉంది. ఈ వివాదం తర్వాతే కమ్యూనిస్టులను ఇక్కడ దీదీ మట్టికరిపించారు కూడా. బెంగాల్‌లో పారిశ్రామికంగా, ఆర్థికంగా బాగా అభివృద్ధి చెందిన జిల్లా కావడంతో ఇక్కడ పట్టణ ఓటర్లు ఎక్కువ. దీని పరిధిలోని మొత్తం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లూ తృణమూల్ ఖాతాలోనే ఉన్నాయి. త్రిముఖ పోరులో ఈసారి బీజేపీకి ఎదురీత తప్పదంటున్నారు.



● లాకెట్ ఛటర్జీ



● అరుణ్ ఉదయ్ పాల్ చౌదరి

ఉలుబేరియా...
మైనారిటీల అడ్డా

బ్రిటిష్ జమానా నుంచీ జనపనార పరిశ్రమకు ప్రధాన కేంద్రంగా ఉన్న ఈ నియోజకవర్గం హౌరా జిల్లాలో ఉంది. అయితే, ఈ పరిశ్రమలు నెమ్మదిగా మూతబడుతూ వస్తున్నాయి. ఇప్పుడిక్కడ ఒక్క భారీ జూట్ మిల్లు కూడా లేదు. నియోజకవర్గంలోని పారిశ్రామికవాడలో ఇంజనీరింగ్, తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఉపాధి కల్పిస్తున్నాయి. ఇక్కడ హిందూ, ముస్లింలు సమానంగా ఉంటారు. 1980ల నుంచీ ముస్లిం అభ్యర్థులే గెలుస్తూ వస్తున్నారు! సీపీఎం తరఫున హన్నన్ మొల్లాహ్ ఏకంగా వరుసగా ఎనిమిదిసార్లు నెగ్గారు. 2004 నుంచి ఈ స్థానం తృణమూల్ గుప్పిట్లో ఉంది. ఆ పార్టీ నుంచి రెండుసార్లు సుల్తాన్ అహ్మద్ గెలుపొందారు. ఆయన మరణానంతరం భార్య సజ్దా అహ్మద్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2019లో ఆమె బీజేపీ అభ్యర్థి జాయ్ బెనర్జీపై 2 లక్షలకు పైగా ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఈసారి కూడా సజ్దాయే తృణమూల్ తరఫున బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి అరుణ్ ఉదయ్ పాల్ చౌదరి పోటీ చేస్తున్నారు. కమ్యూనిస్టుల మద్దతుతో కాంగ్రెస్ అజర్ మాలిక్‌ను పోటీకి దించింది. హుగ్లీ జిల్లాలోని ప్రముఖ ముస్లిం మత గురువు అబ్బాస్ సిద్దిఖీ తన ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ (ఐఎస్ఎఫ్) పార్టీ తరఫున స్వయంగా పోటీ చేస్తుండటంతో పోరు ఆసక్తికరంగా మారింది.



● సజ్దా అహ్మద్



● అర్జున్ సింగ్

బారక్‌పూర్...
పోటాపోటీ

ఒకప్పటి కమ్యూనిస్టుల కంచుకోట. 2014లో తృణమూల్ కాంగ్రెస్ దీన్ని బద్దలుకొట్టగా... కమలనాథులు గత ఎన్నికల్లో దీదీకి షాకిచ్చారు. రెండుసార్లు తృణమూల్ నుంచి గెలిచిన సీనియర్ నేత దినేశ్ త్రివేదిపై 2019లో బీజేపీ నేత అర్జున్ సింగ్ 14,857 స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు. గతంలో సింగ్ తృణమూల్ నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం విశేషం. 2019 ముందు బీజేపీలోకి జంప్ చేసి అనూహ్యంగా విజయం సాధించిన అర్జున్ సింగ్ 2022లో తిరిగి తృణమూల్ గూటికి చేరారు. ఎంపీ టికెట్ దక్కకపోవడంతో ఇటీవలే మళ్లీ కాషాయ తీర్థం పుచ్చుకొని టికెట్ దక్కించుకున్నారు. అర్జున్ సింగ్ చేతిలో ఓటమి పాలైన దినేశ్ త్రివేది కూడా తృణమూల్‌కు గుడ్‌బై చెప్పి బీజేపీలో చేరడం విశేషం. అర్జున్ సింగ్‌పై ఏకంగా 93 కేసులుండటం గమనార్హం! తృణమూల్ నుంచి ఈసారి పార్థా భౌమిక్ రేసులో ఉన్నారు. కాంగ్రెస్ మద్దతుతో సీపీఎం దేబదత్ ఘోష్‌ను బరిలో దింపింది. పోటీ ప్రధానంగా బీజేపీ, తృణమూల్ మధ్యే ఉంది. కమ్యూనిస్టులకు గట్టి ఓటు బ్యాంకున్న నేపథ్యంలో సీపీఎం ఓట్లు ఎవరి విజయావకాశాలకు గండి కొడతాయనేది ఆసక్తికరం. ఉత్తర 24 పరగణాల జిల్లాలోనే ఉన్న ఈ నియోజకవర్గం గతంలో పారిశ్రామికంగా బాగా పురోగతిలో ఉండేది. జూట్, జౌళి మిల్లులు, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు ఎక్కువ. ఇప్పుడవన్నీ మూతబడటంతో ఉపాధి కోసం ప్రజలు వలస బాట పట్టారు.



● పార్థా భౌమిక్

ముద్దు పేర్ల యుద్ధం

పంజాబ్‌లో కొత్త పోకడ

చన్నీ, బిట్టు, పప్పీ, టీనూ, కాకా, షెరీ, రాజా, రింకూ, మీత్. ముద్దు పేర్లు భలే ఉన్నాయి కదా! ఎన్నికల వేళ పంజాబ్‌లో జనం నోట నానుతున్న పేర్లివి. రాష్ట్రం నుంచి లోక్‌సభ బరిలో ఉన్న అభ్యర్థుల పేర్లు పొడవుగా ఉన్నాయి. పూర్తి పేరు పలకడమే ఇబ్బంది. అందుకే నినాదాలకు, పదేపదే పిలుచుకోవడానికి క్యాచీగా, సులభంగా గుర్తు పెట్టుకోగలిగేలా ముద్దు పేర్లను వాడుతున్నారు!

జలంధర్‌లో చన్నీ..

పంజాబ్ మాజీ సీఎం, జలంధర్ కాంగ్రెస్ అభ్యర్థి చరణ్‌జిత్ సింగ్ అందరికీ 'చన్నీ'గానే తెలుసు. అందుకే 'జలంధర్ షహర్.. చన్నీ దీ లెహర్' (జలంధర్ నగరంలో చన్నీ తరంగం) అంటూ హోరెత్తిస్తున్నారు. ఇక్కడి ఆప్ అభ్యర్థి పవన్ కుమార్ 'టీనూ' కోసం 'సాద టీను.. జలంధర్ దా టీను' (మన టీనూ.. జలంధర్ టీనూ) అంటూ వైరల్ చేస్తున్నారు. లుధియానా కాంగ్రెస్ అభ్యర్థిగా పంజాబ్ పీసీసీ చీఫ్ అమరీందర్ సింగ్ 'రాజా' బరిలో ఉన్నారు. ఆయన కోసం 'తుహాడా రాజా.. తుహాడే సంగ్' (మీ రాజా మీతోనే) అనే స్లోగన్ తయారు చేశారు. స్థానిక ఎమ్మెల్యే అశోక్ పరాషర్ 'పప్పీ' ఆప్ నుంచి పోటీ చేస్తున్నారు. బీజేపీ నుంచి ఎంపీ రవ్‌నీత్ సింగ్ 'బిట్టూ' బరిలో ఉన్నారు. 'బిట్టు తే రాజా గప్పీ.. జిట్టుగా సద్దా పప్పీ' (బిట్టు పూలవడం.. పప్పీ గెలవడం ఖాయం) అని ఆప్, 'బిట్టూ దే నాల్.. లుధియానా ఖుషహాల్' (బిట్టు చాలు లుధియానా అంతా ఆనందాలు) అని బీజేపీ హోరెత్తిస్తున్నాయి. సంగ్రూర్ నుంచి మంత్రి గుర్మీత్ సింగ్ 'మీత్' ఆప్ అభ్యర్థిగా నిలబడ్డారు. 'జిత్తేగా మీత్.. జిత్తేగా సంగ్రూర్' (మీత్ గెలుస్తారు.. సంగ్రూర్ గెలుస్తుంది) అని ఆయన అనుచరులు వైరల్ చేస్తున్నారు. ఫిరోజ్‌పూర్ నుంచి ఆప్ అభ్యర్థి జగ్దీప్‌సింగ్ బ్రార్ బరిలో ఉన్నారు. ఆయన ఫేస్‌బుక్‌లో 'కాకా బ్రార్.. ఫర్ ఫిరోజ్‌పూర్' హ్యాష్‌టాగ్‌తో మద్దతుదారులు నినాదాలిస్తున్నారు. గురుదాస్‌పూర్ నుంచి ఆప్ అభ్యర్థిగా అమన్ షేర్ 'షెరీ' కల్సీ పోటీ చేస్తున్నారు.

- సాక్షి, నేషనల్ డెస్క్



కశ్మీర్‌లో కనిపించని కమలం!

ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ పక్షాలతో కలిసి 400 పైచిలుకు స్థానాలే లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ కశ్మీర్‌లో మాత్రం మూడు లోక్‌సభ స్థానాలకు దూరంగా ఉండటం విశ్లేషకులకు కూడా అంతుబట్టకుండా ఉంది. దేశవ్యాప్తంగా బీజేపీ, దాని మిత్రపక్షాలు ఏవీ పోటీ చేయని స్థానాలు ఈ మూడే! ముఖ్యంగా జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక అధికారాలు కల్పించే ఆర్టికల్ 370తో పాటు రాష్ట్ర హోదా కూడా రద్దు చేశాక జరుగుతున్న తొలి లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఎందుకిలా ముఖం చాటేసినట్టన్న ప్రశ్న తలెత్తుతోంది...

- సాక్షి, నేషనల్ డెస్క్

గత ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతు

- ఈసారి లోయలో పోటీకే దూరం
- స్థానిక చిన్న పార్టీలకు పరోక్ష మద్దతు
- ఎన్సీ, పీడీపీలను దెబ్బ తీసేందుకే?

కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌లో 5 లోక్‌సభ స్థానాలున్నాయి. శ్రీనగర్, బారాముల్లా, అనంతనాగ్–రాజౌరి స్థానాలు శ్రీనగర్ పరిధిలోనివి. వీటిల్లో ముస్లిం ఓటర్లే గణనీయంగా ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఈ స్థానాల్లో డిపాజిట్లు కూడా రాలేదు. ఈసారి కావాలనుకుంటే వ్యూహాత్మకంగా ముస్లిం అభ్యర్థులను బరిలో దింపొచ్చు. కానీ జమ్మూ పరిధిలోని జమ్మూ, ఉదంపూర్ లోక్‌సభ స్థానాలకే పరిమితమైంది. ఈ రెండూ బీజేపీ సిట్టింగ్ స్థానాలే. తొలి, రెండో విడతలో వీటికి ఎన్నిక ముగిసింది. జమ్మూలో 2014, 2019 ఎన్నికల్లో గెలిచిన జుగల్ కిషోర్ శర్మ బీజేపీ తరఫున మళ్లీ పోటీ చేశారు. ఉదంపూర్‌లోనూ గత రెండు ఎన్నికల నుంచి బీజేపీ టికెట్‌పై గెలుస్తున్న ప్రధాని కార్యాలయ సహాయ మంత్రి జితేంద్రసింగ్ పోటీ చేశారు. శ్రీనగర్‌లో మే 13న పోలింగ్ ముగిసింది. మే 20న బారాముల్లా, మే 25న అనంతనాగ్–రాజౌరితో జమ్మూ కశ్మీర్లో ఎన్నికలు పూర్తవుతాయి.

కారణాలేమిటి?

ఆర్టికల్ 370ని, రాష్ట్ర హోదాను రద్దు చేయడం కశ్మీర్‌లో కొన్ని వర్గాలకు ఆగ్రహం తెప్పించిందన్నది బీజేపీ భావన. అలాంటప్పుడు అక్కడి లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తే అభ్యర్థులకు ప్రాణాపాయం పొంచి ఉంటుందని, పైగా తనను బూచిగా చూపి ఎన్సీ, పీడీపీ రెండూ ఓటర్లను ఏకీకృతం చేస్తాయని అంచనాకు వచ్చింది. అందుకే నేరుగా బరిలో దిగకుండా చిన్న పార్టీలకు దన్నుగా నిలిచినట్టు చెబుతున్నారు. బారాముల్లా నుంచి ఎన్సీ నేత, మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా పోటీ చేశారు. ఆయనకు పీడీపీ నేత ఫయాజ్ మిర్, జేకేపీసీ చైర్మన్ సజ్జాద్ గనీ ప్రత్యర్థులుగా ఉన్నారు. సజ్జాద్‌ను బీజేపీ ప్రతినిధేనని ఒమర్ అబ్దుల్లాతో పాటు పీడీపీ చీఫ్, మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ కూడా ఆరోపణలు చేశారు. అనంతనాగ్–రాజౌరిలో తమ ప్రత్యర్థి అయిన జమ్మూ కశ్మీర్ అప్నీ పార్టీ అభ్యర్థి జాఫర్ ఇక్బాల్ మన్‌హాస్‌కు బీజేపీ మద్దతిస్తోందని ముఫ్తీ ఆరోపించారు. శ్రీనగర్‌లో కూడా ఎన్సీ, పీడీపీలపై అప్నీ పార్టీ నుంచి మహమ్మద్ అష్రఫ్ మిర్ పోటీ చేశారు. ఈ అప్నీ పార్టీ బీజేపీ మద్దతుతోనే 2021లో పుట్టుకొచ్చిందని ఎన్సీ అంటోంది.

అసలు లక్ష్యం అసెంబ్లీయే!?

''మా ప్రత్యర్థులు అంచనా వేసినట్టుగా మేము కశ్మీర్‌ను జయించబోవడం లేదు. ప్రతి కశ్మీరీ హృదయాన్నీ గెలుచుకోవడమే మా కర్తవ్యం'' అని ఏప్రిల్ 16న జమ్మూ ర్యాలీలో అమిత్‌షా చేసిన ప్రకటనను కీలకంగా చూడాలి. కశ్మీర్ లోయలో కమల వికాసంపై తమకేమీ తొందర లేదన్నారాయన. ప్రధాని మోదీ కూడా ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారిగా మార్చిలో శ్రీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. కశ్మీర్లో అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ రంగం సిద్ధం చేసుకుంటోందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అప్పటికల్లా ఎన్సీ, పీడీపీలను వీలైనంతగా బలహీనపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు భావిస్తున్నారు. కొన్నిసార్లు పెద్ద లక్ష్యాన్ని సాధించేందుకు కొన్ని నిర్ణయాలు తప్పవని లోయలో పోటీకి దూరంగా ఉండటంపై జమ్మూ కశ్మీర్ బీజేపీ చీఫ్ రవీందర్ రైనా చేసిన నర్మగర్భ ప్రకటన అంతరార్థం కూడా అదేనంటున్నారు. లోయలో దేశభక్తి కలిగిన పార్టీలకు బీజేపీ మద్దతిస్తుందని అప్పుడే ఆయన ప్రకటించారు కూడా. ఎన్సీ, పీడీపీలకు స్థానిక పార్టీలతో చెక్ పెట్టడమే బీజేపీ తొలి లక్ష్యంగా కనిపిస్తోంది. లోయలోని మూడు లోక్‌సభ స్థానాలనూ 2019లో ఎన్సీ గెలుచుకోవడం గమనార్హం.

ఈసారి
తెర వెనక పాత్ర

కశ్మీర్‌లో తనకు ఏమాత్రం బలం లేని మూడు లోక్‌సభ స్థానాల్లో బీజేపీ ప్రత్యక్షంగా పోటీ చేయకపోయినా అక్కడ తెర వెనక కీలకపాత్రే పోషిస్తున్నట్టు స్థానిక రాజకీయ పార్టీలతో పాటు బీజేపీ నేతలు కూడా అంగీకరిస్తున్నారు. కశ్మీర్లోని మూడు స్థానాలనూ కాంగ్రెస్ కూడా పొత్తులో భాగంగా నేషనల్ కాన్ఫరెన్స్‌కు కేటాయించడం విశేషం. అలా రెండు ప్రధాన జాతీయ పార్టీలూ కశ్మీర్లో పోటీకి దూరంగానే ఉన్నాయి. దాంతో ఈ స్థానాల్లో పోటీ ప్రధానంగా ఎన్సీ, పీడీపీ మధ్యే నెలకొంది. అయితే సజ్జాద్ లోన్‌కు చెందిన జమ్మూకశ్మీర్ పీపుల్స్ కాన్ఫరెన్స్ (పీసీ), అల్తాఫ్ బుఖారీకి చెందిన జమ్మూకశ్మీర్ అప్నీ పార్టీ, మాజీ సీఎం గులాంనబీ ఆజాద్‌కు చెందిన డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ (డీపీఏపీ) కూడా బరిలో ఉన్నాయి. ఇవి బీజేపీ షాడో పార్టీలని ఎన్సీ, పీడీపీ ఆరోపిస్తున్నాయి. బీజేపీ వైఖరి గమనిస్తే ఇది నిజమేనని అనిపిస్తుంది. కాంగ్రెస్, ఎన్సీ, పీడీపీలకు ఓటు వేయొద్దని గత నెల ఇక్కడ ర్యాలీ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలకు పిలుపునివ్వడం గమనార్హం.



ఒకప్పుడు జమ్మూకశ్మీర్లో భాగమైన లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతంగా మారాక స్థానికంగా పరిణామాలు ఎన్నో మలుపులు తీసుకున్నాయి. భిన్న ధ్రువాలుగా ఉండే బౌద్ధులు–ముస్లింలు ఇప్పుడు ఉమ్మడి ప్రయోజనాల కోసం కలిసి పోరాడుతున్నారు. లేహ్‌లో బౌద్ధులు ఎక్కువ. కార్గిల్‌లో ముస్లిం జనాభా ఎక్కువ. వీరంతా తమ ప్రయోజనాలను పరిరక్షించాలని, తమ డిమాండ్లకు రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో చోటు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. శాసనసభ లేని కేంద్రపాలిత ప్రాంతం కావడంతో.. తమకూ జమ్మూ కశ్మీర్ మాదిరిగా రాజకీయ అవకాశాలు కల్పించాలన్నది వీరి ప్రధాన డిమాండ్లలో ఒకటి. కేంద్రపాలిత ప్రాంతంగా మారాక లేహ్ కేంద్రంగా పనిచేసే సామాజిక, రాజకీయ సంస్థలన్నీ కలసి లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ)గా ఏర్పడ్డాయి. కార్గిల్ కేంద్రంగా పనిచేసే సామాజిక, మత, రాజకీయపరమైన సంస్థలన్నీ కలసి కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ (కేడీఏ)గా అవతరించాయి. ఈ రెండూ కొన్నేళ్లుగా డిమాండ్ల సాధనకు కలసికట్టుగా పోరాటం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో లద్దాఖ్ లోక్‌సభ స్థానానికి ఈ నెల 20న జరగనున్న పోలింగ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

- సాక్షి, నేషనల్ డెస్క్

లద్దాఖ్‌లో త్రిముఖ పోటీ

విజయం ఎవరిని వరించేనో?



● హాజీ హనీఫా



● తాషి గ్యాల్సన్

లద్దాఖ్‌లో త్రిముఖ పోటీ నెలకొంది. ఇది బీజేపీ సిట్టింగ్ స్థానం. ఈసారి సిట్టింగ్ ఎంపీ జామ్యంగ్ సేరింగ్ నామ్‌గ్యాల్ బదులు తాషి గ్యాల్సన్ బరిలో ఉన్నారు. గత ఎన్నికల హామీలు నెరవేరలేదన్న అసంతృప్తి ఇక్కడ బాగా ఉంది. దాంతో ప్రజా వ్యతిరేకతను అధిగమించేందుకు బీజేపీ ఈ ప్రయోగం చేసింది. గ్యాల్సన్ లద్దాక్ ఆటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్, సీఈవోగా ఉన్నారు. పార్టీ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తితో నామ్‌గ్యాల్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని యోచించినా అధినాయకత్వం జోక్యంతో వెనక్కు తగ్గారు. గ్యాల్సన్‌కు మద్దతుగా ప్రచారం కూడా నిర్వహిస్తున్నారు. 2014లోనూ లద్దాఖ్‌లో బీజేపీయే గెలిచింది. ఆ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి తుప్‌స్టాన్ చెవాంగ్ కేవలం 36 ఓట్ల ఆధిక్యంతో స్వతంత్ర అభ్యర్థి గులామ్ రాజాపై నెగ్గారు. చెవాంగ్ 2009 ఎన్నికల్లోనూ స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు.

విపక్ష ఇండియా కూటమి అభ్యర్థి విషయంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. శ్రీనగర్, బారాముల్లా, అనంతనాగ్ స్థానాల్లో నేషనల్ కాన్ఫరెన్స్; ఉదంపూర్, లద్దాఖ్, జమ్మూల్లో కాంగ్రెస్ పోటీ చేసేలా అంగీకారం కుదిరింది. కానీ కార్గిల్ ఎన్సీ నాయకత్వం అధిష్టానం నిర్ణయంతో విభేదించింది. హాజీ హనీఫా జాన్‌ను లద్దాక్‌లో పార్టీ అభ్యర్థిగా పోటీకి దింపింది. కాంగ్రెస్ కూడా సేరింగ్ నామ్‌గ్యాల్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. కానీ కార్గిల్ కాంగ్రెస్ నాయకులు కూడా అనూహ్యంగా హాజీ హనీఫాకే మద్దతు ప్రకటించారు. దాంతో కాంగ్రెస్, ఎన్సీలకు ఏం చేయాలో పాలుపోలేదు. చివరికి ఇండియా కూటమి తరఫున సేరింగ్ నామ్‌గ్యాల్‌ను అధికారిక అభ్యర్థిగా రెండు పార్టీలూ ప్రకటించాయి. అలా బీజేపీ నుంచి గ్యాల్సన్, కాంగ్రెస్–ఎన్సీ ఉమ్మడి అభ్యర్థిగా సేరింగ్ న్యామ్‌గల్, ఆ రెండు పార్టీల స్థానిక నేతల మద్దతుతో హాజీ హనీఫా పోటీలో ఉన్నారు. వీరిలో హనీఫా ఒక్కరే కార్గిల్ వాసి. మిగతా ఇద్దరూ లేహ్‌కు చెందిన వారు. దీంతో గెలుస్తారో చెప్పలేని పరిస్థితి నెలకొంది. కార్గిల్, లేహ్ వాసులు ఎప్పటి మాదిరే భిన్నమైన తీర్పు ఇస్తారేమో చూడాలి. ఇదే కారణంతో లద్దాఖ్‌ను కార్గిల్, లేహ్ రెండు లోక్‌సభ స్థానాలుగా విడగొట్టాలని ఎల్ఏబీ, కేడీఏ డిమాండ్ చేస్తున్నాయి.

ఓటర్లు తక్కువ

1,73,266 చదరపు కిలోమీటర్లతో విస్తీర్ణపరంగా లద్దాఖ్ దేశంలోనే అతి పెద్ద లోక్‌సభ నియోజకవర్గం. కానీ ఓటర్లు మాత్రం కేవలం 1,82,571 మందే! గత మూడు లోక్‌సభ ఎన్నికలుగా ఇక్కడ 71 శాతానికి పైనే ఓటింగ్ నమోదవుతోంది.

స్థానికుల డిమాండ్లు

లద్దాక్‌కు రాష్ట్ర హోదా, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో చేర్చడంతో పాటు ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమీషన్, రెండు లోక్‌సభ స్థానాలు స్థానికుల డిమాండ్లు. ఆరో షెడ్యూల్‌లో చేరుస్తామని బీజేపీ 2019 మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ కింద సాంస్కృతిక, స్థానిక గుర్తింపుల పరిరక్షణకు స్వతంత్ర మండళ్ల ఏర్పాటు కూడా ఒక డిమాండ్. లద్దాఖ్‌లో లేహ్, కార్గిల్ కేంద్రంగా రెండు స్వతంత్ర మండళ్లు ఇప్పటికే ఉన్నా అవి 1995 చట్టం కింద ఏర్పాటైనవి.

క్లుప్తంగా...

ఆర్టీసీ, మెట్రో ప్రయాణాలకు ఏం సంబంధం?

మంత్రి పొన్నం ప్రభాకర్



సాక్షి, హైదరాబాద్: తెలంగాణలోని మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణ సౌకర్యం కల్పించడాన్ని ప్రధాని మోదీ జీర్ణించుకోలేకపోతున్నారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. మహిళలను ఆడి పోసుకోవడం మానేయాలని హితవు పలికారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల మెట్రోకు నష్టం జరుగుతుందన్న ప్రధాని మోదీ కామెంట్లపై అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి పొన్నం స్పందిస్తూ ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. 'ఆర్టీసీ ప్రయాణానికి, మెట్రోకు ఏమైనా సంబంధం ఉందా? అసలు ఆ సెక్టారే వేరు. అయినా మెట్రో రైలు బోగీలు పెంచాలని మేం విజ్ఞప్తి చేస్తున్నాం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేదు. ఇంకా రూట్లు, బస్సులు పెంచి పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేస్తాం. ఇలాంటి చిన్న చిన్న అంశాలపై మాట్లాడి ప్రధానమంత్రి తన స్థాయిని తగ్గించుకోవద్దు' అని ఆ ప్రకటనలో పొన్నం పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని అరెస్ట్ చేయండి

డీజీపీకి రఘునందన్‌రావు వినతి



సాక్షి, హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రమేయమున్న బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి పి.వెంకటరామిరెడ్డిపై కేసు నమోదు చేసి ఆయనను వెంటనే అరెస్ట్ చేయాలని బీజేపీ నేత, ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు డీజీపీ రవిగుప్తాకు శనివారం ఆయన వినతి పత్రం సమర్పించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో వెంకటరామిరెడ్డి పాత్ర ఉందని మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు స్టేట్‌మెంట్ ఇచ్చారని, అందులో అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఆయనకు సంబంధించిన రూ.మూడు కోట్లు తరలించినట్లు చెప్పారని రఘునందన్‌రావు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ....వెంకటరామిరెడ్డిని అరెస్ట్ చేయాలని డీజీపీని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. వెంకటరామిరెడ్డికి వ్యతిరేకంగా ఆధారాలున్నా ఆయనను ఎందుకు అరెస్టు చేయడం లేదో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వియ్యంకుడు అయినందునే ఆయనను అరెస్టు చేయడం లేదా అని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ముగిశాక ఆయనను అరెస్టు చేయకపోతే ఆందోళనకు దిగుతానని హెచ్చరించారు. ఈ అంశంపై తాను న్యాయవాదిగా కూడా కోర్టులో న్యాయపోరాటం చేస్తానని వెల్లడించారు.

ఈసీ అనుమతి ఇవ్వకపోతే ఒక్క మాటా మాట్లాడరా?

బీఆర్ఎస్, బీజేపీకి రైతులంటే రాజకీయమే: సామా రామ్మోహన్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: రైతు రుణమాఫీ గురించి కీలక నిర్ణయం తీసుకునేందుకు నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశానికి ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వకపోతే బీఆర్ఎస్, బీజేపీలు ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడలేదని టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్ కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. రైతురుణమాఫీ గురించి జరగాల్సిన సమావేశం విషయంలో ఆ రెండు పార్టీలకు బాధ్యత లేదా అని శనివారం మీడియాతో మాట్లాడుతూ నిలదీశారు. 'రైతులకు రుణమాఫీ చేయాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి ఉంది. అందుకే కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి భావించారు. కానీ ఎన్నికల కోడ్ పేరుతో ఎన్నికల సంఘం అనుమతినివ్వలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ వ్యవహారమంతా బీఆర్ఎస్, బీజేపీలకు తెలుసు. రైతులకు మంచి జరిగే కార్యక్రమం కోసం కేబినెట్ నిర్వహించాలని, రాష్ట్రంలో ఎన్నికలు అయిపోయినందున రుణమాఫీ చేసేందుకు మాకెలాంటి అభ్యంతరం లేదని ఎన్నికల సంఘానికి ఆ రెండు పార్టీలు ఎందుకు సమాచారం ఇవ్వలేదు. రైతు రుణమాఫీ ఏమైందని ప్రశ్నించే ఆ పార్టీలు ఎక్కడికి పోయాయి. కేవలం రైతులను రాజకీయం కోసం వాడుకోవడమే తప్ప వారిపై ఆ పార్టీలకు ప్రేమ లేదని దీంతో రుజువైంది' అని రామ్మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు



సాక్షి, హైదరాబాద్: నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతివ్వాలని సీపీఎం నిర్ణయించిందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. పార్లమెంటు ఎన్నికలలో లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం ఇండియా బ్లాక్ భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చామని శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలుపుతున్నట్టు వెల్లడించారు. పట్టభద్ర ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని తమ్మినేని కోరారు.

కేబినెట్ భేటీ వాయిదా

ఈసీ నుంచి అనుమతి లభించకపోవడమే కారణం

ఎన్నికల కోడ్ నేపథ్యంలో అనుమతి కోరిన సర్కారు

- మంత్రివర్గ భేటీకి వచ్చిన మంత్రులు
- రాత్రి వరకు నిరీక్షణ.. స్పందించని కేంద్ర ఎన్నికల సంఘం
- కీలక అంశాలపై నిర్ణయానికి నో చాన్స్

అవసరమైతే ఈసీని కలుస్తాం: సీఎం రేవంత్



ఎన్నికల సంఘం నుంచి ఎప్పుడు అనుమతి వస్తే అప్పుడు మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. సోమవారం వరకు ఈసీ నుంచి అనుమతి రానిపక్షంలో, అవసరమైతే మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలుస్తామని ఆయన తెలిపారు. అప్పటికీ ఈసీ సానుకూలంగా స్పందించని పక్షంలో జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతే కేబినెట్ భేటీ నిర్వహించేందుకు అవకాశం ఉంటుంది. ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో రైతుల సంక్షేమం, ఇతర అత్యవసర అంశాలపై చర్చించలేకపోయామని సీఎం పేర్కొన్నారు.

సాక్షి, హైదరాబాద్: రైతు రుణమాఫీ, తెలంగాణ ఆవిర్భావ వేడుకల నిర్వహణ, మేడిగడ్డ బ్యారేజీకి అత్యవసర మరమ్మతుల నిర్వహణ వంటి పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడానికి వీలుగా శనివారం ప్రభుత్వం నిర్వహించతలపెట్టిన మంత్రివర్గ సమావేశం అనివార్య పరిస్థితుల్లో వాయిదా పడింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో కేబినెట్ భేటీ నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతిని రాష్ట్ర సర్కారు కోరింది. కానీ ఈసీ నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో సమావేశాన్ని వేయిదా వేసినట్టు శనివారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

పాలనపై దృష్టి పెడతామన్న సీఎం

రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు ఈ నెల 13న పోలింగ్ ముగియగా, వచ్చే నెల 4న ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటించాల్సి ఉంది. మార్చి 15న లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన మరుక్షణమే దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఇది జూన్ 6తో ముగియనుంది. అయితే ఎన్నికల కోడ్ కారణంగా రాష్ట్రంలో రెండు నెలలుగా పాలన వ్యవహారాలు స్తంభించిపోయాయి. సీఎం, మంత్రుల రోజువారీ అధికారిక సమీక్షలు, సమావేశాలు బంద్ అయ్యాయి. ఈ నేపథ్యంలో 13న పోలింగ్ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పాలన వ్యవహారాలపై మళ్లీ పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తామని ప్రకటించారు. ఈ క్రమంలోనే కేబినెట్ భేటీ నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచారానికి వెళ్లిన రాష్ట్ర మంత్రులు కేబినెట్ భేటీ కోసం హైదరాబాద్‌కు తిరిగి వచ్చేశారు. ఒడిశా నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ముంబై నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాయ్‌బరేలి నుంచి సీతక్క నగరానికి చేరుకున్నారు. ఏక్షణంలోనైనా ఈసీ అనుమతి లభించవచ్చనే ఉద్దేశంతో శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు సచివాలయంలో వేచిచూశారు. రాత్రి 7 గంటల వరకు ఎలాంటి స్పందన రాకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వం మంత్రివర్గ సమావేశాన్ని వాయిదా వేసింది. ఒకపక్క ఈసీ అనుమతి కోసం నిరీక్షిస్తూనే సీఎం రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఆ తర్వాత సీఎం, మంత్రులు సచివాలయం నుంచి వెళ్లిపోయారు.

ఎజెండాలో కీలక అంశాలు

జూన్ 2తో రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తికానున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ, తెలంగాణల మధ్య అపరిష్కృతంగా ఉండి పోయిన విభజన వివాదాలు, ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీకి అవసరమైన నిధుల సమీకరణ, ధాన్యం కొనుగోళ్లు, రాష్ట్ర ఆదాయం పెంచుకునే దిశగా వనరుల సమీకరణ, ఆదాయ పెంపు ప్రత్యామ్నాయాలపై చర్చించి నిర్ణయం తీసుకోవడానికి గాను మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. అలాగే కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీతో పాటు అన్నారం బ్యారేజీల మరమ్మతులు, ఈ విషయమై నిపుణుల కమిటీ సమర్పించిన మధ్యంతర నివేదికలోని సిఫారసుల అమలుపై చర్చించి కీలక నిర్ణయం తీసుకోవాలని అనుకుంది. స్కూళ్లు, కాలేజీల ప్రారంభానికి ముందే అవసరమైన సన్నాహక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. కానీ ఈసీ అనుమతించకపోవడంతో ఇందుకు అవకాశం లేకుండా పోయింది.

ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు పరిష్కరించండి

సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎమ్మెల్యేల వినతిపత్రం



సీఎం రేవంత్‌కు వినతి పత్రం ఇస్తున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తదితరులు

సాక్షి, హైదరాబాద్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వరి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాలు మొదలుపెట్టి 45 రోజులు గడుస్తున్నా ఇంకా ధాన్యం కొనుగోలు జాప్యం కావడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. శనివారం సచివాలయంలో సీఎంను బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యేలు రామారావు పటేల్, పైడి రాకేశ్‌రెడ్డి కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ధాన్యంకొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నా, సంబంధిత అధికారులు, మంత్రులు పట్టించుకోవడం దారుణమని చెప్పారు. అందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకొచ్చామని, వెంటనే స్పందించి కొనుగోలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆగస్టు 15లోగా రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేస్తామన్న మాటను సీఎం నిలబెట్టుకుంటారని ఆశిస్తున్నామన్నారు. సీఎంకు వినతిపత్రం సమర్పించిన అనంతరం ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు రసీదులు ఇవ్వడం లేదని సీఎంకి చెప్తే..అధికారులను పిలిచి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. తాము సమర్పించిన వినతిపత్రంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ త్వరలో ఉద్యమ కార్యాచరణ చేపడుతుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కచ్చితంగా 8 నుంచి 10 ఎంపీ స్థానాలు గెలుస్తుందని మహేశ్వర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, చేవెళ్ల, మహబూబ్‌నగర్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, జహీరాబాద్ స్థానాల్లో గెలుపు ఖాయమని చెప్పారు. భువనగిరి, వరంగల్ స్థానాల్లో టఫ్ ఫైట్ ఉన్నా గెలుస్తామని, నాగర్‌కర్నూల్‌లో కూడా అవకాశం ఉందని, అది కూడా వస్తే 11 స్థానాల్లో గెలుస్తాం అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డితో తనకు మాటలు లేవని మహేశ్వరరెడ్డి అన్నారు.

రామాలయం గేట్లు తెరిచిందే రాజీవ్‌గాంధీ

మత విశ్వాసాలను రెచ్చగొట్టేలా మోదీ వ్యాఖ్యలు: జీవన్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అయోధ్య రామాలయాన్ని బుల్డోజర్‌తో కూల్చేస్తారని ప్రధాని మోదీ వ్యాఖ్యానించడం దారుణమని, ఆయన తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. వాస్తవానికి రామాలయం గేట్లు తెరిచింది రాజీవ్‌గాంధీనేనని, 1986 నాటి కోర్టు తీర్పు ఆధారంగా రామ్‌లల్లా గేట్లు తెరిచినప్పుడు అసలు మోదీ ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ, దేశంలో ధార్మిక చింతనను ప్రోత్సహించింది కూడా రాజీవ్‌గాంధీనేనని, ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే దూరదర్శన్‌లో రామాయణ, మహాభారతాలు ప్రసారం చేశారని చెప్పారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చి మోదీ ప్రధాని అయ్యాకే రామమందిర నిర్మాణానికి అంకురార్పణ జరిగినట్టు ప్రచారం చేస్తున్నారని, వాస్తవానికి రామాలయ అంకురార్పణ బూటాసింగ్ హోంమంత్రిగా ఉన్నప్పుడు రాజీవ్ హయాంలోనే జరిగిందన్నారు. హిందువుల మనోభావాలు గౌరవించింది గాంధీ కుటుంబమైతే.. రాజకీయ స్వార్థం కోసం బీజేపీ దేవుడిని ఉపయోగించుకుంటోందని జీవన్‌రెడ్డి ఆరోపించారు.



బ్రహ్మరథోత్సవానికి పోటెత్తిన భక్తజనం

బ్రహ్మంగారిమఠం: వైఎస్సార్ జిల్లా బ్రహ్మంగారి మఠంలో శనివారం జరిగిన బ్రహ్మరథోత్సవానికి భక్తజనం పోటెత్తారు. జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురుపూజోత్సవాల్లో భాగంగా బ్రహ్మరథోత్సవం నిర్వహించగా.. భక్తులు ఉత్సాహంగా రథాన్ని మాడ వీధుల్లో లాగారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, మహారాష్ట్రల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆదివారం నిర్వహించే మహాప్రసాద వినియోగంతో ఆరాధనోత్సవాలు ముగుస్తాయి.

బ్రహ్మంగారిమఠం రథోత్సవంలో భక్తజన సందోహం

కాంగ్రెస్, బీఆర్ఎస్ డీఎన్ఏ ఒక్కటే

- కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- ఎన్నికల హామీలు అమలుచేసే శక్తి రేవంత్‌రెడ్డికి లేదు
- గెలిచిన ఎమ్మెల్యేలను కాపాడుకునే శక్తి కేసీఆర్‌కు లేదు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



భువనగిరిలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి. చిత్రంలో రామచందర్‌రావు, మనోహర్‌రెడ్డి, బూర నర్సయ్యగౌడ్, ప్రేమేందర్‌రెడ్డి తదితరులు

హనుమకొండ/భువనగిరి: కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల డీఎన్ఏ ఒక్కటేనని, ఆ రెండు పార్టీలు ఒక్కతాను ముక్కలేనని, జెండాలే వేరని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు. శనివారం హనుమకొండ, భువనగిరిలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. హనుమకొండలో కేజీ టు పీజీ యాజమాన్యాల ఆత్మీయ సమ్మేళనం, బీజేపీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై విరుచుకుపడ్డారు. 2004లో కాంగ్రెస్ అధికారంలో ఉండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి పంపించగా, బీఆర్ఎస్ అధికారంలో వచ్చాక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరారని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అదే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని విమర్శించారు. 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం జీతాలు ఇవ్వడానికి రింగ్‌రోడ్డును అమ్మిందని, ఐదు నెలల ముందు మద్యం టెండర్లు నిర్వహించిందని, హైదరాబాద్‌లో స్థలాలు అమ్మిందని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ జీతాలు ఇవ్వడానికి తంటాలు పడుతోందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిపై ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ డబుల్ డిజిట్ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీ

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే శక్తి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేదని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్‌పై ఉన్న వ్యతిరేకతతోనే కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించారు తప్ప.. అభిమానంతో ఆ పార్టీకి ఓట్లు వేయలేదన్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని వివేరా హోటల్‌లో జరిగిన నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికల బీజేపీ సన్నాహక సమావేశానికి కిషన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో ఇక నుంచి ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఫలితం ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలతో కలిసి పోరాడతామని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ మెజారిటీ స్థానాలను గెలుపొందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు కావాల్సింది ప్రశ్నించే గొంతుకలు: కేటీఆర్



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు ప్రస్తుతం కావాల్సింది ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అని, అధికార గొంతులు, ధిక్కార స్వరాలు కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. 'వరంగల్-ఖమ్మం-నల్లగొండ' శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాల్సిందిగా 'ఎక్స్'లో కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. వరంగల్ జిల్లాలోని మారుమూల గ్రామానికి చెందిన ఏనుగుల రాకేశ్‌రెడ్డి సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి ఉన్నత విద్యను చదివాడన్నారు. ప్రజా సేవ లక్ష్యంగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టిన రాకేశ్‌రెడ్డి.. వాగ్ధాటి, పోరాట పటిమ, ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వాన్ని కలిగిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఆర్థిక సంబంధమైన అంశాలపై రాకేశ్‌రెడ్డి పలు పుస్తకాలు కూడా రాశాడని కేటీఆర్ చెప్పారు. పోటీ పరీక్షలకు సన్నద్ధులయ్యే విద్యార్థులు, సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ, హనుమకొండలో మెగా జాబ్ మేళాలు నిర్వహించారన్నారు. విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలు, హక్కులపై రాకేశ్‌రెడ్డి గళం విప్పారని తెలిపారు. ప్రశ్నించే తత్వం, లోతైన విషయ పరిజ్ఞానం ఉన్నందునే రాకేశ్‌రెడ్డిని శాసనమండలి పట్టభద్రుల కోటా ఉపఎన్నికలో తమ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దించినట్లు కేటీఆర్ చెప్పారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి..

వరంగల్-నల్లగొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొంటారు. ఆదివారం ఉదయం 11 గంటలకు భువనగిరి నియోజకవర్గంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో జరిగే సమావేశంలో పాల్గొని అక్కడి ఓటర్లతో మాట్లాడనున్నారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు ఆలేరు నియోజవర్గంలోని ఎమ్మడి నరసింహారెడ్డి గార్డెన్స్‌లో జరిగే సమావేశంలో పాల్గొని ఓటర్లు, నాయకులతో కేటీఆర్ సమావేశం అవుతారు.

తడిసిన ప్రతి ధాన్యపు గింజను మద్దతు ధరకే కొనుగోలు చేస్తాం

రైతులకు మంత్రి ధనసరి సీతక్క హామీ



సాక్షి, హైదరాబాద్: కల్లాల్లో తడిసిన ప్రతి ధాన్యపు గింజను మద్దతు ధరకే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి ధనసరి అనసూయ సీతక్క రైతులకు హామీనిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రైతులెవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షం పరిస్థితులపై రాయ్‌బరేలి ఎన్నికల ప్రచారంలో ఉన్న మంత్రి సీతక్క ఫోన్ ద్వారా అధికారుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఇక నుంచి పంటలకు ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లిస్తుందన్నారు.

అన్నదాతలకు అండగా ఉందాం

కొనుగోలు కేంద్రాలకు బీఆర్ఎస్ కేడర్ వెళ్లాలి

- మాజీ మంత్రి హరీశ్‌రావు సూచన



సిద్దిపేట జోన్: ఆరుగాలం పండించిన రైతు ధాన్యానికి మద్దతు ధర అందేలా, చివరి గింజ వరకు కొనేలా అన్నదాతలకు బీఆర్ఎస్ శ్రేణులు అండగా ఉండాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. ఆయన సిద్దిపేట జిల్లా సిద్దిపేట నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సమస్యలు, సర్కారు వైఫల్యం, పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం అకాల వర్షాలతో అతలాకుతలమవుతున్న రైతులకు కష్టకాలంలో అండగా ఉండి మనోధైర్యం చెప్పాలని కోరారు. రోజుకో మాటతో రైతులను మోసగిస్తున్న ప్రభుత్వాన్ని ఎండగట్టాలన్నారు. రూ.500 బోనస్ ఇచ్చే వరకు పోరాడుదామన్నారు. నియోజకవర్గ పరిధిలో ఆయా కొనుగోలు కేంద్రాలను రోజూ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకోవాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు, రెవెన్యూ, పౌర సరఫరాల అధికారులను సమన్వయం చేసుకొని ధాన్యం కొనేలా చూడాలన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలిగినా తన దృష్టికి తీసుకురావాలని హరీశ్‌రావు సూచించారు.

రైతులను మోసం చేయడమే రైతు రాజ్యమా?

- మాజీ ఎంపీ బి.వినోద్
- ప్రభుత్వ పనితీరుపై ఆరు నెలల్లోనే తీవ్ర అసంతృప్తి
- ఖరీఫ్ సీజన్ పెట్టుబడి సాయంపై స్పష్టత ఇవ్వాలి



సాక్షి, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిలో రైతు రాజ్యమంటే రైతులను మోసం చేయడమేనా అని బీఆర్ఎస్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ఆరు నెలల్లోనే ప్రజల్లో అసంతృప్తి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో వినోద్‌కుమార్ శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. వరి కోతల సమయంలో రైతుబంధు సాయం ఇవ్వడం బాధాకరమని, రాబోయే రోజుల్లో రైతుబంధు ఇస్తారో లేక రైతుభరోసా అమలు చేస్తారో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సన్న వడ్లకే రూ.500 బోనస్ ఇస్తామనే ప్రకటన పార్లమెంట్ ఎన్నికలకు ముందే చెప్పి ఉంటే కాంగ్రెస్ అభ్యర్థులకు కనీసం డిపాజిట్లు కూడా దక్కేవి కాదన్నారు. రైతుభరోసాపై హామీని నిలుపుకునేందుకు ఎకరానికి రూ.15 వేలు ఇచ్చే విషయంలో కేబినెట్ భేటీలో స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతుబంధు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం జమ చేసిన రూ.7,700 కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం తమకు కావాల్సిన కాంట్రాక్టు సంస్థలకు బిల్లులు చెల్లించిందని తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమ, పన్యాల భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం వేలంలో సీఎం, రాహుల్‌కు వాటా


- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- పౌరసరఫరాల గ్లోబల్ టెండర్లలో అక్రమాలు
- ప్రభుత్వానికి రూ.330 కోట్ల నష్టం



సాక్షి, హైదరాబాద్: పౌరసరఫరాల శాఖలో గ్లోబల్ టెండర్ల పేరిట అక్రమాలు జరుగుతున్నాయని, టెండర్ల ప్రక్రియలో కాంగ్రెస్ చేతివాటం స్పష్టంగా కనిపిస్తోందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. పేరుకుపోయిన ధాన్యాన్ని వేలం వేసేందుకు పిలిచిన టెండర్ల అక్రమాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కి ప్రత్యక్ష ప్రమేయం ఉందన్నారు. అక్రమాల నుంచి సమకూరిన సొమ్ములో రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీకి కూడా వాటాలు వెళ్లాయన్నారు. పౌరసరఫరాల సంస్థ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్‌తో కలిసి పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకం అమలుకు అవసరమైన సన్న బియ్యం సేకరణ కోసం పిలిచిన తాజా టెండర్లలోనూ కాంగ్రెస్ నేతలు చేతి వాటం ప్రదర్శించారని ఆయన ధ్వజమెత్తారు. బహిరంగ మార్కెట్ కంటే సన్న బియ్యం రేటును అధికంగా నిర్ణయించడం ద్వారా ప్రభుత్వానికి రూ.330 కోట్ల మేర నష్టం జరిగిందన్నారు. కాంగ్రెస్ నేతలకు అనుకూలంగా ఉండే నాలుగు సంస్థలకు లబ్ధి జరిగేలా టెండర్లలో అక్రమాలు జరిగాయన్నారు. పౌర సరఫరాల శాఖ టెండర్లలో జరిగిన అక్రమాలపై సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేస్తామన్నారు. కాగా, ధాన్యం వేలం టెండర్లను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రహసనంగా మార్చారని రవీందర్ సింగ్ విమర్శించారు. గోదాముల్లో పేరుకు పోయిన 35 లక్షల టన్నుల ధాన్యం వేలం పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి తలుపులు తెరిచిందన్నారు.

మహిళలు సంతోషపడుతుంటే మోదీకి కంటగింపు

మహిళలకు మేలు చేస్తే ఆయన భరించలేకపోతున్నారు: టీపీసీసీ నేత నిరంజన్



సాక్షి, హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ మహిళా వ్యతిరేకి అని ఉచిత బస్సు ప్రయాణం గురించి ఆయన మాట్లాడిన మాటలే అందుకు నిదర్శనమని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు గోసెట్టి నిరంజన్ వ్యాఖ్యానించారు. ఎన్నికల హామీ ప్రకారం రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, తద్వారా మహిళలు సంతోషపడుతుంటే మోదీకి కంటగింపుగా మారిందని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ...మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం మెట్రో సర్వీసులపై ప్రభావం చూపుతున్నాయని, పర్యావరణానికి నష్టం చేస్తున్నాయని ఓ ఇంటర్వ్యూలో ఆయన చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కార్పొరేట్ దిగ్గజాలు తీసుకున్న లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసినప్పుడు మోదీకి లాభనష్టాలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. వెంటనే తెలంగాణ మహిళాలోకానికి ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రంజాన్ సందర్భంగా పాలస్తీనా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధాన్ని రెండు రోజులు ఆపించానని ప్రధాని మోదీ చెబుతున్నారని, ముస్లిం దేశాలతో దోస్తీ చేస్తున్న ఆయనకు భారతదేశంలోని ముస్లింలంటేనే ద్వేషమా అని ప్రశ్నించారు. ఓట్ల కోసం మోదీ రోజుకో వేషం వేస్తూ రోజుకో మాదిరిగా మాట్లాడుతున్నారని నిరంజన్ విమర్శించారు.

సాక్షి ఫ్యామిలీ
కరీంనగర్
ఆదివారం ॥ 19-5-2024

వైరల్





మున్నీ... చదువులోనూ ఫాస్టే... ఫస్టే!

బాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'భజరంగీ భాయిజాన్'లో 'మున్నీ'గా నటించిన చిన్నారి హర్షాలీ మల్హోత్రా ప్రేక్షకుల చప్పట్లతో 'భేష్' అనిపించుకుంది. తొలి సినిమాతోనే నటనలో ఫస్ట్ క్లాస్ మార్కులు కొట్టేసింది. తాజా విషయానికి వస్తే మున్నీ సీబీఎస్ఈ టెన్త్ గ్రేడ్‌లో 83 శాతం మార్కులు స్కోర్ చేసింది. ఈ సంతోషాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్న వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. స్టడీస్, షూట్స్, కథక్ క్లాస్‌లను బ్యాలెన్స్ చేస్తూ చదువులో మంచి మార్కులు తెచ్చుకున్న హర్షాలీ మల్హోత్రాను నెటిజనులు అభినందించారు.

టొమాటొ... కొంటరా కొనరా



బెంగళూరు కూరగాయల మార్కెట్‌లోని ఒక ఫొటో ట్రెండ్‌గా మారింది. చాలా షాప్‌లలో ఆ ఫొటోను గోడలకు వేలాడదీస్తున్నారు. లెక్క ప్రకారం అయితే షాప్‌లలో అభిమాన తారల పోస్టర్లు కనిపిస్తాయి

బెంగళూరు కూరగాయల మార్కెట్‌లోని టొమాటో స్టాల్‌లో వేలాడదీసిన పెద్ద ఫొటోలో ఒక మహిళ గుడ్లురుముతూ కోపంగా చూస్తుంటుంది. ఏ కారణం వల్ల ఇట్టి టెర్రిఫిక్ ఫొటోను వేలాడదీశారు అనే గండికోట రహస్యం గురించి తెలియకపోయినా ఈ వీడియో మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది

'ఊహించుకున్నవారికి ఊహించుకున్నంత మహదేవా' అన్నట్లుగా ఒక్కొక్కరూ ఒక్కో రకంగా ఈ ఫొటోకు భాష్యం చెబుతున్నారు.

'బేరం అడుతున్నావా! అదేం కుదరదు. చచ్చినట్లు కొనాల్సిందే... అని కస్టమర్‌ని బెదిరిస్తున్నట్లుగా ఉంది' అని ఒక యూజర్ కామెంట్ పెట్టాడు.

చాందినీ అమ్మ



కొన్ని కోరికలు ఎప్పటికీ తీరవు. కొన్ని ఎప్పటికో గాని తీరవు. 35 ఏళ్ల క్రితం 'చాందిని' సినిమా చూసి శ్రీదేవిలా అలాంటి లొకేషన్‌లో డాన్స్ చేస్తే ఎలా ఉంటుందనుకుందామె. 35 ఏళ్ల తర్వాత ఆ కోరిక తీరింది. 'తేరె మేరె హోటోంపె' అనే పాటకు ముంబైకి చెందిన అనిత వడేకర్ అనే మహిళ డాన్స్ తెగ వైరల్ అవుతోంది.

1989లో రిలీజైన 'చాందిని' సినిమా భారీ హిట్ అయ్యింది. శ్రీదేవిని దేశంలోనే నంబర్ 1 హీరోయిన్‌గా నిలబెట్టింది. ఏ మూల చూసినా ఏ షాపు వెతికినా చాందినీ చీరలు, చాందినీ చుడీదార్లు విపరీతంగా అమ్ముడుపోయాయి. చాందిని పాటలు కూడా సూపర్ హిట్. 'మేరే హాతోంమే', 'చాందిని ఓ మేరి చాందిని', 'లగీ ఆజ్ సావన్ కీ'... ఇవన్నీ రేడియోల్లో టీవీల్లో మారుమోగాయి. వాటితో పాటు 'తేరే మేరే హోటోంపే మిత్వా'... పాట కూడా ఆదరణ పొందింది. విదేశాల్లో పర్వత ప్రాంతాల పచ్చదనంలో తీసిన ఈ పాటలో శ్రీదేవి రిషి కపూర్‌తో వేసే స్టెప్స్ కోసం జనం విరగబడ్డారు. ఆ పాటను గుర్తు పెట్టుకుని అలా డాన్స్ చేయాలనుకున్న ముంబైకి చెందిన అనిత వడేకర్ దాదాపు 35 ఏళ్ల తర్వాత హిమాచల్ ప్రదేశ్ వెళ్లింది. అక్కడ సేమ్ చాందినీ సినిమాలోని లొకేషన్ చూసి తన మనసులోని ముచ్చట తీర్చుకుంది. 'తేరే మేరే హోటోంపే మిత్వా' పాటకు శ్రీదేవిలాగానే పరవశంతో నాట్యం చేసింది. ఆమె కొడుకు ఆవి వడేకర్ షూట్ చేసి 'అమ్మ 40 ఏళ్ల కల' అంటూ ఇన్‌స్టాలో పోస్ట్ చేశాడు. కొద్ది గంటల్లోనే పది లక్షల లైకులు కొట్టి అనిత వడేకర్‌ను ప్రశంసించారు. ఇన్నాళ్లకైనా ఒక సరదా కోరిక నెరవేర్చుకున్నందుకు ముచ్చటపడ్డారు. వయసుదేముంది పక్కన పడేస్తే పడి ఉంటుంది... మనసులోని ఉత్సాహం ముఖ్యం అంటూ ఇలా ఏవైనా కోరికలున్నవారు 'తుజే దేఖాతో ఏ జానా సనమ్'లాంటి పాటలకు డాన్స్ చేయడానికి లొకేషన్స్ వెతుక్కుంటున్నారు.



హాయ్ హాయ్ హోయ్ హోయ్... ఎవరీ అమ్మాయి?

పాకిస్తాన్ గాయకుడు చాహత్ ఫతే అలీఖాన్ పాడిన 'హాయ్ హాయ్ హోయ్ హోయ్ బదో బది' పాట వైరల్ సెన్సేషన్ అయింది. కంటెంట్ క్రియేటర్‌లు వివిధ ప్లాట్‌ఫామ్‌లలో ఈ వైరల్ సాంగ్‌ను ఉపయోగించుకుంటున్నారు. డ్యాన్స్ నుంచి కామెడీ స్కెచ్‌ల వరకు ఈ పాట ఎక్కడ చూసినా వినిపిస్తోంది. ఈ మ్యూజిక్ వీడియోలో ఖాన్‌తో పాటు పాకిస్థాన్ నటి వజ్జన్ రావు రంగర్ కనిపిస్తుంది.

ఈ వైరల్ పాట పుణ్యమా అని 'ఎవరీ అమ్మాయి' అని ఆమె గురించి సమాచారం కోసం నెటిజనులలో ఎంతోమంది గూగుల్‌లో వెదుకుతున్నారు.

రావును 'హాయ్ హాయ్' పాటకు వచ్చిన స్పందన గురించి అడిగితే, మామూలుగానైతే....

'చెప్పలేనంత సంతోషంగా ఉంది' అనే సమాధానం వినిపించాలి. అయితే ఒక ఇంటర్వ్యూలో ఆమె ఇచ్చిన సమాధానం మాత్రం దీనికి విరుద్ధంగా ఉంది.

'ఈ పాట నా కెరీర్‌ను నాశనం చేసేలా ఉంది' అని వాపోయింది.

దీనికి కారణం 'ఈ పాటలో మీరు కనిపించడం ఏమిటి' అని కొద్దిమంది ఆమెను ట్రోల్ చేశారు.

సెల్ఫ్-కూలింగ్ వాటర్ బాటిల్

ఖరీదైన సౌకర్యాలు సమకూర్చుకునేంత సంపద పేదల దగ్గర లేకపోవచ్చు. అయితే ప్రత్యామ్నాయ ఐడియాలకు మాత్రం కొదవ లేదు అని చెప్పే వీడియో ఇది. ఒక మూరుమూల గ్రామంలో ఒక పేదింటి మహిళ 'ఫ్రిడ్జ్ అవసరం లేకుండా వాటర్‌ను సింపుల్‌గా ఇలా కూల్ చేసుకోవచ్చు' అంటూ ఒక వాటర్‌బాటిల్‌లో నీళ్ల పోసి దానికి తడి వస్త్రం చుట్టి చెట్టు కొమ్మలకు వేలాడదీసింది. పావు గంటలో ఆ నీళ్ల చల్లబడ్డాయి. 'తడి వస్త్రం బాటిల్ లోపల ఉన్న వేడిని బయటికి లాగుతుంది. మా ఊళ్లో అందరం ఇలాగే చేస్తాం' అంటుంది ఆ యువతి. నిజానికి గతంలోకి వెదుక్కుంటూ వెళితే, ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో ఇలాంటి సింపుల్ అండ్ ఎఫెక్టివ్ ఆర్గానిక్ ట్రిక్స్ ఎన్నో ఉన్నాయి. ఇలాంటి ఐడియాలన్నీ పర్యావరణానికి హాని కలిగించనివే.



పాపులర్ కంటెంట్ క్రియేటర్ దివ్య సిన్హా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో వైరల్ అయింది.

అకటా... నడి బజార్‌లో లక లక లక

'కంటెంట్ క్రియేటర్‌లు తలుచుకుంటే వైరల్‌కు కొదవా!' అన్నట్లుగా ఉంది పరిస్థితి. వీడియో వైరల్ చేయడానికి వారు చిత్రవిచిత్రములు చేయగలరని మరోసారి నిరూపించిన వైరల్ వీడియో ఇది. ప్రీతి థాపా అనే క్రియేటర్ చంద్రముఖి గెటప్‌లో డ్యాన్స్ చేసింది. ఇందులో వింతేముంది అనిపించవచ్చు. అయితే ప్రీతి డ్యాన్స్ చేసింది స్టేజీ మీద కాదు. ఇంట్లో కాదు. ఏకంగా అస్సాంలోని గువాహటి చౌరస్తాలో.


ఈ వీడియోకు వచ్చిన విశేష ఆదరణ చూసి సంతోషంతో.... 'గయ్స్, మీకు కృతజ్ఞతలు తెలియజేయడానికి నాకు మాటలు రావడం లేదు' అని స్పందించింది ప్రీతి.

'మీకు సంతోషంతో మాటలు రాకపోవడం సరే, మాకు మాత్రం షాక్‌తో నోట మాట రాలేదు. రోడ్డుపై డ్యాన్స్ ఏమిటీ!' అని వెక్కిరించారు కొందరు నెటిజనులు.

'మీ డ్యాన్స్ స్కిల్స్ సంగతి ఎలా ఉన్నా ముందు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించడం నేర్చుకోండి' అని కొందరు సలహా ఇచ్చారు.



హెల్త్



ట్రాన్సియెంట్ ఇస్కిమిక్ అటాక్

హెచ్చరికలను పట్టించుకోండి... పక్షవాతాన్ని రానివ్వకండి!!

పక్షవాతం వచ్చే ముందు దేహం కొన్ని హెచ్చరికలు పంపుతుంది. వాటిని పరిగణనలోకి తీసుకుని అప్రమత్తమైతే జీవితాంతం మరొకరిపై ఆధారపడి ఉస్సూరుమంటూ బతకాల్సిన దయనీయమైన పరిస్థితి తప్పుతుంది. అవేమిటో తెలుసుకుందాం...

పక్షవాతం వస్తే చాలామందిలో ఒక వైపు కాలూ, చేయి పడిపోవడం; మాట చక్కగా రాకపోవడం వంటి తీవ్రమైన పరిణామాలు చోటు చేసుకుంటాయి. అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే దేహం పంపించే ముందస్తు హెచ్చరికల 'ట్రాన్సియెంట్ ఇస్కిమిక్ అటాక్' (టీఐఏ)తోనే జాగ్రత్త పడాలి. అచ్చం ఇది పక్షవాతం లాగే కనిపించినా శాశ్వతంగా ఒకరిపై ఆధారపడాల్సిన పరిస్థితిని కల్పించదు. కానీ ఆ తర్వాత రికరెన్స్ అంటూ మళ్లీ వచ్చే పక్షవాతంతో మాత్రం శాశ్వత నష్టం జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇలా అటాక్ వచ్చిన ఇరవై శాతం మందిలో మళ్లీ పక్షవాతం వచ్చే అవకాశం ఉంది. అందుకే టీఐఏ కనిపించిన వెంటనే కారణాలను గుర్తించి, తగిన చికిత్స తీసుకుంటే రికరెన్స్‌ను నివారించవచ్చు.

లక్షణాలు

● దేహంలో ఒక వైపు చేయి లేదా కాలూ బలహీనంగా అనిపించడం లేదా కాసేపు పడిపోయినట్లుగా కావడం ●అకస్మాత్తుగా ఒక కన్ను (కొన్నిసార్లు రెండు కళ్లూ) కాసేపు కనిపించకపోవడం లేదా ఒకే వస్తువు రెండుగా కనిపించడం ● మాట సరిగా రాకపోవడం లేదా ముద్దముద్దగా రావడం ● ముఖంలోని ఓ పక్కభాగం అకస్మాత్తుగా బలహీనపడటం.

ఈ లక్షణాలు కొన్ని కొద్ది నిమిషాల పాటు కనిపించి తగ్గిపోతాయి. కానీ పక్షవాతం వచ్చినప్పుడు కనిపించే ఈ లక్షణాలే చాలాకాలం పాటు లేదా జీవితాంతం ఉండిపోతాయి.



డా॥ బి.చంద్రశేఖర్‌రెడ్డి
సీనియర్ న్యూరోఫిజీషియన్

టీఐఏకు కారణాలు

● గుండెలోనూ / మెదడుకు సరఫరా చేసే రక్తనాళాల్లోనూ రక్తం గడ్డకట్టి, రక్తప్రవాహంలో కొట్టుకుపోయే క్రమంలో మెదడులోని రక్తనాళాల్లో ఇరుక్కుపోయి అక్కడ రక్తసరఫరాకు అడ్డుపడటం ● మెదడుకు రక్తాన్ని చేరవేసే ప్రధాన రక్తనాళాలుగానీ లేదా మెదడులోని రక్తనాళాలు సన్నబారడం. (ఇది కాస్త అరుదు)

ముప్పు ఎవరెవరిలో...

● అధిక రక్తపోటు, డయాబెటిస్ ఉన్నవారిలో ● గుండెకు సంబంధించిన వ్యాధులతో బాధపడేవారిలో ● పొగతాగడం, మద్యం అలవాటు ఉన్నవారిలో ● రక్తంలో కొవ్వులు ఎక్కువగా ఉండేవారిలో ● నిద్రలో గురక పెట్టే వారిలో.

నిర్ధారణ పరీక్షలు: ● 'టీఐఏ'లో కనిపించే సాధారణ లక్షణాల ఆధారంగా ● బ్రెయిన్ ఎమ్మారై ● కెరోటిడ్ డాప్లర్ ఈసీజీ ● 2డీ ఎకో ● బ్లడ్ కోయాగ్యులేషన్ పారామీటర్స్ వంటి పరీక్షలు.

చికిత్స : ● టీఐఏకు, పక్షవాతానికీ (బ్రెయిన్‌స్ట్రోక్‌కు) చికిత్సలో ఎలాంటి మార్పూ ఉండదు. లక్షణాలే కాదు... చికిత్స ప్రక్రియలూ ఒకేలా ఉంటాయి. కాకపోతే టీఐఏ వచ్చాక దాన్ని గుర్తించి, తగిన చికిత్స తీసుకున్నవారు ముున్ముందు బ్రెయిన్‌స్ట్రోక్ బారిన పడకుండా తప్పించుకునే అవకాశాలు చాలా ఎక్కువ ● రక్తాన్ని పలుచబార్చే ఆస్పిరిన్, క్లోపిడోగ్రెల్, అసిట్రోమ్, స్టాటిన్స్ వంటి మందులను సూచిస్తారు. వీటిని జీవితాంతం వాడాల్సిన అవసరముంటుంది ● రక్తనాళాలు 70 శాతం కంటే ఎక్కువగా సన్నబడితే స్టెంట్స్ వేయడం లేదా ఎండరాక్టమీ వంటి ప్రక్రియల్ని నిర్వహిస్తారు.

హైబీపీకి బ్రేకు వేయాలంటే అరటి, పెరుగు బెటరు..!



జీర్ణవ్యవస్థకు మేలు చేసే మంచి బ్యాక్టీరియా ఉన్నందుకే పెరుగును నేచురల్ ప్రో-బయాటిక్ ఆహారం అంటారు. అరటిలో పొటాషియమ్ లవణాలుంటాయి. ఇటు అరటి, అటు పెరుగు... ఈ రెండూ రక్తపోటు (హైబీపీ)ని సమర్థంగా అదుపు చేస్తాయని ఆస్ట్రేలియాలో నిర్వహించిన పరిశోధనల్లో తేలడం మాత్రమే కాదు... ఆ సంగతి 'హైపర్‌టెన్షన్' అనే హెల్త్‌జర్నల్ లోనూ ప్రచురితమైంది. హైబీపీ రాకముందే నివారించాలంటే... అందుకు అరటి, పెరుగు, తియ్యటి మజ్జిగ బాగా ఉపయోగపడతాయి. వాటితోపాటు ఇంకా పూర్తిగా పులవకుండా... అందుకు సంసిద్ధంగా ఉన్న అట్ల పిండితో వేసే అట్లు, ఇడ్లీ వంటివి తీసుకుంటే కూడా హైబీపీ నేచురల్‌గానే నివారించవచ్చని వైద్య పరిశోధకులు, న్యూట్రిషన్ నిపుణులు పేర్కొంటున్నారు.

నిద్రలేమిని నివారించుకోవాలంటే..!



నగరజీవితం ప్రతి మారుమూల పల్లెల్నీ తాకాక, జీవితాల్లోకి సెల్‌ఫోన్ దూసుకువచ్చాక ప్రధానంగా మొన్న కరోనా అందరినీ తాకి వెళ్లాక నిద్రలేమి ఓ పెద్ద సమస్యగా మారింది. రాత్రి ఒంటిగంటా, రెండు వరకూ నిద్రపట్టకపోవడం మామూలేంది. వైద్యపరిభాషలో 'ఇన్‌సామ్నియా డిజార్డర్' అని పిలిచే ఈ సమస్య ఆరోగ్యానికి చాలా చేటు చేస్తుంది. నిద్రను దూరం చేసే అంశాలేమిటో, నిద్రపట్టేదెలాగో తెలిపేదే ఈ కథనం.

నిద్రలేమి సమస్య అందరిలో ఒకలా ఉండదు. కొందరికి రాత్రి చాలా ఆలస్యంగా నిద్రపట్టవచ్చు. కొందరికి త్వరగా నిద్రపట్టినప్పటికీ, కాసేపటికే మెలకువ వచ్చి... ఇక ఆపైన ఎంత ప్రయత్నించినా నిద్ర రాకపోవచ్చు. కొందరికి ఏ తెల్లవారుజామున మూడు, మూడున్నరకు మెలకువ వచ్చాక... మళ్లీ ఏ ఆరు, ఏడు గంటలప్పుడో నిద్ర రావడం, కానీ ఎలాగూ తెల్లవారిపోయింది కదాని బలవంతంగా నిద్రలేస్తే... రోజంతా డల్‌గానూ ఉండవచ్చు. ఇవన్నీ నిద్రలేమి సమస్యలే. నిద్రలేమి రెండు రకాలుగా ఉండవచ్చు. మొదటిది తాత్కాలిక నిద్రలేమి, రెండోది దీర్ఘకాలిక నిద్రలేమి. మొదటిది కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. అదే మూడు వారాల కంటే ఎక్కువకాలంగా బాధిస్తుంటే దాన్ని క్రానిక్ ఇన్‌సామ్నియాగా చెప్పవచ్చు. కారణాలను బట్టి నిద్రలేమిలో మరో రెండు రకాలుంటాయి. అవి...

● **ప్రైమరీ ఇన్‌సామ్నియా :** నిర్దిష్టమైన ఎలాంటి కారణాలూ లేకుండా మామూలుగా నిద్రపట్టకపోవడాన్ని 'ప్రైమరీ ఇన్‌సామ్నియా' అంటారు.

* * *

● **సెకండరీ ఇన్‌సామ్నియా :** ఇతరత్రా ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉండటం వల్ల వచ్చే నిద్రలేమిని 'సెకండరీ ఇన్‌సామ్నియా' అంటారు. అంటే మానసిక సమస్యలతో బాధపడుతుండటం లేదా గ్యాస్ వల్ల కలిగే ఛాతీలో మంట, ఆస్తమా, క్యాన్సర్ (కొన్ని సందర్భాల్లో క్యాన్సర్‌కు తీసుకునే చికిత్సల వల్ల కూడా); గుండెజబ్బులు, కీళ్లనొప్పులు లేదా దేహంలో మరెక్కడైనా తీవ్రమైన నొప్పి వల్ల నిద్రపట్టకపోవడం; కొన్ని సందర్భాల్లో మత్తుపదార్థాలను అధికంగా తీసుకున్నప్పుడూ నిద్రకు దూరం కావడం మామూలే. పట్టరాని సంతోషమూ లేదా భరించలేనంత దుఃఖం వల్ల కూడా నిద్రపట్టకపోవచ్చు. ఇలా వచ్చే నిద్రలేమిని 'సెకండరీ ఇన్‌సామ్నియా'గా చెప్పవచ్చు.

ఇన్‌సామ్నియాకు కారణాలు

● చిన్నతనంలో తీవ్రవేదనకు గురికావడం ● డిప్రెషన్, యాంగ్జైటీ వంటి మానసిక సమస్యలు ● నిద్రమేల్కొని షిఫ్టుల్లో పనిచేయడం ● వాతావరణ పరిస్థితులు (పెద్ద పెద్ద శబ్దాలు, తీక్షణమైన కాంతి, ఎక్కువ వేడి/చలి) ● జీవితంలో అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు (ప్రియమైన వారి మరణం, అకస్మాత్తుగా ఉద్యోగం మారడం, విడాకుల వంటివి) ● కొన్ని రకాల మందులతో (ఉదా: అలర్జీ, ఆస్తమా, డిప్రెషన్, బీపీలకు వాడే కొన్ని మందులు).

* * *

● **మేనేజ్‌మెంట్ / చికిత్స :** తాత్కాలిక నిద్రలేమికి చికిత్స అవసరం లేదు. కాకపోతే వేళకు నిద్రపోవడం వంటి మంచి అలవాట్ల ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు. కానీ దీర్ఘకాలిక నిద్రలేమి ఉన్నప్పుడు ఏ కారణాల వల్ల ఇలా జరుగుతుందో చూడాలి. అంటే... మానసిక సమస్యల వల్లనా లేదా ఏవైనా శారీరక సమస్యలున్నాయా అని పరీక్షలు జరపాల్సిన అవసరముంటుంది. మానసిక సమస్యలతో ఇలా జరుగుతుంటే తగిన చికిత్స తీసుకోవాలి. ● నిద్రమాత్రలు వాడటం ఒక చికిత్స. అయితే ఇవి తాత్కాలికంగానే వాడాలి. బాధితులు వాటికి అలవాటు పడే (అడిక్షన్‌కు) అవకాశం ఉంటుంది. అప్పుడు వాటిని వదిలించడానికి మరో చికిత్స చేయాల్సిరావచ్చు. అందుకే వాటిని దీర్ఘకాలం వాడటం సరికాదు. అందువల్ల జీవనశైలి మార్పులతో వేళకు నిద్రపోయేలా చేసుకోవడం మంచిది.

నిద్రలేమి నివారణ ఇలా... ● వేళకు నిద్రపోవాలి. నిద్రకు అరగంట ముందర గోరువెచ్చని నీటితో స్నానం చేయడం మంచిది ● మధ్యాహ్నం నిద్ర ఓ పవర్‌న్యాప్‌లా అరగంట చాలు. ఒకవేళ మధ్యానం చాలాసేపు నిద్రపోతే అది రాత్రి నిద్రకు చేటుగా మారవచ్చు ● కెఫిన్ మోతాదు ఎక్కువగా ఉండే కాఫీతో పాటు కొన్ని కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి ● సిగరెట్లలోని నికోటిన్‌తో కూడా నిద్రను దూరం చేస్తుంది. ● ఆల్కహాల్‌తో నిద్ర పట్టినప్పటికీ ఒక్కోసారి తెల్లవారుజామున మెలకువ వచ్చి మళ్లీ నిద్రపట్టకపోవడం, నిద్ర సమయం తగ్గిపోవడం మామూలే. అందుకే మద్యం అలవాటుకు దూరంగా ఉండాలి ● వ్యాయామంతో అలసిపోతే బాగా నిద్రపడుతుంది. అయితే నిద్రపోవడానికి 4-5 గంటల ముందు వ్యాయామం చేయకూడదు. ● పడక గదిలో టీవీ ఎట్టిపరిస్థితుల్లో ఉండకూడదు ● తీవ్రమైన ఉద్విగ్నత, ఆందోళన నిద్రను దూరం చేసే అంశాలు. అందుకే మానసిక ప్రశాంతత అవసరం. ఇందుకోసం యోగా, ధ్యానం చాలావరకు ఉపయోగపడతాయి ●నిద్ర టైముకు అరగంట ముందర గోరువెచ్చని పాలు తాగాలి. అందులోని ట్రిప్టోఫాన్ అనే ఎసెన్షియల్ అమైనో యాసిడ్ మంచి నిద్ర పట్టేలా చేస్తుంది. నిద్రమాత్ర కంటే ఇది చాలా ఆరోగ్యకరమైన అలవాటని గుర్తుంచుకోవాలి.



డాక్టర్ కిషన్ శ్రీకాంత్ జువ్వా
స్లీప్ స్పెషలిస్ట్ అండ్ పల్మనాలజిస్ట్



అంచనాలను అందుకోలేకపోయాను: రోహిత్ శర్మ

ఐపీఎల్ తాజా సీజన్‌లో తాను అనుకున్న విధంగా రాణించలేకపోయానని, అంచనాలను అందుకోవడంలో విఫలమయ్యానని ముంబై ఇండియన్స్ బ్యాటర్, భారత కెప్టెన్ రోహిత్ శర్మ వ్యాఖ్యానించాడు. అయితే దాని గురించి ఇప్పుడు అతిగా ఆలోచించడం అనవసరమని అతను అభిప్రాయపడ్డాడు. 'ఒక బ్యాటర్‌గా నేను స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదనేది వాస్తవం. ఇప్పుడు దానిని విశ్లేషించి లాభం లేదని ఇన్నేళ్ల అనుభవం ద్వారా తెలుసుకున్నాను. ఇప్పుడు మానసికంగా కాస్త ప్రశాంతంగా ఉండటం అవసరం. ప్రాక్టీస్ కొనసాగిస్తూ ఆటను మెరుగుపర్చుకోవడమే నేను చేయగలిగింది' అని రోహిత్ స్పష్టం చేశాడు. ఐపీఎల్ సీజన్ తమ జట్టు ప్రణాళికల ప్రకారం సాగలేదని, ఎన్నో తప్పులు చేశామన్న రోహిత్ శర్మ...తాము గెలవాల్సిన మ్యాచ్‌లను స్వల్ప తేడాతో చేజార్చుకున్నామని అన్నాడు. మరో వైపు భారత జట్టు విషయంలో తనకు ఎలాంటి సందేహాలు లేవని కెప్టెన్ అన్నాడు. ఐపీఎల్ ప్రదర్శనతో సంబంధం లేకుండా జట్టులోని ప్రతీ ఒక్కరికీ తమ బాధ్యతలేమిటో స్పష్టంగా తెలుసని అతను పేర్కొన్నాడు.

బెంగళూరు అద్భుతం

బెంగళూరుతో మ్యాచ్‌లో చెన్నై విజయలక్ష్యం 219 పరుగులు...కానీ ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే 201 పరుగులే చేస్తే చాలు...తడబడుతూనే సాగిన ఛేదన చివరిలో ఉత్కంఠను పెంచింది. ఆఖరి ఓవర్లో 17 పరుగులు చేస్తే చాలు... ఐపీఎల్ ప్రమాణాలు, ఈ సీజన్‌లో ఆట చూస్తే ఇది సునాయాసమే అనిపించింది. యశ్ దయాళ్ వేసిన తొలి బంతినే ధోని సిక్సర్‌గా మలచడంతో చెన్నై బృందంలో ఆనందం. సమీకరణం 5 బంతుల్లో 11 పరుగులుగా నిలిచింది. కానీ రెండో బంతికి ధోని అవుట్ కావడంతో పరిస్థితి మారిపోయింది. తర్వాతి రెండు బంతుల్లో శార్దుల్ సింగిల్ మాత్రమే తీయగా... చివరి రెండు బంతులకు జడేజా బ్యాట్ కూడా తగిలించలేకపోయాడు! దాంతో ఆర్‌సీబీ సంబరాలు షురూ అయిపోయాయి. టోర్నీ తొలి 8 మ్యాచ్‌లలో ఒకటి మాత్రమే గెలిచి వరుసగా 6 ఓడి అందరూ లెక్కలోంచి తీసేసిన తర్వాత బెంగళూరు అద్భుతం చేసింది. ఇప్పుడు వరుసగా ఆరు విజయాలతో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఆర్‌సీబీ సమష్టితత్వం ముందు ఓడిన సూపర్ కింగ్స్ లీగ్ దశకే పరిమితమైంది. ఇక మిగిలింది ధోని తన చివరి ఐపీఎల్ మ్యాచ్ ఆడేశాడా అనే చర్చ మాత్రమే!



ప్లే ఆఫ్స్‌కు చేరిన ఆర్‌సీబీ • చివరి మ్యాచ్‌లో ఘన విజయం • 27 పరుగులతో ఓడిన చెన్నై

బెంగళూరు: ఐపీఎల్ డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ఈ సారి లీగ్ దశలో నిష్క్రమించింది. ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో విజయాల పోరాటం చేస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) 27 పరుగులతో గెలిచి 'ప్లే ఆఫ్స్'కు అర్హత సాధించింది. ముందుగా బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 218 పరుగులు చేసింది. డుప్లెసిస్ (39 బంతుల్లో 54; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), విరాట్ కోహ్లి (29 బంతుల్లో 47; 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), రజత్ పటిదార్ (23 బంతుల్లో 41; 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరిపించారు. అనంతరం చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 191 పరుగులు చేసి ఓడింది. రచిన్ రవీంద్ర (37 బంతుల్లో 61; 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), జడేజా (22 బంతుల్లో 42 నాటౌట్; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) రాణించారు.

కోహ్లి, డుప్లెసిస్ దూకుడు

రెండో ఓవర్ నుంచే ఓపెనర్లు కోహ్లి, డుప్లెసిస్‌లు చెన్నై బౌలర్లపై విరుచుకుపడ్డారు. మూడో ఓవర్లో కోహ్లి రెండు భారీ సిక్సర్లు బాదగా... వర్షం వచ్చి మ్యాచ్‌ను ఆపేసింది. అప్పుడు ఆర్సీబీ స్కోరు 31/0. తర్వాత తెరిపినిచ్చాక స్పిన్ ప్రయోగంతో వేగం తగ్గింది. ఏడో ఓవర్లో జట్టు స్కోరు 50కి చేరింది. జడేజా, సాన్‌ట్నర్ బౌలింగ్‌లో సిక్స్‌లు బాదిన కోహ్లి అదే ఊపులో మరో సిక్సర్‌కు ప్రయత్నించి బౌండరీ లైన్ వద్ద మిచెల్‌కు క్యాచ్ ఇచ్చాడు. పటిదార్ క్రీజులోకి రాగా డుప్లెసిస్... జడేజా వేసిన 11వ ఓవర్లో ఫోర్, 2 సిక్స్‌లు బాదాడు. 12వ ఓవర్లో జట్టు స్కోరు వందకు చేరగా డుప్లెసిస్ 35 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. కాసేపటికే సందేహాస్పద రనౌట్‌తో డుప్లెసిస్ క్రీజ్ వీడాడు. ఈ దశలో లైఫ్ వచ్చిన గ్రీన్ (17 బంతుల్లో 38 నాటౌట్; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) పటిదార్‌తో కలిసి ధనాధన్ ఆటతీరుతో బెంగళూరు ఇన్నింగ్స్‌ను వేగంగా నడిపించాడు. 15 ఓవర్లలో 138/2 స్కోరు చేసింది. ఆ తర్వాత బ్యాటర్ల జోరు మరింత పెరిగింది. చివరి 5 ఓవర్లలో బెంగళూరు 80 పరుగులు రాబట్టడం విశేషం.

రాణించిన రచిన్

ఇన్నింగ్స్ మొదటి ఓవర్ వేసిన మ్యాక్స్‌వెల్ తొలి బంతికే కెప్టెన్ రుతురాజ్ (0)ను డకౌట్ చేశాడు. తర్వాత మిచెల్ (4) కోహ్లి క్యాచ్‌తో వెనుదిరిగాడు. ఈ దశలో రహానే, రచిన్ రవీంద్ర వికెట్‌కు ప్రాధాన్యమివ్వడంతో వేగం మందగించింది. మూడో వికెట్‌కు 66 పరుగులు జోడించాక రహానె (22 బంతుల్లో 33; 3 ఫోర్లు, 1 సిక్స్) నిష్క్రమించాడు. రచిన్ 31 బంతుల్లో అర్ధసెంచరీ సాధించాడు. అయితే స్వల్ప వ్యవధిలో రచిన్ రనౌట్ కాగా, దూబే (7)ను గ్రీన్ పెవిలియన్ చేర్చాడు. సాన్‌ట్నర్ (3)ను డుప్లెసిస్ కళ్లు చెదిరే క్యాచ్‌తో పంపించాడు. ఈ దశలో జడేజా, ధోని (13 బంతుల్లో 25; 3 ఫోర్లు, 1 సిక్స్) ఆశలు రేపారు.

స్కోరు వివరాలు

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: కోహ్లి (సి) మిచెల్ (బి) సాన్‌ట్నర్ 47; డుప్లెసిస్ రనౌట్ 54; పటిదార్ (సి) మిచెల్ (బి) శార్దుల్ 41; గ్రీన్ నాటౌట్ 38; దినేశ్ కార్తీక్ (సి) ధోని (బి) తుషార్ 14; మ్యాక్స్‌వెల్ (సి) ధోని (బి) శార్దుల్ 16; మహిపాల్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 218. వికెట్ల పతనం:** 1-78, 2-113, 3-184, 4-201, 5-218. **బౌలింగ్:** తుషార్ 4-0-49-1, శార్దుల్ 4-0-61-2, తీక్షణ 4-0-25-0, సాన్‌ట్నర్ 4-0-23-1, జడేజా 3-0-40-0, సిమర్‌జీత్ 1-0-19-0.

చెన్నై సూపర్‌కింగ్స్ ఇన్నింగ్స్: రుతురాజ్ (సి) యశ్ (బి) మ్యాక్స్‌వెల్ 0; రచిన్ రనౌట్ 61; మిచెల్ (సి) కోహ్లి (బి) యశ్ 4; రహానె (సి) డుప్లెసిస్ (బి) ఫెర్గూసన్ 33; దూబే (సి) ఫెర్గూసన్ (బి) గ్రీన్ 7; జడేజా నాటౌట్ 42; సాన్‌ట్నర్ (సి) డుప్లెసిస్ (బి) సిరాజ్ 3; ధోని (సి) స్వప్నిల్ (బి) యశ్ 25; శార్దుల్ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 15; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 191. వికెట్ల పతనం:** 1-0, 2-19, 3-85, 4-115, 5-119, 6-129, 7-190. **బౌలింగ్:** మ్యాక్స్‌వెల్ 4-0-25-1, సిరాజ్ 4-0-35-1, యశ్ 4-0-42-2, స్వప్నిల్ 2-0-13-0, కరణ్ శర్మ 1-0-14-0, ఫెర్గూసన్ 3-0-39-1, గ్రీన్ 2-0-18-1.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ర	పా	నె.ర.రే
కోల్‌కతా	13	9	3	1	19	1.428
రాజస్తాన్	13	8	5	0	16	0.273
హైదరాబాద్	13	7	5	1	15	0.406
బెంగళూరు	14	7	7	0	14	0.459
చెన్నై	14	7	7	0	14	0.392
ఢిల్లీ	14	7	7	0	14	-0.377
లక్నో	14	7	7	0	14	-0.667
గుజరాత్	14	5	7	2	12	-1.063
పంజాబ్	13	5	8	0	10	-0.347
ముంబై	14	4	10	0	8	-0.318

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ర-రద్దు, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

హైదరాబాద్ X పంజాబ్
వేదిక: హైదరాబాద్
మధ్యాహ్నం 3: 30 గంటల నుంచి

రాజస్తాన్ X కోల్‌కతా
వేదిక: గువహటి
రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

నిఖత్ జరీన్‌కు స్వర్ణం

మీనాక్షికి కూడా పసిడి

అస్తానా (కజకిస్తాన్): ప్రపంచ చాంపియన్ బాక్సర్ నిఖత్ జరీన్ మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఎల్డోరా కప్ టోర్నమెంట్‌లో నిఖత్ స్వర్ణ పతకం గెలుచుకుంది. 52 కేజీల విభాగంలో శనివారం జరిగిన ఫైనల్లో నిఖత్ 5-0 పాయింట్ల తేడాతో స్థానిక బాక్సర్, కజకిస్తాన్‌కు చెందిన జజీరా ఉరక్‌బయెవాపై ఘన విజయం సాధించింది. మరో భారత బాక్సర్ మీనాక్షి కూడా పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. 48 కేజీల విభాగం ఫైనల్లో మీనాక్షి 4-1తో రహ్మొనొవా సైదాహొన్ (ఉజ్బెకిస్తాన్)ను ఓడించింది. అయితే ఫైనల్లో ఓడిన మరో ఇద్దరు భారత బాక్సర్లు అనామిక (50 కేజీలు), మనీషా (60 కేజీలు) రజత పతకాలతో సరిపెట్టుకున్నారు. ఓవరాల్‌గా ఈ టోర్నమెంట్‌లో భారత్ మొత్తం 12 పతకాలతో తమ అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసింది. ఇందులో 2 స్వర్ణాలు, 2 రజతాలు, 8 కాంస్యాలు ఉన్నాయి.



ఫైనల్లో సాత్విక్ - చిరాగ్

థాయిలాండ్ ఓపెన్



బ్యాంకాక్: బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్-500 టోర్నమెంట్ థాయిలాండ్ ఓపెన్‌లో భారత జోడి సాత్విక్ సాయిరాజ్ - చిరాగ్ శెట్టి తుది పోరుకు అర్హత సాధించింది. శనివారం జరిగిన పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో టాప్ సీడ్ సాత్విక్ - చిరాగ్ 21-11, 21-12 స్కోరుతో మింగ్ చి ల్యూ - టాంగ్ కాయ్ వీ (చైనీస్ తైపీ)ని చిత్తు చేశారు. అగ్రశ్రేణి భారత ద్వయం జోరు ముందు వరల్డ్ ర్యాంకింగ్స్‌లో 80వ స్థానంలో ఉన్న తైపీ జంట ఏమాత్రం నిలవలేకపోయింది. 35 నిమిషాల్లోనే ఈ పోరు ముగిసింది. నేడు జరిగే ఫైనల్లో చైనాకు చెందిన చెన్ బో యాంగ్ - ల్యూ యీతో సాత్విక్ - చిరాగ్ తలపడతారు. మరో వైపు మహిళల సెమీఫైనల్లో భారత జంట, నాలుగో సీడ్ అశ్విని పొన్నప్ప - తనీషా క్రాస్టో ఫైనల్ చేరడంలో విఫలమయ్యారు. సెమీస్‌లో టాప్ సీడ్, థాయిలాండ్‌కు చెందిన జొంగోల్ఫాన్ కిటితరకుల్ - రవీందా ప్రజోంగయ్ 21-12, 21-20తో అశ్విని-తనీషాను ఓడించారు.

హార్దిక్ పాండ్యాకు జరిమానా

ముంబై: లక్నోతో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ నమోదు చేసిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై గవర్నింగ్ కౌన్సిల్ చర్య తీసుకుంది. ఈ సీజన్‌లో ముంబై ఇలాంటి తక్కువ ఓవర్ రేట్ నమోదు చేయడం మూడో సారి. దాంతో పాండ్యా రూ. 30 లక్షల జరిమానా వేయడంతో పాటు ఒక మ్యాచ్ సస్పెన్షన్ కూడా విధించింది. అయితే ఈ సీజన్‌లో ముంబైకి ఇదే చివరి మ్యాచ్ కావడంతో పాండ్యా శిక్ష మరో ఏడాదికి వాయిదా పడింది. వచ్చే ఐపీఎల్ తొలి మ్యాచ్‌కు పాండ్యా దూరమవుతాడు. మరో వైపు ముంబై జట్టులోని ఇతర సభ్యులందరికీ కూడా ఒక్కొక్కరికి రూ. 12 లక్షల జరిమానా పడింది. సీజన్‌లో 4 మ్యాచ్‌లే గెలిచిన ముంబై 8 పాయింట్లతో ఆఖరి స్థానంలో నిలిచింది.




సినిమా


● సూర్య

దీపావళికి కంగువ?

సూర్య హీరోగా నటించిన తాజా చిత్రం 'కంగువ'. ఈ ఫ్యాంటసీ యాక్షన్ థ్రిల్లర్ మూవీకి శివ దర్శకత్వం వహించగా, దిశా పటానీ హీరోయిన్‌గా, బాబీ డియోల్, యోగిబాబు కీలక పాత్రధారులుగా నటించారు. కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. కాగా 'కంగువ' సినిమాను ఈ ఏడాది దీపావళి సందర్భంగా విడుదల చేసే ఆలోచనలో ఉన్నారట మేకర్స్. డిఫరెంట్ టైమ్స్ లైన్స్‌లో సాగే ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదలవుతుందని, తొలి భాగం ఈ ఏడాదిలో, మలి భాగం వచ్చే ఏడాదిలో రిలీజ్ కానుందని టాక్.


● సిద్ధార్థ్

జూన్‌లో షూటింగ్ షురూ

హీరో సిద్ధార్థ్ కొత్త కబురు చెప్పారు. తన కెరీర్‌లోని 40వ సినిమాను ప్రకటించారు. '8 తోట్టాకళ్' ఫేమ్ శ్రీ గణేశ్ దర్శకత్వం వహించనున్న ఈ ద్విభాషా (తెలుగు- తమిళం) చిత్రాన్ని 'మావీరన్' ఫేమ్ అరుణ్ విశ్వ నిర్మించనున్నారు. శనివారం ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ్ మాట్లాడుతూ– ''చాలా స్క్రిప్ట్స్ విన్న తర్వాత శ్రీగణేశ్ చెప్పిన ఈ సినిమా కథ నచ్చడంతో ఓకే చెప్పాను. అరుణ్ విశ్వలాంటి మంచి నిర్మాతతో కలిసి సినిమా చేయడం సంతోషంగా ఉంది. ప్రేక్షకులకు ఓ అద్భుతమైన సినిమాను అందిస్తామనే నమ్మకం ఉంది'' అన్నారు. ''ఈ సినిమా స్క్రిప్ట్ మొదలుపెట్టినప్పుడు యూత్‌తో పాటు పరిణితి గల నటుడు కావాలనుకున్నాను. అందుకే సిద్ధార్థ్ కరెక్ట్ అనుకున్నాను. ఆయన కొన్ని సూచనలు పంచుకున్నారు'' అన్నారు శ్రీ గణేశ్. ''దర్శకుడు కథ చెప్పినప్పుడు అన్ని వర్గాల ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా, భాషలకు అతీతంగా ఆకట్టుకునే చిత్రం అవుతుందని నేను బలంగా నమ్మాను. జూన్‌లో చిత్రీకరణ మొదలుపెడతాం'' అన్నారు అరుణ్ విశ్వ.

జోడీ కుదిరిందా?


● కృతీ సనన్, సిద్ధార్థ్ మల్హోత్రా

సిద్ధార్థ్ మల్హోత్రా, కృతీ సనన్ హీరో హీరోయిన్లుగా హిందీలో ఓ కొత్త సినిమాకి సన్నాహాలు జరుగుతున్నాయని సమాచారం. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమాకు 'దస్వి' ఫేమ్ తుషార్ జలోటా దర్శకత్వం వహిస్తారట. దినేష్ విజన్ నిర్మించనున్నారని టాక్. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని, ఈ ఏడాదిలో చిత్రీకరణను ప్రారంభించాలని అనుకుంటున్నారని భోగట్టా. వచ్చే ఏడాది ఆరంభంలో ఈ సినిమాను రిలీజ్ చేయాలనే ఆలోచన చేస్తున్నారట దినేష్ విజన్. మరి... ఈ రొమాంటిక్ కామెడీ మూవీలో సిద్ధార్థ్, కృతీ సనన్ జోడీగా నటిస్తారా? లెట్స్ వెయిట్ అండ్ సీ.


● సుమయా రెడ్డి

క్యూట్‌గా... స్వీట్‌గా...


● చైతన్య, హెబ్బా

చైతన్యా రావు, హెబ్బా పటేల్ 'క్యూట్‌గా... స్వీట్‌గా...' అంటూ పాట పాడుకున్నారు. 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' చిత్రం కోసమే ఇలా పాడుకున్నారు. చైతన్యా రావు, హెబ్బా పటేల్ జంటగా రూపొందిన చిత్రం ఇది. ఎన్ఆర్ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో బాల రాజశేఖరుని దర్శకత్వంలో కేకేఆర్, బాల రాజ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలోని 'క్యూట్‌గా... స్వీట్‌గా...' అంటూ సాగే పాటను హీరో అడివి శేష్ రిలీజ్ చేసి, ''పాట స్వీట్‌గా ఉంది. సినిమా హిట్టవ్వాలి'' అన్నారు. చిత్ర సంగీతదర్శకుడు కల్యాణీ మాలిక్ స్వరపరిచిన ఈ పాటకు కిట్టూ విస్సాప్రగడ సాహిత్యం అందించగా దీపు పాడారు. ''ఇదొక మంచి మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ'' అన్నారు బాల రాజశేఖరుని.

నీవెవ్వరో...

అనంతపురం అమ్మాయి సుమయా రెడ్డి నిర్మాతగా, హీరోయిన్‌గా, కథా రచయితగా 'డియర్ ఉమ' చిత్రంతో పరిచయం కానున్నారు. పృథ్వీ అంబర్, సుమయా రెడ్డి హీరో హీరోయిన్లుగా సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్‌పై సుమయా రెడ్డి నిర్మించిన చిత్రం 'డియర్ ఉమ'. సాయి రాజేశ్ మహాదేవ్ దర్శకత్వం వహించారు. సుమయా రెడ్డి పుట్టిన రోజు (మే 18) సందర్భంగా ఈ చిత్రం స్పెషల్ పోస్టర్, 'నీవెవ్వరో...' అనే మెలోడీ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ''ఫీల్ గుడ్ లవ్‌స్టోరీతో ఈ చిత్రం రూపొందింది. సుమయా రెడ్డి మంచి కథ అందించడంతో పాటు రాజీపడకుండా నిర్మించారు. సంగీతదర్శకుడు రధన్ అన్ని పాటలకూ ఆకట్టుకునే స్వరాలందించారు. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం'' అని చిత్రబృందం పేర్కొంది.

సంతాన ప్రాప్తిరస్తు


● చాందినీ చౌదరి, విక్రాంత్

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించనున్న చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు'. సంజీవ్ రెడ్డి దర్శకత్వంలో 'మధుర' శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత, వ్యాపారవేత్త అంబికా కృష్ణ కెమెరా స్విచ్చాన్ చేయగా, వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు క్లాప్ ఇచ్చారు. 'మధుర' శ్రీధర్ రెడ్డి గౌరవ దర్శకత్వం వహించి, హరిప్రసాద్‌తో కలిసి స్క్రిప్ట్‌ను దర్శకుడు సంజీవ్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ– ''మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం ఇది. వినోదం అందిస్తూనే సమకాలీన పరిస్థితుల్లోని ఓ సమస్యను ఈ సినిమా కథలో చూపిస్తున్నాం. వరంగల్ అమ్మాయి, హైదరాబాద్ అబ్బాయి మధ్య ఈ సినిమా కథ జరుగుతుంది. కొత్తగా పెళ్లైన ఓ జంట ఎదుర్కొనే ఒక సమస్యను వినోదాత్మకంగా చూపిస్తాం'' అన్నారు. ''వచ్చే నెల 8న రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. హైదరాబాద్, వరంగల్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుపుతాం. సునీల్ కశ్యప్ మంచి మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారు'' అన్నారు నిర్మాతలు. వెన్నెల కిశోర్, అభినవ్ గోమటం కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

రొమాంటిక్ లవ్‌స్టోరీ


● శ్రీకాంత్, వాసుదేవ్

వాసుదేవ్ రావు, రీవా చౌదరి, ప్రీతీ గోస్వామి హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'సిల్క్ శారీ'. టి. నాగేందర్ దర్శకత్వంలో కమలేష్ కుమార్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 24న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకాంత్ మాట్లాడుతూ– ''సిల్క్ శారీ' సినిమా టీజర్, ట్రైలర్ ఆసక్తిగా ఉన్నాయి. ఈ సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నాను'' అన్నారు. ''శ్రీకాంత్‌గారితో 'ఖడ్గం' సినిమాలో నటించాను. ఈ సినిమాలో నటించేందుకు నాకు అవకాశం ఇచ్చిన దర్శక-నిర్మాతలకు థ్యాంక్స్'' అన్నారు వాసుదేవ్ రావు. ''ఓ మంచి మూవీతో తెలుగు చిత్రపరిశ్రమలోకి నిర్మాతగా అడుగుపెట్టడం చాలా సంతోషంగా ఉంది'' అన్నారు కమలేష్. ''సరికొత్త రొమాంటిక్ లవ్‌స్టోరీ ఫిల్మ్ ఇది'' అన్నారు టి. నాగేందర్.


● ఉమా తుర్మన్

● మతిల్డే గోలర్


● శోభితా ధూళిపాళ

● కియారా అద్వానీ




● అలెక్సా చంగ్

● ఎమ్మా స్టోన్



లేలేత గులాబీ పాదాల స్పర్శకు ఎర్ర తివాచీ మురిసిపోయింది. సుతి మెత్తని అడుగులు పడుతుంటే ఆ అందాన్ని మోస్తున్నందుకు సంబర పడిపోయింది. ఇదంతా ఫ్రాన్స్‌లో జరుగుతున్న 77వ కాన్స్ చిత్రోత్సవాల్లోని 'రెడ్ కార్పెట్' గురించి. దేశ, విదేశీ తారలు డిజైనర్ ఫ్రాక్స్‌లో క్యాట్ వాక్ చేస్తుంటే చూడ్డానికి రెండు కళ్లూ చాల్లేదంటున్నారు చిత్రోత్సవానికి హాజరైన వీక్షకులు. ఇప్పటికే మన దేశీ తారలు ఐశ్వర్యా రాయ్, దీప్తీ సద్వానీ, ఊర్వశీ రౌతేలా కాన్స్‌లో మెరవగా.. తాజాగా కియారా అద్వానీ, శోభితా ధూళిపాళ కూడా అందంగా ముస్తాబై, చిత్రోత్సవాల్లో ఆకట్టుకున్నారు. తెలుపు రంగు ఫ్రాక్‌లో దేవకన్యలా అగుపించారు కియారా. పర్పుల్ కలర్ ఫ్రాక్‌లో బ్రైట్‌గా కనిపించారు శోభిత. కాన్స్ చిత్రోత్సవాల్లోని 'రెడ్ సీ ఫిల్మ్ ఫౌండేషన్ ఉమన్ ఇన్ సినిమా గాలా డిన్నర్'లో భారతదేశం తరఫున కియారా పాల్గొన్నారు. ఓ ఉత్పత్తి ప్రచారంలో భాగంగా శోభిత హాజరయ్యారు. ఇంకా విదేశీ తారలు సైతం కనువిందు చేశారు.


● కెల్లీ బ్రూక్

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



రిటైర్డ్/Govt.ఇంజినీర్-హైదరాబాదుకు ఏ బాదరాబంధీలేని BC, OC వధువు కావలెను. డైరెక్ట్‌గా సంప్రదించండి. Contact: 8179713792 [H-778780]

క్రిస్టియన్ మాదిగ / కట్నం ప్రసక్తిలేదు/ M.Tech/Govt.సబ్ ఇంజినీర్/ఎలక్ట్రికల్ Dept/ 80,000/-PM/6'ఎత్తు / 29సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6305007091 [HA-14345]

రజక/కట్నప్రసక్తిలేదు/B.Tech(Civil)/ Govt. గెజిటెడ్ ఆఫీసర్/ఇరిగేషన్ Dept/ 96,000/-PM/5'11"ఎత్తు/28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-14345]

హిందూ మాల /M.Tech, IIT / C.Govt. ఇన్స్‌పెక్టర్ / ఎక్సైజ్ Dept/80,000/-PM/ 6'ఎత్తు /29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-14345]

రజక /కట్నం ప్రసక్తి లేదు/M.Tech / C. Govt. ట్యాక్స్ ఆఫీసర్/ఇన్‌కమ్ ట్యాక్స్ Dept/ 80,000/-PM/5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14345]

యాదవ/2nd/52Y / కుల, ఆస్తి పట్టింపు లేదు/సొంత బిజినెస్/Hyd వరునికి ఇంటర్ / డిగ్రీ/చదివిన ఆంధ్రా వధువు కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్. Ph: 8978107566 [H-778726]

SC మాల/కట్నం ప్రసక్తి లేదు/ B.Tech/ Govt. ఎంప్లాయి/TSNPDCL/1 లక్ష. PM/5'8" ఎత్తు/32 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 8897389698 [HA-14336]

పద్మశాలి/M.Ed/Govt. Jr. లెక్చరర్/ 55000/-PM / 5'8"ఎత్తు /30 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7032058965 [HA-14336]

SC మాల & క్రిస్టియన్/M.Tech, NIT/ C.Govt.డిప్యూటీ మేనేజర్/ SBI/ 85000/-PM/5'9" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. Ph: 9676995093 [HA-14336]

SC మాదిగ/B.Tech (EEE)/C.Govt. కస్టమ్స్ ఇన్స్‌పెక్టర్/18 Lakhs. PA/5'8" ఎత్తు/28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. Ph: 6304407230 [HA-14336]

మంచి గుణము, అందము గల వరులకు ఓపెన్ మైండ్ వధువుల కావలెను. పద్మశాలి/CNB/2వ పెళ్లి/1986/5'8"/ B.Com/ 35000/-PM *1981/5'8"/MBA/3Cr./1 L.PM/స్వంత ఇల్లు సెటిల్మెంట్. VII OK. Ph: 7396472355, వాట్సాప్: 8187053655 [HA-14337]

ఆర్యవైశ్య 46Yrs/5'.5"/బిజినెస్,జాబ్, 30Cr. స్థిరాస్తి గల ఏకైక అబ్బాయికి (1వ, 2వ, డైవర్సీ,విడో) అందమైన అమ్మాయి కావలెను. (నో బ్రోకర్స్). 7680872085, 9182161015. [T-2682]

రెడ్డి, 41Yrs/5'.10"/M.Sc, Ph.D/ Fair/ 80,000 P.M/ PVT. Job గల వరుడికి వధువు కావలెను. సంప్రదించండి సెల్: 9133857101. [T-1235480]

SC మాల క్రిస్టియన్, వయస్సు 29, Height 5.8, B.Tech IIT, M.Tech IIT, SWE, Salary 30 Lac Per Annum కి వధువు కావలెను. సంప్ర:93984 50329 [P-550]

Reddy/ 28/5'9"/B.Tech/MS/H1/40Cr Property, Only One Son/Hyd. Settled, Seeks Bride MS/B.Tech Local. Cont: P.P.Reddy, Ph: 9391198332 [H-778726]

★

రెడ్డి/ 40/5'8" / Master of Radiology MRI Technologist / London *35/5'8"/MBA/Senior Asst Revenue TS *29/5'8"/BE/Software/Hyd * 35/ 5'6"/B.Com/Employer/Hyd *35/5'9"/Dep.in Mechanics Cars Business రెడ్డి అబ్బాయిలకు తగిన రెడ్డి అమ్మాయిలు కావలెను. సంప్ర: "శుభమస్తు" DSNR, Hyd. S.రాములు గౌడ్. 8790690309 [H-800487]

కోమట్ల అమ్మాయి కావలెను. కోమట్ల అబ్బాయి 35 M.Sc., M.Ed. ప్రైవేట్ లెక్చరర్ 25-30 వేలు ఆస్తి 90 లక్షలు, M9HB మునుగోడ్ రోడ్, నల్లగొండ. వీరయ్య సంప్ర॥ 9121325068 [Y-798327]

వరుడు కావలెను



రెడ్డి/2nd మ్యారేజ్/కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/ Age:29/Qly: డిగ్రీ/సొంత వ్యాపారం/ అందమైన వధువుకి వరుడు కావలెను. 1st/2nd కావలెను (ఇల్లరికం OK) Ph: 9515673252 [H-778726]

రెండవ పెళ్లి/డైవర్స్/35yrs/కుల పట్టింపు లేదు/ Govt. ఎంప్లాయ్/ 2,75,000/- లక్షలు (PM) /వెల్ సెటిల్డ్, పిల్లలు లేని అందమైన వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్ర :9505422536 [H-778780]

కాపు/30yr/ఫెయిర్/కులపట్టింపు లేదు/Govt. ఎంప్లాయ్/55K (PM)/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ/3 సొంత ఇల్లులు & బిజినెస్ కలిగిన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 9640133485 [H-778780]

రెడ్డి/35yr/5'5" / ఫెయిర్/ కులపట్టింపు లేదు /MA, B.Ed/ Govt.ఎంప్లాయ్/80K (PM)/వెల్ సెటిల్డ్ & సొంత ఇల్లు కలిగిన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం, 1st & 2nd మ్యారేజ్ OK) సంప్ర : 9133672661 [H-778780]

కాపు/38yr / కులపట్టింపు లేదు / ఫెయిర్/Govt. ఎంప్లాయ్/ 2 లక్షల 50వేలు (PM)/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & 3 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం 1st & 2nd మ్యారేజ్ OK) సంప్ర : 8374802803 [H-778780]

కమ్మ/విడో /48y /విజయవాడ/MBA/ Own House రెంట్స్ Well settled/ పిల్లలు పుట్టే అవకాశం లేని అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 7997175138 [H-796059]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/ kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/Caste No Bar *USA Doctor MBBS MD INT. MED Super Specialisation Rheumatology / 1993/ 5'5"/450K. *Cont: K.C. Reddy Ph: 9347807015

Reddy/BS (USA)/MBA(ISB) BIG Business Hyd 1995/5'7"/1500Cr *Needs - Compatible Alliance. *Cont: Ph: 9849321309/ 9347807015

Reddy/Business/B.Tech/1995/5'10"/ 300Cr/50L/M Rental Income. V. Handsome Boy. * Cont : K.C. Reddy-Hyd- Ph: 9347807015/ 9849321309

Reddy/B.Tech /MS/H1 /USA/V.Handsome Boy/1997/5'9" /100K/ 60Cr * BS/ MS/H1/USA/1997/6'/150K/400Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/B.Tech / Good Industry / V. Handsome Boy/1997/5'11"/100Cr * 1995/ 6'/ 100Cr. Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/MD/DM/ *1995/ 5'10"/ 400Cr. *1996/6'/50Cr * 1994/ 5'10"/ 70Cr *1993/5'10"/50Cr *1989 /5'9"/30Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/Business/B.Tech/1989/5'11"/ 500Cr *1990/6'/1000Cr *1991/5'11"/200Cr *1994/ 5'11"/250 Cr. *Cont : K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015.

Reddy/IIT/B.Tech/Good Job-India/ 1994 / 5'9"/1Cr/yr/30Cr *1996/ 5'7"/ 50L/yr/20Cr *1995/50L/yr/20Cr/5'7"/ * Cont: K.C. Reddy -Hyd. Ph: 9347807015

Reddy/ Catholic/ B.Tech/V.Good Business/Hyd /1996 /5'11" / 100Cr * (No-Dowry). *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/Divorcee *Good Business *B.Tech/ 1994/5'11"/300Cr *1981/5'8"/ 500 Cr *1979/5'8"/300Cr * Cont. K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy/B.Tech/1999/5'7"/100Cr *1996/ 5'4"/30Cr *1994/5'5"/15Cr *1995/5'8"/100 Cr *1996/5'7"/50Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/BBA / MBA / Most Beautiful/ 1997/5'4"/150Cr *1994/5'3"/400Cr *1998/ 5'5"/ 100Cr *1993/5'3"/1000Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309

Reddy/Newzealand-PR *BS/ 2000/ 5'3"/30Cr *MBA/1995/ 5'5"/70C"r *B.Tech/2002/5'6"/30Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/B.Tech/Most Beautiful/ 1999/ 5'8"/15Cr *1996/5'4"/30Cr *1997/ 5'5"/ 25Cr. * Cont : K.C. Reddy -Mar-Bureau-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/BS/MS/H1 / USA *1999/5'5"/ 1000Cr *MS/USA/1996/5'8"/15Cr *1995/ 5'6"/6Cr. *Cont: K.C.Reddy-Mar-Bureau-Hyd.Ph: 9347807015

Reddy/B.Tech/MS/H1 / USA *1998/ 5'4"/ 10Cr *1997/5'5"/10Cr *1996/5'5"/15Cr *1996/5'6"/10Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/MD/DM *1994/5'6"/100Cr *1998/5'7"/50Cr *1996/5'8"/50Cr *1994/ 5'10"/50Cr. * Cont : K.C. Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ USA-Doctor * 1996 / 5'2"/20Cr *1996/ 5'8"/40Cr *1992/5'7"/50Cr *1992/ 5'4"/ 50Cr. * Cont. K.C.Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/IIT/IIIT/B.Tech/India *2000/ 5'7"/ 45L/yr/10Cr *1998/ 5'3 1/2"/ 70L/yr/* USA-1999/5'5"/1000Cr *1996/5'7" * Cont : K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/(Divorcee) *MBBS/PG *1991/5'2"/ 40Cr *1992/5'3"/9Cr *1994/5'5"/100Cr *1993/ 5'8"/40Cr *1986/5'4"/25Cr. * Cont: K.C.Reddy-Hyd.Ph: 9849321309

[D-546]

యాదవ/విడో/48y/PG/Govt.Emp/VRS/80K PM/Own Dairy ఫామ్/Business, Own House Rents/2 Lak PM/ కోట్ల ప్రాపర్టీ గల వధువుకు ఇల్లరికపు వరుడు కావలెను. Ph: 7996361419 [H-796059]

రెడ్డి /విడో / 49y / 5'5" / V.Fair/Govt.Teacher/ సొంత ఇల్లు /Rents / 25 ఎ॥ కొబ్బరితోట/3 Lakhs PM/వెల్ సెటిల్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 7093717220 [H-796059]

కుల పట్టింపు లేదు/విడో/45y/DARPG Dept/మంచి జీతం/సొంత ఇళ్ళు/ల్యాండ్స్/కోట్ల ఆస్తులు గల వెల్ సెటిల్ అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9502982557 [H-796059]

యాదవ/60/ విడో/ 5'3"/ Govt. Job/ 80,000/-PM / 2 సొంత ఇల్లులు/కారం బిజినెస్/1L/PM అందమైన వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 9381147915 [H-800486]

వైశ్య/50y/విడో/MRO/సొంత Bombay డైనింగ్ Showroom /30Acres Land/5 Lac Income గల వధువుకి వరుడు కావలెను. Ph: 7702576930 [H-800486]

రెడ్డి/విడో/58y/తెల్లనివాయ/ప్రభుత్వ ఉన్నత ఉద్యోగి/Own House గల సాంప్రదాయ వధువుకు కుల ప్రసక్తి లేని స్నేహ పూర్వక వరుడు కావలెను. Ph: 9618862631 [H-800486]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 29, 6' 2", SWE, 310 K, H1, USA, 100 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 6', Engineer, 300 K, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 33, 5' 11", SWE, 295 K, H1, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Atlanta, BE, MS, 31, 6' 1", Sr SWE, 110 K, H1, 10 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి MBBS, MD, 28, 5' 2", Residency Doctor, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 2", SWE, 130 K, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 6", Developer, 10 Crores, H1, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 26, 5' 3", SWE, 30 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 29, 5' 11", SWE, H1, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, MBA, 30, 5' 11", 130 K, H1, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 29, 5' 11", PG Doctor, 20 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 32, 5' 10", SWE, 350 K, H1, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 4", SWE, 120 K, H1, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Seattle, BE, MS, 26, 5' 7", Amazon, 129 K, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 27, 5' 4", USA, Rich Family, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MS, 32, 5' 7", Data Manager, 200 K, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

కమ్మ/Unmarried /28y /5'4"/ Dermatologist / కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కులపట్టింపులేని వరుడు కావలెను. Ph: 9676585199 [H-800486]

FC/విడో/53y/5'4"/ Fair/డిగ్రీ/ బిజినెస్/ 80,000/PM/4 ఎకరాల ఆంధ్రాలో తోటలు సొంత ఇల్లు గల సాంప్రదాయమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9014716216 [H-800486]

వడ్డెర/ B.Tech/C.Govt.Asst. మేనేజర్ / ఆంధ్రా బ్యాంక్ / 55,000/-PM / 5'4" ఎత్తు / అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14345]

రెడ్డి/2nd/ వయస్సు :30/ఎత్తు 5'4"/ Business కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు. ఇల్లరికం OK). Ph: 8121347478 [H-778726]

రెడ్డి/విడో/Age: 30, Qly: B.Com/Own Shops Business కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు) 1st/2nd (ఇల్లరికం OK) Ph: 9059507176 [H-778726]

క్రిస్టియన్ మాల / 27 / 5'4"/ MBBS, MD/అందమైన వధువుకు తగిన డాక్టర్/SWE వరుడు కావలెను. Ph: 8919759359 [HA-14336]

క్రిస్టియన్ /2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/ B.Tech/SWE/Hyd/60,000/-PM/5'4" ఎత్తు /33 సం॥ల పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [HA-14336]

వడ్డెర/B.Tech / Govt.Asst.ఇంజినీర్/ ట్రాన్స్‌కో / 60,000/-PM/5'5"ఎత్తు/27 సం॥ల అందమైన వధువుకు అందమైన వరుడు కావలెను. Ph: 9618579861 [HA-14336]

యాదవ/ B.Tech/సాఫ్ట్‌వేర్/70,000/-PM/5'4"ఎత్తు/29 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9963757612 [HA-14336]

బ్రాహ్మణ/ 2వ పెళ్లి /26/5'2"/ ఇంటర్/పిల్లలు లేని అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9676812525 [HA-14336]

యాదవ/B.Tech, IIT/MBA/ C.Govt. కస్టమ్స్ ఆఫీసర్/75,000/-PM/ 5'4"ఎత్తు /25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [HA-14336]

క్రిస్టియన్/35/F/ST/BDS/ స్వంత క్లినిక్ /ఫార్మ్ హౌస్/6 ఎకరాల వ్యవసాయ భూమి కలిగి ఏ భారము లేని అందమయిన డాక్టర్‌కు ఏ భారము లేని డాక్టర్/స్వంత వ్యాపారము కలిగిన వరుడు కావలెను. 6305568476. [WB-7370]

వయస్సు32yrs/5'5" ఎత్తు/ గవర్నమెంట్ జాబ్/1.5 Lakh.జీతం కలిగిన అందమైన అమ్మాయికి వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. పిల్లలున్నా OK. Ph: 8019954482 [HA-14337]

రెడ్డి/కుల పట్టింపు లేదు/26y/5'4"/ B.Tech/ పెద్ద స్థిరాస్తి కలిగి తండ్రి లేని ఏకైక వధువుకు మిడిల్ క్లాస్ వరుడు కావలెను. మీ ఫోటోలు వాట్సాప్‌లో సెండ్ చెయ్యండి. Ph: 9885492498 [HA-14337]

కుల పట్టింపు లేదు/2వ పెళ్లి/53yrs/ ఫ్యామిలీ పెన్షన్/45000/-PM & వ్యవసాయ భూమి గల వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 8247525391 [HA-14337]

Andhra Sunni Muslim Parents Settled at Hyderabad invite alliance for their only Daughter 30 years. M.Tech 5'4" beautiful, Property holder, Widow with 4 years daughter. Groom Should be educated, employed in Hyderabad, below 36 years. Shall Whats App Photo and biodata to 7337047741 [H-778915]

వేదికలు



సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 8555980066 [H-796059]

Brahmin, Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 9000487865/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14329]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14329]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 9000487865 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14329]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14329]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 9000487865/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14329]

ప్రభాకర్ రెడ్డి మ్యాట్రిమోని ద్వారా రెడ్డి వధూవరుల పరిచయ వేదిక 2/6/2024న సెంట్రల్ బ్యాంక్ కాలనీ కమిటీ హాల్, సెంట్రల్ బ్యాంక్ కాలనీ, L.B. నగర్, Hyd నందు కలదు. ఫోన్ : 9391198332, 9059430595 [HA-3875]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt/ సాఫ్ట్‌వేర్/ గెజిటెడ్/ MBBS/ PG/ NRI/Pvt/బిజినెస్/1వ/2వ/లేట్ AP/TS 15 సం॥ Exp. Ph: 9100474440 [HA-32115]

ఫాస్ట్ సెటిల్‌మెంట్-ప్రత్యేక శ్రద్ధతో. అన్ని కులాలు, అన్ని ప్రాంతాలు, సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్, VIP వారికి పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-2950]

మాల, మాదిగ స్పెషల్, IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్ USA, UK. Ph: 7396915712 [HA-14337]

SC మాల, మాదిగ, క్రిస్టియన్స్ మాత్రమే, 1st మ్యారేజ్ పెళ్లి సంబంధాలకై సంప్రదించండి, సత్యనారాయణ. Verified All Govt Jobs Profiles కలవు. ఫ్రీ రిజిస్ట్రేషన్ వాట్సాప్ - 7989021063. B-1251791]

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt., Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి. 9704656103, 9533608887 (Watsapp) [HA-759]

దరఖాస్తులేమయ్యాయి?

- స్పెషల్ డ్రైవ్ ఫలితాన్నిచ్చిందా? పరిష్కారం సులభతరమయిందా?
- రెవెన్యూ అధికారులకు ధరణి కమిటీ ప్రశ్నలు
- పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై పలు సూచనలు

సాక్షి, హైదరాబాద్: ధరణి పోర్టల్ ద్వారా వ్యవసాయ భూముల సమస్యల పరిష్కారం కోసం వచ్చిన పెండింగ్ దరఖాస్తులపై ధరణి పునర్నిర్మాణ కమిటీ ఆరా తీసింది. గత మార్చి నెలలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ ఎలాంటి ఫలితాలన్నిచ్చిందన్న అంశంపై సమీక్ష చేసింది. పోర్టల్ పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కమిటీ శనివారం సచివాలయంలో సమావేశమైంది. కమిటీ సభ్యులు ఎం. కోదండరెడ్డి, ఎం. సునీల్‌కుమార్, రేమండ్‌పీటర్, నవీన్‌మిత్తల్, మధుసూదన్‌లతో పాటు సీఎంఆర్‌వోపీడీ వి.లచ్చిరెడ్డిలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపైనే కమిటీ చర్చించింది. పెండింగ్‌లో ఉన్న 2.45 లక్షల దరఖాస్తుల్లో స్పెషల్‌డ్రైవ్ ద్వారా ఎన్ని పరిష్కారమయ్యాయి? పరిష్కార ప్రక్రియ సులభతరమైందా.. లేదా? అన్న అంశాలపై రెవెన్యూ అధికారులను ప్రశ్నించింది. కాగా, స్పెషల్ డ్రైవ్ ద్వారా లక్షన్నరకు పైగా దరఖాస్తులను పరిష్కరించామని, ఎన్నికల కోడ్ వచ్చినందున ఈ ప్రక్రియ నిలిచిపోయిందని రెవెన్యూ అధికారులు కమిటీకి వివరించారు. ఎన్నికల కోడ్‌కు, ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధం లేదని, స్పెషల్‌డ్రైవ్‌కు మాత్రమే కోడ్ వర్తిస్తుందని, కోడ్‌కు సంబంధం లేకుండా సాధారణ పద్ధతుల్లో వచ్చే నెల 4వ తేదీ లోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఈ సందర్భంగా ధరణి కమిటీ రెవెన్యూ అధికారులకు సూచించినట్టు తెలిసింది.

విత్తనాలకు వి'పత్తి'

గుజరాత్, మహారాష్ట్రల నుంచి ముంచెత్తుతున్న నకిలీ పత్తి విత్తనాలు

- రాష్ట్రంలో పెద్దఎత్తున రైతులకు అంటగట్టిన దళారులు
- దళారుల ఒత్తిడితో పట్టించుకోని వ్యవసాయాధికారులు
- గతేడాది లక్షలాది ఎకరాల్లో నిషేధిత హెచ్‌టీ కాటన్ సాగు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో నకిలీ పత్తి విత్తనాలు అన్నదాతను ముంచేస్తున్నాయి. వ్యవసాయశాఖ కొరడా ఝుళిపించకపోవడంతో దళారులు ఇష్టారాజ్యంగా రైతులకు అంటగడుతున్నారు. వానాకాలం పంటల సీజన్ దగ్గర పడుతుండటంతో ఇప్పటికే లక్షలాది మంది రైతుల చెంతకు నకిలీ పత్తి విత్తనాలు చేరినట్లు సమాచారం. దళారుల ఒత్తిడితో కీలక సమయంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటం రైతుల పాలిట శాపంగా మారింది. తూతూమంత్రంగా దాడులు చేస్తున్నారని, కొందరు అధికారులు లంచాలు పుచ్చుకొని దళారులకు సహకరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అధికారులు ఇప్పటివరకు కేవలం రూ.1.19 కోట్ల విలువైన 78 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను పట్టుకున్నారు. అయితే వేలాది క్వింటాళ్ల నకిలీ విత్తనాలు దొంగచాటుగా రైతులకు చేరుతున్నాయి.

గుజరాత్, మహారాష్ట్రల నుంచి రాక

ఈసారి 60 లక్షల ఎకరాల్లో పత్తి సాగు అవుతుందని వ్యవసాయశాఖ అంచనా. మార్కెట్లో ఎంఎస్‌పీ కంటే అధిక ధర రావడంతో అన్నదాతలు పత్తిపై ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అందుకనుగుణంగా అధికారులు 1.20 కోట్ల విత్తనాల ప్యాకెట్లను రైతులకు అందుబాటులో ఉంచారు. అయితే, ఇదే అదనుగా ఆయా కంపెనీలు నకిలీ, నిషేధిత హెటీ కాటన్ (బీజీ-3) విత్తనాలను గుజరాత్, మహారాష్ట్రల నుంచి తరలించి జిల్లాల్లో దళారులకు అప్పగించా



యి. చాలాచోట్ల రైతులకు అంటగట్టాయి. ఈ సీజన్‌లో వర్షం పడితే మొదటగా వేసేది పత్తే కాబట్టి ఇప్పటికే హెచ్‌టీ కాటన్ విత్తనాలు సరఫరా అయ్యాయి. గతేడాది ఎన్ని దాడులు చేసినా లక్షలాది ఎకరాల్లో హెచ్‌టీ కాటన్ సాగైనట్లు సమాచారం. దీంతో అనేకచోట్ల రైతులు పంట పండక నష్టపోయారు.

నకిలీకి లాభమెక్కువ...

అదును రాగానే రైతులు గ్రామంలోని షావుకార్ల వద్దనో.. విత్తన వ్యాపారుల వద్దనో అప్పు కింద విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తారు. పంట వచ్చినప్పుడు అప్పు తీర్చేలా ఒప్పందం చేసుకుంటారు. ఎలాగూ అప్పు ఇస్తున్నారు కాబట్టి వ్యాపారి ఇచ్చిన విత్తనాలనే రైతులు తీసుకుంటున్నారు. వీటికి ఎలాంటి రశీదులు ఉండవు. డీలర్ నిబంధనల ప్రకారం అమ్మితే ఒక విత్తన ప్యాకెట్‌కు రూ.25-30 లాభం వస్తుంది. అదే బీజీ-3 విత్తన ప్యాకెట్‌ను విక్రయిస్తే రూ.500, లూజ్‌గా విక్రయిస్తే కిలోకు రూ.1,200 చొప్పున ఆదాయం సమకూరుతోంది. వ్యవసాయ గణాంకాల ప్రకారం గ్రామాల్లో ప్రతి 100 మంది రైతుల్లో 47 మంది మండల కేంద్రాల్లోని అధికారిక దుకాణల నుంచి విత్తనాలు తీసుకుంటుండగా... 53 మంది షావుకార్లు, ఇతర వడ్డీ వ్యాపారుల వద్ద తీసుకుంటున్నారు. బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవటంతో రైతులు వడ్డీ వ్యాపారులు, విత్తన వ్యాపారులను ఆశ్రయిస్తున్నట్లు చెబుతున్నారు.

రీసైక్లింగ్ విత్తనాలు

కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్తవని చెప్పి రైతులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నాయి. నాణ్యత లేని విత్తనాల వల్ల సరైన దిగుబడి రాక రైతాంగం నష్టాల ఊబిలో చిక్కుకుంటోంది. వరి, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, ఆవాలు, బఠానీ సహా దాదాపు 30 రకాల పంటలకు సంబంధించి రీసైక్లింగ్ విత్తనాలనే పలు కంపెనీలు సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ రీసైక్లింగ్ కుంభకోణంలో బహుళజాతి కంపెనీలు కూడా ఉండటం నివ్వెరపరుస్తోంది. రాష్ట్రంలో సరఫరా చేసే వాటిలో 15 నుంచి 20 శాతం వరకు రీసైక్లింగ్ విత్తనాలే ఉంటాయని అంచనా. గతంలో విజిలెన్స్ దాడుల్లో ఈ విషయాలు బయటపడినా చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనకాడుతున్నారు. ఉన్నతస్థాయిలో అండదండలు ఉండటంతో ఈ వ్యవహారం యథేచ్ఛగా సాగిపోతోందని అంటున్నారు.

ఆస్తి కోసం అమ్మని, పిల్లల్ని కడతేర్చాడు

- ఆస్తి రాసివ్వాలని కొద్దిరోజులుగా తల్లిని వేధిస్తున్న కొడుకు
- రెండేళ్ల క్రితం అనుమానాస్పద స్థితిలో మొదటి భార్య మృతి
- రెండో భార్య ప్రోద్బలంతో దారుణానికి ఒడిగట్టిన నిందితుడు
- ఖమ్మం జిల్లాలో ఘటన



పిచ్చమ్మ (ఫైల్)



నీరజ (ఫైల్)



ఝాన్సీ (ఫైల్)



నిందితుడు వెంకటేశ్వర్లు

తల్లాడ(ఖమ్మం జిల్లా): ఆస్తి పంపకాలు జరగలేదని అమ్మ అంత్యక్రియల్ని ఆపేసిన ఘటన మరువకముందే ఆస్తి ఇవ్వలేదన్న కోపంతో కన్న తల్లిని, బిడ్డల్ని కడతేర్చాడో కర్కోటకుడు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలో శనివారం జరిగిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు రెండేళ్ల క్రితం భార్య చనిపోవడంతో తన ఇద్దరు కుమార్తెలు నీరజ(11), ఝాన్సీ (6)లను దివ్యాంగురాలైన తల్లి వద్ద ఉంచి ఖమ్మంకు వలస వచ్చేశాడు. చిన్నచిన్న పనులు చేసుకుంటూ నాలుగునెలలకే తల్లాడకు చెందిన బూదె త్రివేణిని రెండో వివాహం చేసుకుని కూలిపనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే, మొదటి భార్య మరణానంతరం ఎకరం భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, పాత ఇంటిని ఆయన తల్లి, ఇద్దరు కుమార్తెల పేరిట బంధువులు, పెద్దలు అగ్రిమెంట్ చేయించారు. దీంతో తరచుగా గ్రామానికి వచ్చి పొలం పాస్‌బుక్‌లు కావాలి, తన పేరిట అర ఎకరం భూమి లేదా ఇల్లు రాయాలని తల్లితో గొడవ పడేవాడు. అయితే ఆస్తి మొత్తం పిల్లల పేరిటే ఉండాలని తల్లి పట్టుబట్టడంతో ఆమెపై వెంకటేశ్వర్లు కక్ష పెంచుకున్నాడు.

తల్లిని బెదిరించి ఇల్లు రాయించుకుని..

గతేడాది డిసెంబర్‌లో వెంకటేశ్వర్లు తల్లిని బెదిరించి తన పేరు మీద ఇల్లు రాయించుకున్నాడు. ఈ విషయం బంధువులు, గ్రామస్తులకు తెలియడంతో అతడిని మందలించి అగ్రిమెంట్ రద్దు చేశారు. అప్పటి నుంచి మరింత రగిలిపోయిన వెంకటేశ్వర్లు శుక్రవారం రాత్రి పక్కింటి వారికి ఫోన్ చేసి తల్లితో మాట్లాడాడు. గ్రామానికి తాను వస్తున్నానని భోజనం సిద్ధం చేయాలని తల్లికి చెప్పాడు. దీంతో అర్ధరాత్రి దాటాక ఇంటికి వచ్చిన ఆయన గాఢనిద్రలో ఉండగా తల్లి పిచ్చమ్మ, కుమార్తెలు నీరజ, ఝాన్సీని కొట్టి గొంతు నులిమి దారుణంగా హత్య చేసి తలుపులు వేసి పారిపోయాడు.

చుట్టుపక్కల వారికి అనుమానం వచ్చి...

తెల్లవారాక పిచ్చమ్మ ఎంతకూ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన స్థానికులు తలుపులు తీసి చూడగా ముగ్గురూ విగత జీవులుగా పడి ఉన్నారు. వెంటనే పోలీసులకు సమాచారమివ్వగా అక్కడకు చేరుకున్న వారు ఘటనాస్థలాన్ని పరిశీలించి వెంకటేశ్వర్లే వీరిని హత్య చేసినట్లు భావించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అయితే త్రివేణి ప్రోద్బలంతోనే వెంకటేశ్వర్లు ఈ హత్యలు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇప్పటికే పోలీసులు వెంకటేశ్వర్లు, త్రివేణిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.


పల్నాడు కలెక్టర్‌గా శ్రీకేష్ బాలాజీ

- పల్నాడు ఎస్పీగా మలికా గర్గ్, తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్,
- అనంతపురం ఎస్పీగా గౌతమి శాలి

సాక్షి, అమరావతి: ఎన్నికల అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలను నివా రించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పలువురు ఉన్నతాధికారులను బదిలీ, సస్పెన్షన్ చేసిన కేంద్ర ఎన్నికల సంఘం వారి స్థానాల్లో కొత్తవారిని నియమిస్తూ ఆదేశాలిచ్చింది. పల్నాడు జిల్లా కలెక్టర్‌గా శ్రీకేష్ బాలాజీ, పల్నాడు ఎస్పీగా మలికా గర్గ్, తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్, అనంతపురం ఎస్పీగా గౌతమి శాలి ఎంపిక చేస్తూ సీఎస్ జవహర్‌రెడ్డికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సీఎస్ జవహర్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

నిబంధనల మేరకే భూ కేటాయింపు

అటవీ భూముల వివాదంపై హైకోర్టు



సాక్షి, హైదరాబాద్: నిజాం నుంచి 1956లో అటవీ శాఖ సేకరించిన భూమిని వివిధ సంస్థలకు కేటాయించే అంశంలో ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయపడింది. స్టార్‌గేజ్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్, జేటీ హోల్డింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సేల్‌డీడ్ ద్వారా భూమిని ప్రభుత్వం నుంచి కొనుగోలు చేశాయని.. ఆ భూమిని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పార్క్ ప్రయోజనాల కోసం అభివృద్ధి చేశాయని పేర్కొంది. 1966లో క్షిపణి పరీక్షల కోసం, 1971లో గొర్రెల పెంపకం ఫారం ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూములు అప్పగించడాన్ని కూడా పిటిషనర్లు ప్రశ్నిస్తున్నారని.. అలాగే 2000లో ఏపీఐఐసీకి కేటాయింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని వ్యాఖ్యానించింది. దశాబ్దాల నుంచి జరిగిన వివిధ కేటాయింపులను ఇప్పుడు సవాల్ చేయడం సరికాదని, పిటిషన్ దాఖలులో విపరీత జాప్యం జరిగిందని స్పష్టం చేసింది. పిటిషన్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఓఎం డెబెరా 2009లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి ధర్మాసనం తాజాగా విచారించింది.

యాదాద్రి ఆర్జిత సేవల్లో సంప్రదాయ దుస్తులు

జూన్ 1 నుంచి అమలు చేస్తున్నట్లు ఈవో వెల్లడి



యాదగిరిగుట్ట: హిందూ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి క్షేత్రానికి వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆలయ ఈవో భాస్కర్ రావు వెల్లడించారు. యాదాద్రి కొండపైన శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 1వ తేదీ నుంచి సంప్రదాయ దుస్తులు ధరించాలని భక్తులకు సూచించారు. బ్రేక్ దర్శనం, జోడు సేవలు, నిత్య కల్యాణం, శ్రీసుదర్శన నారసింహ హోమం, శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించే భక్తులు కచ్చితంగా సంప్రదాయ దుస్తులను ధరించి పూజల్లో పాల్గొనాలన్నారు. క్యూలైన్ ద్వారా ధర్మదర్శనం చేసుకునే భక్తులకు సంప్రదాయ దుస్తుల నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు యాదాద్రీశుడి క్షేత్ర మహత్యం తెలిపేలా బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని, బోర్డులోనే క్యూఆర్ కోడ్‌తో స్కాన్ చేస్తే ఫోన్‌లో తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో క్షేత్ర మహత్మ్యం వివరాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

20 నుంచి జయంత్యుత్సవాలు..

యాదాద్రీశుడి ఆలయంలో ఈ నెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు శ్రీనృసింహ జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. సోమవారం ఉదయం 8.30 గంటలకు ఆలయంలో స్వస్తివాచనంతో ఉత్సవాలకు శ్రీకారం చుడతామని, 22న రాత్రి 7గంటలకు శ్రీనృసింహ జయంతి, నృసింహ ఆవిర్భావంతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. యాదాద్రి ఆలయంతో పాటు పాతగుట్ట క్షేత్రంలో కూడా 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జయంతి ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహమూర్తి, ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాందూరి వెంకటాచార్యులు పాల్గొన్నారు.

నకిలీ పాస్‌పోర్ట్ వెబ్‌సైట్లతో మోసాలు

అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన కేంద్ర హోంశాఖ

సాక్షి, హైదరాబాద్: పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకునే వారిని మోసగించేందుకు సరికొత్త దారులకు తెరతీశారు సైబర్ నేరగాళ్లు. పాస్‌పోర్టు కార్యాలయం అధికారిక వెబ్‌సైట్‌ను పోలిఉండేలా నకిలీ వెబ్‌సైట్లను సృష్టించి తద్వారా ఈ మోసాలకు పాల్పడుతున్నట్టు కేంద్ర హోంశాఖ తెలిపింది. ఈ వెబ్‌సైట్‌ల ద్వారా పౌరుల వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతాలు, ఆధార్, పాన్ కార్డు వంటి కీలక పత్రాలను వారు సేకరిస్తున్నట్టు పేర్కొంది. వీటిని ఉపయోగించి ఆర్థిక మోసాలకు పాల్పడే ప్రమాదం ఉన్నట్టు అధికారులు తెలిపారు. పాస్‌పోర్టు కొత్తగా తీసుకునేందుకు, పాస్‌పోర్టు అప్డేషన్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమయంలో సదరు వెబ్‌సైట్ సరైందా కాదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని హెచ్చరించింది. అధికారిక వెబ్‌సైట్ మాదిరిగానే కొద్దిపాటి అక్షరాల మార్పులతో ఈ వెబ్‌సైట్లను నేరగాళ్లు రూపొందిస్తున్నట్టు వారు పేర్కొన్నారు. ఇప్పటివరకు గుర్తించిన నకిలీ వెబ్‌సైట్లు ఇవి.. www.passportindiaportal.in, www.passport&india.in, www.passport.seva.in, www.applypassport. org, www.indiapassport.org,www.online&passportindia.com వీటిని నమ్మి మోసపోవద్దని పాస్‌పోర్టు కార్యాలయం అధికారిక వెబ్‌సైట్ https:// www.passportindia. gov. in ను మాత్రమే పాస్‌పోర్టు సంబంధిత అంశాల కోసం వినియోగించాలని అధికారులు సూచించారు.

డిగ్రీకి డిగ్నిటీ... పీజీకి ఫుల్ పవర్

ఉన్నత విద్య కోర్సుల్లో మార్పులు.. ఆనర్స్‌కు అత్యధిక ప్రాధాన్యం
కొత్తగా బయోమెడికల్ కోర్స్... కామర్స్‌కి కమర్షియల్ లుక్
ఎంకామ్‌లో సరికొత్త స్టాటిస్టిక్స్ .. మార్కెట్ వర్గాలతో భాగస్వామ్యం
ఈ విద్యా సంవత్సరం నుంచే మార్పులు

సాక్షి, హైదరాబాద్: ఉన్నత విద్యలో ఈ విద్యా సంవత్సరం నుంచి సరికొత్త కోర్సులను అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. మార్కెట్ డిమాండ్‌ను బట్టి ఆయా కోర్సులను డిజైన్ చేస్తున్నారు. ఇంజనీరింగ్‌కు సమాంతరంగా డిగ్రీ, పీజీ కోర్సులను తీర్చిదిద్దాలని యూజీసీ అన్ని రాష్ట్రాలకూ సూచించింది. ఈ దిశగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఇప్పటికే పలు కొత్త కోర్సులకు శ్రీకారం చుట్టింది. సంప్రదాయ కోర్సుల స్థానంలో ఆనర్స్ కోర్సులు తీసుకొస్తున్నారు. తాజాగా బీఎస్సీలో బయో మెడికల్ కోర్సును, బీకాంలో ఇన్సూరెన్స్ మేనేజ్‌మెంట్ కోర్సులను పరిచయం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. బీఏ ఆనర్స్‌లోనూ ఎనలైటికల్ కంప్యూటర్స్ కోర్సులను తీసుకొచ్చే యోచనలో ఉన్నారు. విస్తరిస్తున్న కార్పొరేట్ ఆసుపత్రుల్లో విధులు నిర్వహించేందుకు బయో మెడికల్ కోర్సు ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు. డిగ్రీ తర్వాత చేసే పోస్టు-గ్రాడ్యుయేట్ కోర్సుల్లోనూ స్కిల్ ప్రాధాన్యత పెంచాలని భావిస్తున్నారు.



ఉపాధే లక్ష్యంగా...

కొన్నేళ్లుగా విద్యార్థుల ఆలోచనా విధానంలో మార్పు కనిపిస్తోంది. గ్రాడ్యుయేషన్ తర్వాత తక్షణ ఉపాధి కోరుకుంటున్నారు. రాష్ట్రంలో దాదాపు 4 లక్షల మంది ఇంటర్ పాసవుతుంటే, వీరిలో 90 వేల మంది ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరుతున్నారు. మరో 20 వేల మంది ఇతర రాష్ట్రాల్లోని డీమ్డ్ వర్సిటీల్లోకి వెళ్తున్నారు. 40 వేల మంది వరకూ ఇంటర్‌తో విద్య ముగించి ఏదో ఒక వృత్తి, ఉద్యోగంలో స్థిరపడుతున్నారు. ఇక బీఏ, బీకాం, బీఎస్సీ సహా ఇతర డిగ్రీ కోర్సుల్లో చేరే వారి సంఖ్య ఏటా 2.20 లక్షల వరకూ ఉంటుంది. ఇందులోనూ కంప్యూటర్ నేపథ్యం ఉన్న బీకాం, హానర్స్ బీఏ వంటి కోర్సులకే ప్రాధాన్యమిస్తున్నారు. డిగ్రీ తర్వాత ఉన్న పరిజ్ఞానంతో ఏదో ఒక ఉద్యోగంలోకి వెళ్లేందుకు ఇష్టపడుతున్నారు. బీఎస్సీ చేసిన విద్యార్థులు కూడా ఫార్మా కంపెనీల్లో ఉద్యోగాల వైపు చూస్తున్నారు. పోస్టు గ్రాడ్యుయేట్ చేసినా పెద్దగా ఉద్యోగాలు ఉండవని, లెక్చరర్‌గా వెళ్లేందుకు మాత్రమే ఇది తోడ్పడుతుందనే భావన యువతలో ఉంది. దీంతో డిగ్రీ చేసినా పీజీకి వెళ్లడం లేదని ఇటీవల యూజీసీ జరిపిన అధ్యయనంలో వెల్లడైంది. వాస్తవానికి ఇప్పుడున్న సంప్రదాయ కోర్సులైన బీఏ కోర్సుల్లో చేరే వాళ్లే తక్కువగా ఉంటుంటే, ఎంఏ వరకూ వెళ్లాలనుకునే వారి సంఖ్య ఇంకా తక్కువ. గ్రూప్స్, సివిల్స్ రాయాలనుకునే విద్యార్థులు ఇటువైపు వెళ్తున్నారు. ఈ మూడు ప్రధాన కోర్సులకు కలిపి రాష్ట్రంలో 50 వేల కన్వీనర్ కోటా సీట్లు ఉంటే, గడచిన విద్యా సంవత్సరంలో చేరిన విద్యార్థులు 20,484 మంది మాత్రమే. అందుకే ఇలాంటి కోర్సులను కొత్త పద్ధతుల్లో నిర్వహించడం వల్ల విద్యార్థులు ఆకర్షితులవుతారనేది ఉన్నత విద్యా మండలి ఆలోచన. బీకాంలో కంప్యూటర్ అనుసంధానం చేయడం, ఇన్సూరెన్స్, మార్కెటింగ్ రంగంలో ఉపాధి పోటీని నిలబెట్టుకునే కోర్సులను ప్రవేశపెట్టాలని భావిస్తున్నారు. వీటిని ఆయా రంగాల్లో పరిశ్రమల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందేలా మార్పులు తెస్తున్నారు.

ఎమ్మెస్సీ డేటా సైన్స్‌లో మార్పులు..

పీజీ కోర్సులకు జవసత్వాలు అందించే యోచనలోనూ కసరత్తు జరుగుతోంది. ఎంఎస్సీ డేటా సైన్స్, ఫుడ్ సైన్స్, న్యూట్రిషన్ వంటి కోర్సుల్లో మార్పులు చేశారు. పుస్తకాల ద్వారా సంపాదించే పరిజ్ఞానం తగ్గించి, పరిశ్రమల్లో నేరుగా విజ్ఞానం పొందే విధానాన్ని తీసుకొచ్చే యోచనలో ఉన్నారు. పరిశ్రమల భాగస్వామ్యంతో పీజీ కోర్సులు నిర్వహించాలని యూజీసీ సూచిస్తోంది. పీజీ తర్వాత పరిశోధన రంగానికి ఆయా విద్యార్థులు వెళ్లేలా నూతన విధానంపై కసరత్తు చేయాలని సూచించింది. దీనిపై ఈ విద్యా సంవత్సరంలోగా సరికొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని యూజీసీ భావిస్తోంది.

శనివారం కురిసిన వర్షానికి జలమయమైన ఎల్‌బీనగర్ రహదారి



నేడు, రేపు తేలికపాటి వానలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఆది, సోమవారాల్లో వివిధ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి కొమరిన్ ప్రాంతం వరకు కొనసాగిన ఆవర్తనం శనివారం దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ మీదుగా దక్షిణ కర్ణాటక వరకు కొనసాగుతున్నట్లు వివరించింది. ఇది సముద్రమట్టం నుంచి సగటున 3.1 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతున్నట్లు వివరించింది. రాష్ట్రంలోని ఉత్తర, తూర్పు ప్రాంత జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 6 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదయ్యాయి. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే.. భద్రాచలంలో 38.2 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత, మెదక్‌లో 22.3 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రెండు రోజులు రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

22న అల్పపీడనం..

ఈ నెల 22న నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది ఉత్తర ఈశాన్యం దిశగా ప్రయాణించి, తర్వాత మధ్య బంగాళాఖాతంలో 24 నాటికల్లా వాయుగుండంగా బలపడుతుందని వాతావరణ శాఖ తెలిపింది. 25,26 తేదీల మధ్య ఇది తుపాను లేదా తీవ్ర తుపానుగా మారి విశాఖపట్నం - తూర్పు గోదావరి జిల్లాల మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉంది.

శనివారం రాష్ట్రంలోని ప్రధాన కేంద్రాల్లో నమోదైన గరిష్ఠ ఉష్ణోగ్రతలు (సెల్సియస్‌లలో)

కేంద్రం	గరిష్ఠం		
భద్రాచలం	38.2	మెదక్	35.2
ఆదిలాబాద్	37.8	రామగుండం	35.2
నిజామాబాద్	37.4	ఖమ్మం	34.0
మహబూబ్‌నగర్	37.0	హైదరాబాద్	32.8
నల్లగొండ	35.5	హకీంపేట్	32.8
		దుండిగల్	32.5
		హనుమకొండ	32.0

దేశంలోనే పెద్ద స్టీల్ ఎయిర్ కాన్‌కోర్స్..

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో నిర్మాణానికి ఏర్పాట్లు
ఆసక్తి రేపుతున్న రూఫ్‌ప్లాజా
120 మీటర్ల పొడవు, 108 మీటర్ల వెడల్పుతో రెండంతస్తులుగా నిర్మాణం
దీనికి అనుసంధానంగా 32 ఎస్కలేటర్లు, 2 ట్రావెలేటర్లు
దానిపైనే ప్రయాణికుల వెయిటింగ్ హాళ్లు, ఫుడ్ కోర్టులు

సాక్షి, హైదరాబాద్: దేశంలోనే అద్భుత, ఆధునిక రైల్వే స్టేషన్‌లలో ఒకటిగా రూపుదిద్దుకుంటున్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఎయిర్ కాన్‌కోర్స్ ప్రత్యేకంగా నిలవబోతోంది. రూఫ్ ప్లాజాగా పిలవబోతున్న ఈ కాన్‌కోర్స్.. స్టేషన్‌లలో ఉండే ఫుట్‌ఓవర్ బ్రిడ్జి పాత్ర పోషిస్తుంది. కానీ, ఇది సాధారణ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి కాదు. ఇప్పుడు దేశంలోని రైల్వే స్టేషన్‌లలో అతిపెద్ద (ఇప్పటి వరకు ప్రతిపాదించిన వాటిల్లో) స్టీల్ ఎయిర్ కాన్‌కోర్సుగా నిలవబోతోంది. ఇప్పుడు దీని నిర్మాణానికి ఇంజనీర్లు ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు రూ.600 కోట్ల వ్యయంతో 1.60 లక్షల చ.మీ. వైశాల్యంతో పూర్తి ఆధునిక రైల్వే స్టేషన్‌గా సికింద్రాబాద్ స్టేషన్ రూపొందుతున్న విషయం తెలిసిందే. రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగకుండా, నిత్యం పెద్ద ఎత్తున ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నా.. వారి ప్రయాణాలకు అవాంతరంగా కలగకుండా వేగంగా పనులు కొనసాగిస్తున్నారు. ఇవన్నీ ఓ ఎత్తయితే, ప్లాట్‌ఫామ్ నం.1 - ప్లాట్‌ఫామ్ 10 మధ్య ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు నిర్మించబోతున్న రూఫ్‌ప్లాజా మరో ఎత్తుగా ఉండబోతోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీన్ని స్టీల్‌తో నిర్మిస్తున్నారు. ప్లాట్‌ఫారాల మధ్య రాకపోకల కోసం ప్రయాణికులు ఫుట్‌ఓవర్ వంతెనలను వినియోగిస్తారు. ప్రస్తుతం సికింద్రాబాద్‌స్టేషన్‌లో ఇలాంటి వంతెనలు నాలుగున్నాయి. ఇప్పుడు వాటిని తొలగించి వాటి స్థానంలో స్టీల్‌తో భారీ వంతెన నిర్మించనున్నారు. 120 మీటర్ల పొడవుండే ఈ వంతెన ఏకంగా 108 మీటర్ల వెడల్పు వెడల్పు ఉండనుంది. ఇది కేవలం వంతెన పాత్ర పోషించేందుకే పరిమితం కాదని, ఇందులోనే వెయిటింగ్ హాళ్లు, ఫుడ్ కోర్టులు, ఇతర వాణిజ్యపరమైన వ్యవస్థలుంటాయని చెపుతున్నారు. 9 మీటర్ల ఎత్తులో ఉండే మొదటి అంతస్తులో ప్రయాణికుల వెయిటింగ్ హాళ్లు ఉంటాయి. 15 మీటర్ల ఎత్తుండే రెండో అంతస్తులో ఫుడ్ కోర్టులు, ఇతర ఏర్పాట్లు ఉంటాయి. దీనికి అనుసంధానంగా రెండు ట్రావెలేటర్స్ ఉంటాయి. ప్రయాణికులు వాటిపై నుంచుంటే చాలని, అవే ముందుకు తీసుకెళ్తాయని వివరిస్తున్నారు.



రైల్వే స్టేషన్‌లో తొలిసారి ట్రావెలేటర్స్..

ఇప్పటివరకు విమానాశ్రయాల్లో కనిపిస్తూ వస్తున్న ట్రావెలేటర్స్ ఇప్పుడు తొలిసారి రైల్వేస్టేషన్‌లో దర్శనమివ్వనున్నాయని చెపుతున్నారు. కాన్‌కోర్స్ రెండు అంతస్తుల్లోకి ఎక్కి దిగటంతోపాటు, ప్లాట్‌ఫారాల మీదకు రాకపోకలు సాగించేందుకోసం ఈ రూఫ్‌ప్లాజాకు ఏకంగా 32 ఎస్కలేటర్లు అనుసంధానమై ఉంటాయంటున్నారు. దీని మీదుగానే స్టేషన్‌కు రెండు వైపులా ఉన్న రెండు మెట్రో స్టేషన్లతో అనుసంధానిస్తూ రెండు స్కైవేలుంటాయని, అంతా సిద్ధమయ్యాక ఇది ఓ అద్భుత స్టీల్ కాన్‌కోర్సుగా నిలవబోతోందని అంటున్నారు.



నకిలీల మకిలి వదిలిస్తున్నారు!

అనుమానాస్పద యూఆర్‌ఎల్‌లు, యాప్‌ల పనిపడుతున్న టీఎస్ సైబర్ సెక్యూరిటీ సిబ్బంది
గత జూన్ నుంచి డిసెంబర్ వరకు 1,457 లింక్‌లు బ్లాక్
ఈ ఏడాదిలో 4 నెలల్లో 817 యూఆర్‌ఎల్ లింక్‌లు బ్లాక్
1930 టోల్‌ఫ్రీ నంబర్, సైబర్ క్రైం పోర్టల్‌కు వచ్చే ఫిర్యాదుల ఆధారంగా విశ్లేషణ..
సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయడంలో కీలక చర్యలు

సాక్షి, హైదరాబాద్: సైబర్ మోసగాళ్లకు చెక్ పెట్టేందుకు పక్కా వ్యూహాన్ని అమలు చేస్తోంది తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీఎస్‌సీఎస్‌బీ). సైబర్ నేరగాళ్లు అమాయకులకు గాలం వేసేందుకు వాడుతున్న నకిలీ వెబ్‌సైట్లు, యాప్‌లకు సంబంధించిన యూఆర్‌ఎల్ (యూనిఫాం రిసోర్స్ లొకేటర్)లను బ్లాక్ చేయిస్తున్నారు. అదేవిధంగా సైబర్ నేరగాళ్లు వాడుతున్న ఫేక్ కస్టమర్ నంబర్లను కూడా బ్లాక్ చేయిస్తున్నారు. ఒకే నకిలీ వెబ్‌సైట్, ఫేక్ కస్టమర్ కేర్ నంబర్‌ను వినియోగించి సైబర్ కేటుగాళ్లు మరోమారు మోసగించేందుకు అవకాశం లేకుండా కట్టడి చేస్తున్నారు. సైబర్ నేరాలకు గురైన బాధితుల నుంచి అందే సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తున్న టీఎస్‌సీఎస్‌బీ అధికారులు అందులోని అనుమానాస్పద వెబ్‌సైట్‌లు, యాప్‌లపై ఫోకస్ పెడుతున్నారు. శాస్త్రీయ ఆధారాలు సేకరిస్తూ ఆయా సంబంధిత మాతృ కంపెనీలకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తూ అనుమానాస్పద యూఆర్‌ఎల్‌లను డౌన్ (డిలీట్) చేయిస్తున్నారు. సైబర్ నేరాల దర్యాప్తు, విశ్లేషణ కోసం రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు అయిన తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అందుబాటులోకి వచ్చిన తర్వాత నకిలీ వెబ్‌సైట్లు, యాప్‌ల మకిలి వదిలించే పని ముమ్మరంగా కొనసాగుతోందని టీఎస్‌సీఎస్‌బీ అధికారులు పేర్కొంటున్నారు.

ప్రత్యేకంగా సిబ్బంది...

సైబర్ మోసాలకు సంబంధించి పౌరుల నుంచి 1930 కాల్ సెంటర్‌కు లేదా సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్‌కు అందే ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ప్రధానంగా రెండు రకాల విధులను టీఎస్‌సీఎస్‌బీ నిర్వర్తిస్తోంది. బాధితులు పోగొట్టుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు కొల్లగొట్టకుండా బ్యాంకులకు వెంటనే సమాచారం ఇచ్చి ఆ సొమ్మును ఫ్రీజ్ చేయించడంతోపాటు కేసు దర్యాప్తు కొనసాగించడం ఒక ప్రధాన విధి. మరోవైపు సైబర్ నేరగాళ్లు మోసం చేసేందుకు వినియోగించిన యాప్ లేదా వెబ్‌సైట్ వివరాల నుంచి అవి నిజమైనవా నకిలీవా కనిపెట్టి ఆ అనుమానాస్పద యూఆర్‌ఎల్‌ను డౌన్ చేయించేందుకు శాస్త్రీయమైన ఆధారాలు సేకరించడం. ఇందుకోసం టీఎస్‌సీఎస్‌బీలో ప్రత్యేక సిబ్బంది పనిచేస్తున్నారు. డబ్బు పోగొట్టుకోవడంతోపాటు సెక్స్‌టార్షన్, సైబర్ బుల్లియింగ్‌కు గురైన బాధితుల ఫిర్యాదుల నుంచి సేకరించిన వెబ్‌సైట్లను బ్లాక్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. టీఎస్‌సీఎస్‌బీలోని ప్రత్యేక సిబ్బంది ఓపెన్ సోర్స్ టూల్స్‌ను, ఇతర సాంకేతికతను వినియోగించి సదరు యూఆర్‌ఎల్ నకిలీదని గుర్తిస్తారు. ఆ తర్వాత ఆ ఫేక్ వెబ్‌సైట్‌గా గుర్తించిన యూఆర్‌ఎల్ యాక్టివ్‌గా ఉందా.. లేదా అన్నది విశ్లేషిస్తారు. ఆ తర్వాత సదరు నకిలీ వెబ్‌సైట్ ఏ పేరుతో ఉంది..దాన్ని హోస్ట్ చేస్తున్న వర్చువల్ సర్వర్ ఐపీ అడ్రస్ గుర్తిస్తారు. హోస్టింగ్ ప్రొవైడర్ ఎవరైతే వారికి టీఎస్‌సీఎస్‌బీ నుంచి అధికారికంగా లేఖ రాస్తారు. అదేవిధంగా ఆధారాలు పంపి..దాన్ని డౌన్ చేయాల్సిందిగా రిక్వెస్ట్ చేస్తున్నారు. ఇలా 2023లో జూన్ నుంచి డిసెంబర్ వరకు 1,457 ఫేక్ యూఆర్‌ఎల్‌లను డౌన్ చేయించారు. అదేవిధంగా ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు 817 యూఆర్‌ఎల్స్‌ను డౌన్ చేయించారు. ఇది నిరంతరం కొనసాగుతోందని, దీనివల్ల సైబర్ నేరగాళ్లు మళ్లీమళ్లీ మోసాలకు పాల్పడకుండా కట్టడి చేసేందుకు వీలుపడుతుందని టీఎస్‌సీఎస్‌బీ అధికారులు పేర్కొన్నారు.

టీఎస్‌సీఎస్‌బీ ఏర్పాటు అయిన తర్వాత 2023 జూన్ నుంచి డిసెంబర్ వరకు..

నెల	ఫిర్యాదులు అందిన యూఆర్‌ఎల్‌లు	బ్లాకింగ్ కోసం రిక్వెస్ట్ చేసినవి	బ్లాక్ చేసిన యూఆర్‌ఎల్‌లు
జూన్	2,055	989	169
జూలై	2,102	947	212
ఆగస్టు	2,109	786	175
సెప్టెంబర్	2,175	835	248
అక్టోబర్	2,360	789	210
నవంబర్	2,097	815	264
డిసెంబర్	2,248	664	179

2024 జనవరి నుంచి ఏప్రిల్ వరకు...

నెల	ఫిర్యాదులు అందిన యూఆర్‌ఎల్‌లు	బ్లాకింగ్ కోసం రిక్వెస్ట్ చేసినవి	బ్లాక్ చేసిన యూఆర్‌ఎల్‌లు
జనవరి	2,333	879	390
ఫిబ్రవరి	2,100	655	247
మార్చి	2,543	599	167
ఏప్రిల్	1,847	260	13



మూసీ ప్రాజెక్టుకు పెరిగిన ఇన్‌ఫ్లో..

కేతేపల్లి: నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని మూసీ ప్రాజెక్టులో నీటిమట్టం 631 అడుగులకు చేరుకుంది. అకాల వర్షాల ప్రభావంతో మూడ్రోజులుగా హైదరాబాద్ నగరంతో పాటు మూసీ ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు మూసీలోకి ఇన్‌ఫ్లో పెరిగింది. శనివారం ఎగువ నుంచి మూసీకి 1,050 క్యూసెక్కుల నీరు వస్తుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. మూసీ పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా శనివారం సాయంత్రానికి 631 అడుగులకు చేరుకుందని అధికారులు వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 1.49 టీఎంసీల నీరు నిల్వ ఉంది.



స్పీ.. ఇంటర్నెట్ సేవలు బాగుండలేదు!

బ్రాడ్‌బ్యాండ్, డీఎస్‌ఎల్ వినియోగదారుల వెల్లడి
నెలలో మూడు, అంతకంటే ఎక్కువసార్లు సేవల్లో అంతరాయం
తేల్చిన లోకల్ సర్కిల్ సర్వే.. దేశవ్యాప్తంగా 319 జిల్లాల్లో 33 వేల మంది వినియోగదారులపై సర్వే

సాక్షి, అమరావతి: బ్రాడ్‌బ్యాండ్, ఫైబర్, డిజిటల్ సబ్‌స్క్రైబ్ లైన్ (డీఎస్‌ఎల్) సేవలపై దేశవ్యాప్తంగా సగానికిపైగా వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వివిధ బ్రాడ్‌బ్యాండ్, డీఎస్‌ఎల్ ఇంటర్నెట్ ప్రొవైడర్ సంస్థల నుంచి సేవలు పొందుతున్న వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై లోకల్ సర్కిల్ సంస్థ ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో ఈ అంశం వెల్లడైంది. 319 కంటే ఎక్కువ జిల్లాల్లో 33 వేల మంది వినియోగదారుల నుంచి ఈ సర్వేలో అభిప్రాయాలను సేకరించారు. సర్వేలో 64 శాతం మంది పురుషులు, 36 శాతం మహిళలు పాల్గొన్నారు. ప్రశ్నల రూపంలో వినియోగదారుల నుంచి సమాధానాలు రాబట్టడం ద్వారా సర్వే నిర్వహించారు. కాగా, తమ కనెక్షన్‌లో ప్రతి నెలా మూడు అంతకంటే ఎక్కువ సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్టు 56 శాతం మంది వెల్లడించారు. వీటి పరిష్కారానికి 24 గంటల కంటే ఎక్కువ సమయాన్ని సర్వీస్ ప్రొవైడర్‌లు తీసుకుంటున్నాయని 53 శాతం మంది తెలిపారు.

స్పీడ్ సరిపోవడం లేదు

తాము ఎంచుకున్న ప్లాన్‌కు, ఇంటర్నెట్ స్పీడ్‌కు మధ్య చాలా వ్యత్యాసం ఉంటోందని చాలామంది వినియోగదారులు అభిప్రాయపడ్డారు. సర్వీస్ ప్రొవైడర్‌లు ముందుగా వాగ్దానం చేసిన దానికంటే తక్కువ స్పీడ్ ఇంటర్నెట్ అందిస్తున్నాయని 66 శాతం మంది వెల్లడించారు. ఇంటర్నెట్ స్పీడ్ అంశంపై 8,430 మంది నుంచి అభిప్రాయాలను సేకరించగా.. తాము చెల్లిస్తున్న దానికంటే ఇంటర్నెట్ స్పీడ్ చాలా తక్కువగా ఉంటోందని 33 శాతం మంది తెలిపారు. 21 శాతం మంది ఎలాంటి సమస్యలు ఉండటం లేదన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా మీకు ఇంటర్నెట్ సరఫరా కొనసాగుతోందా? అని 8,430 మందిని సర్వేలో ఆరా తీయగా.. 25 శాతం మంది నెలలో ఒకటి, రెండుసార్లు అవాంతరాలు ఎదురవుతున్నట్టు వెల్లడించారు. మరో 19 శాతం మంది 3నుంచి 5సార్లు, 21 శాతం మంది 5-10 సార్లు, 16 శాతం మంది 10కి పైగా అవాంతరాలను ఎదుర్కొంటున్నట్టు వివరించారు. మిగిలిన 19 శాతం మంది మాత్రం తమకు ఎటువంటి అవాంతరాలు ఎదురవడం లేదని స్పష్టం చేశారు.

తక్షణ స్పందన ఉండటం లేదు

ఇంటర్నెట్ సరఫరాలో సమస్యలు తలెత్తినప్పుడు ఫిర్యాదులు చేసిన సమయంలో సర్వీస్ ప్రొవైడర్‌ల నుంచి తక్షణ స్పందన ఉండటం లేదని ఎక్కువ మంది తెలిపారు. సర్వీస్ ప్రొవైడర్‌లు ఫిర్యాదులు నివృత్తి చేసే అంశంపై 7,885 మంది నుంచి సర్వీస్‌లో వివరాలు సేకరించారు. కాగా, 38% మంది 24 గంటల్లోపు తమ ఫిర్యాదులు నివృత్తి అవుతున్నట్టు వివరించారు. 30% మంది 1 నుంచి 3 రోజులు, 5% మంది 4-7 రోజులు, 11% మంది 7 రోజులకు పైగా సమయం పడుతోందన్నారు. 8% మంది ఏమీ చెప్పలేమన్నారు.

Published and Printed by V. Murali, on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527, T.G., and Printed at Jagati Publications Limited Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527 T.G.,
Editor: V. Murali(Responsible for selection of News under the PRB Act), Phone No. 0878 - 2223017, Fax No. 0878 – 2223019. RNI Regn No. TELTEL/2008/23800.